ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

9-2-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 9, పేజీలు : 12 వెల : 6.50

కేంద్ర బడ్జెట్‌పై మోడీ, నిర్మలమ్మకు సత్కారం 9లో

డోన్‌లో కొచ్చెర్వు శ్రీను హత్య 10లో

# 140 కోట్ల ప్రజలే నా కవచం



## పదేళ్ల యుపిఎ పాలన కుంభకోణాలమయం
## రాహుల్ వ్యాఖ్యలకు దీటుగా స్పందించిన ప్రధాని మోడీ
## రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై సమాధానం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** పదేళ్ల యుపిఎ పాలనలో దేశంలో అవినీతి, హింస పెచ్చుమీరిపోయాయని, దేశాన్ని పూర్తిగా సంక్షోభంలోనికి నెట్టివేసారని ప్రధానిమోడీ పార్లమెంటులో దుయ్యబట్టారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్య వాదాలు తెలిపే తీర్మానంపై ప్రసంగించిన మోడీ ముందురోజు రాహుల్‌చేసిన వ్యాఖ్యలపై ధీటుగా స్పందించారు. 2004 నుంచి 2014వరకూ పదేళ్లపాటు కుంభకోణాలే జరిగాయని, హింస పెచ్చుమీరిపోయిందని యుపిఎ పాలనలో ప్రతి అవకాశాన్ని సంక్షోభంలోకి నెట్టివేసేందుకు కృషిచేసారని దుయ్య బట్టారు. అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం నిరంతరం మోడీని తిట్టిపోసేందుకే ప్రాధాన్యతనిచ్చిందని, అయితే మోడీకి దేశంలోని 140 కోట్లమంది కవచంలా ఉన్నారని ఆయన గుర్తుచేసారు. దేశంలో ప్రతిపక్షాలు ఒక నిరాశా నిస్పృహ వాదంతో ఉన్నారని, దేశంలోజరుగుతున్న అభివృద్ధిని వారు చూడ లేకపోతున్నారని ఎద్దేవా చేసారు. ఎందుకంటే గతంలోని దశాబ్ద ≫2

# 3 రాజధానులపై కేంద్రాన్ని సంప్రదించలేదు..

## అమరావతి రాజధానిగా 2015లోనే నోటిఫై చేశారు..
## 'సుప్రీం' విచారణలో ఉన్నందున వ్యాఖ్యలు చేయలేం: కేంద్రం

**విజయవాడ,ఫిబ్రవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** విభజన చట్టాన్ని అనుసరించి ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని ఎపి ప్రభుత్వం 2015లోనే నోటిఫై చేసిందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. అయితే ఈ అంశంపై ప్రస్తుతం కోర్టులో విచారణ జరుగుతున్నందున ఏటువంటి వ్యాఖ్య చేయలేమని తెల్చిచెప్పింది. ఎపి రాజధాని అమరావతేనని రాష్ట్ర హైకోర్టు తీర్పును ఇచ్చింది. దీనిపై ఎపి ప్రభుత్వం దేశ అత్యున్నత న్యాయస్దానంలో పిటిషన్ వేసింది. కేసుకు విచారణ దశలో ఉంది.

ఈ నేపథ్యంలో రాజ్యసభలో బుధవారం వైకాంగ్రెస్ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి రాజధాని నిర్ణయాధికారం రాష్ట్రానికి ఉంటుందని కేంద్రం చెప్పిందా అంటూ వేసిన ప్రశ్నకు కేంద్ర హోంమంత్రిత్వశాఖ బదులిచ్చింది. ఇందుకు సంబంధించి హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ మాట్లాడుతూ సెక్షన్ 5,6 ప్రకారమే రాజధాని ఏర్పాటైందని వివరించింది. రాష్ట్ర రాజధానికి సంబంధించి నియమించిన కమిటీ నివేదికను అధ్యయనంచేసిన తరువాతనే ప్రభుత్వం రాజధానిపై నిర్ణయం తీసుకుందని వివరించారు.ఆ తరువాత ఎపీ క్యాపిటల్ రీజినల్ డెవలప్‌మెంట్ అథారిటీని (ఏపీసీఆర్‌డీఏ)ని ఏర్పాటు చేస్తూ ఎపి ప్రభుత్వం ఓ చట్టాన్ని తీసుకుని వచ్చిందని నిత్యానందరాయ్ తెలిపారు. రాజధాని ఎపి ప్రభుత్వం అప్పట్లోనే నివేదికను ఇచ్చిందని తెలిపారు.ప్రస్తుతం ఈ అంశంకోర్టులో ఉందని దీనిపై మాట్లాడటం సరికాదని వ్యాఖ్యానించింది.అది సబ్ జ్యూడిస్ అవుతుందని లిఖితపూర్వకంగా జవాబును ఇచ్చింది. 2020లో ఎపి ప్రభుత్వం మూడు రాజధానుల బిల్లు తెచ్చిందని వెల్లడించింది.అయితే ఈ బిల్లు ఈ విషయంలో తమను సంప్రదించలేదని వివరించింది. రాజధాని అంశంపై ఎపి హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆరాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది.ఈ పిటిషన్‌తో సహా సంబంధిత అంశంపై అనుకూల, ప్రతి కూల వాజ్యాలను సుప్రీం కోర్టులో విచారి స్తుంది. ప్రసుత్తం కోర్టు పరిధిలోని అంశంపై ప్రకటన చేయలేమని స్పష్టంచేసింది.ఈ సందర్భంలో ఎంపీ విజయసాయిమాట్లాడుతూ రాజధాని వ్యవహారం నిర్ణయాధికారం ≫2

## వర్సిటీల్లో బోధనేతర సిబ్బంది రిటైర్మెంట్
# 62 యేళ్లకు పెంపు

● మెడికల్ సర్వీసుల రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటు ● పలు జిల్లా కేంద్రాలు, పట్టణ, గ్రామీణ మండలాలుగా విభజన ● భారీగా ఉగాది వేడుకలు ● నందిగామలో రూ. 34.48 కోట్లతో 100 పడకల ఆసుపత్రి ● కేబినెట్ సమావేశంలో నిర్ణయాలు

**విజయవాడ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజలకు పూర్తి స్థాయిలో ప్రయోజనం కలిగించాలన్నదే ప్రభుత్వం కీలక లక్ష్యమని సిఎం జగన్మోహన రెడ్డి స్పష్టం చేసారు. ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం,అమలు చేసే పథకం అర్హులైన అందరికి వర్తింపచేయాలన్నదే తమ ఉద్దేశమన్నారు.రాష్ట్రాన్ని పారిశ్రామీకరణ దిశలో అత్యంత వేగవంతంగా ముందుకు తీసుకుని వెళ్తున్నామన్నారు.ఆ దిశలోనే మంత్రి వర్గం నిర్ణయాలు తీసుకుందన్నారు. ప్రభుత్వం ప్రతి రంగాన్ని ప్రాధాన్యతతో కూడినదిగానే తీసుకుంటుందన్నారు. ఆ దిశలోనే కార్యాచరణ ఉంటుందన్నారు. రాష్ట్రంలో వచ్చే ఉగాదిని అత్యంత వేడుకగా నిర్వహిస్తామన్నారు.

రాష్ట్ర మంతటా సంబరాలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధ్యక్షతన సచివాలయం మొదటి బ్లాక్‌లో క్యాబినెట్ సమావేశ మందిరంలో బుధవారం ఉదయం రాష్ట్ర మంత్రివర్గం బేటీ అయింది.ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు. ప్రధానంగా 70 అజెండా అంశాలపై క్యాబినేట్ చర్చింది. వైద్య ఆరోగ్యశాఖలో రిక్రూట్‌మెంట్‌కు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఏపీ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటుకు మంత్రి మండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. యూనివర్శిటీల్లో నాన్ టీచింగ్ స్టాఫ్ పదవి విరమణ వయస్సును 62 ఏళ్లకు పెంచాలని కేబినెట్ నిర్ణయించింది. జెఎస్ డబ్ల్యూ ఇన్ఫ్రా స్ట్రక్చర్ ద్వారా రామాయపట్టణం పోర్టులో రెండు క్యాప్టివ్ బెర్తులను కేటాయించేందుకు నిర్ణయించింది. నామినేషన్ పద్దతిలో జెఎస్‌డబ్లూకు బెర్తుల కేటాయింపు జరుగుతుంది. ఈ సంస్థకు 250 ఎకరాల భూమిని మారీటైమ్ బోర్డు ద్వారా కేటాయించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కొన్ని జిల్లా కేంద్రాలను అర్బన్,రూరల్ మండలాలు విభజించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. విజయనగరం, ఏలూరు, మచిలీపట్టణం, ఒంగోలు, నంద్యాల, అనంతపురం, చిత్తూరు జిల్లా కేంద్రాలను పట్టణ, గ్రామీణ మండలాలుగా విభజిస్తారు. తాడేపల్లి గూడెంలో పోలీసు సబ్‌డివిజన్ ఏర్పాటుకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది.స్టేట్ ఇన్వెస్‌మెంట్ ప్రమోషన్‌బోర్డులో ప్రతిపాదించిన అనకాపల్లి జిల్లా పుడిమడకలో ఎన్‌టిపిసి ఆధ్వర్యంలో గ్రీన్ హైడ్రోజన్ గ్రీన్ ఆమ్మోనియా, గ్రీన్ మిథనాల్ హైడ్రోజన్ సంబంధిత ఇంధనాలను ఉత్పత్తి చేసే న్యూ ఎనర్జీ పార్కు ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రెండువ విడతలో ఈ ప్రాజెక్టుకు రూ.1.10 లక్షల కోట్లు పెట్టుబడులు వస్తాయి.మొత్తం 61వేల మందికి ఉపాధి లభిస్తుంది.దినితో పాటు స్టేట్ ఇన్వెస్‌మెంట్ ప్రమోషన్‌బోర్డు మరో 8 ప్రాజెక్టులను మల్లవల్లి, కడియం, శ్రీకాళహస్తీ, రామాయపట్టణం, కర్నూలు, నంద్యాల, అనంతపురం, తిరుపతి, ఎస్‌కోటలో ఎంఎస్‌ఎంఈ ప్రాజెక్టు, బోగాపురంలో ఐటీ పార్కు ప్రతిపాదన ≫2



# 11 వేలు దాటిన భూకంప మృతులు
## మరింత పెరిగే అవకాశం

**అంకారా, ఫిబ్రవరి 8:** టర్కీ, సిరియాల్లో సంభవించిన భారీ భూకంపంలో మృతుల సంఖ్య బుధవారానికి 11 వేలు దాటింది. భూకంపం వల్ల వేలాది భవనాలు కుప్పకూలాయి. శిథిలాలు తొలగిస్తున్నకొద్దీ మృతదేహాలు బయట పడుతున్నాయి. దాంతో, రోజురోజుకూ మృతుల సంఖ్య పెరుగుతోంది. ప్రపంచంలో దశాబ్దకాలంగా సంభవించిన భూకంపాల్లో భారీ సంఖ్యలో మరణాలు నమోదైన ఘటన ఇదే. ఒక్క టర్కీలోనే 8754 మంది చనిపోగా, సిరియాలో 2470మంది మరణించారని అధికారికవర్గాలు వెల్లడించాయి. మొత్తమ్మీద మృతుల సంఖ్య 11,224కు చేరుకున్నది. గాయపడిన వారి సంఖ్య వేలల్లో ≫2

# సంక్షోభంలో వ్యవసాయం రంగం
## కృష్ణాపురంలో నారా లోకేశ్
10లో







## పొగమంచులో
# ప్రమాదం
## ఇద్దరు దుర్మరణం

**అద్దంకి రూరల్ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** దట్టంగా పట్టిన పొగమంచు రెండు నిండు ప్రాణాలను బలితీసుకుంది. గుంటూరు- కర్నూలు రహదారిపై సంతమాగులూరు మండలం పాతమాగులూరు-లక్ష్మీపురం మధ్య బుధవారం వేకువ జామున బొలేరో ట్రక్ వాహనాన్ని ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్ ఢీకొట్టడంతో ట్రక్ క్యాబిన్‌లోని ఇద్దరు వ్యక్తులు అక్కడి కక్కడే కన్ను మూశారు. ఈ దుర్ఘటనలో ప్రకాశం జిల్లా పెర్దారవీడు మండలం మల్లవరం గ్రామానికి చెందిన దుగ్గెంపూడి వెంకటేశ్వరరెడ్డి (36), కలనుగుట్ల వెంకటేశ్వరరెడ్డి (45) మృతి చెందారు. వివరాల్లోకి వెళితే.. మల్లవరం గ్రామానికి చెందిన దుగ్గెంపూడి వెంకటేశ్వరరెడ్డి తన చేలో పండిన ఎండు మిర్చని తన బొలేరో ట్రక్‌వాహనంలో గుంటూరు ఏసీకి తరలించేందుకు సిద్ధమవగా అదే గ్రామానికి చెందిన కొలగుంట్ల వెంకటేశ్వరరెడ్డి కూడా తన మిర్చిని కూడా తీసుకువస్తానన‌డంతో ఇరువరు తమ మిర్చి టిక్కీలను వాహంలోకి ఎత్తుకుని మల్లవరంలో మంగళవారం సాయంత్రం ≫2

## ఎస్ఎస్ఎల్‌వి డి2
# రేపే ప్రయోగం



ప్రయోగానికి సిద్ధంగా ఎస్ఎస్ఎల్‌వి రాకెట్

## నేడు షార్‌లో ఎంఆర్ఆర్ సమావేశం
## ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం ఈ ఏడాది తొలి రాకెట్ ప్రయోగానికి సిద్ధమైంది. ఇక్కడి మొదటి ప్రయోగ వేదిక నుంచి ఎస్ఎస్ఎల్‌వి డి2 రాకెట్‌ను శుక్రవారం ఉదయం ప్రయోగిస్తున్నారు. భారతీయ ఉపగ్రహ ప్రయోగ వాహక నౌకలలో ఇది 6వ తరహా రాకెట్. గత ఏడాది ఆగస్టు 7న ఈ సిరీస్‌లోని తొలి ప్రయోగం ఎస్ఎస్ఎల్‌వి డి1 విఫలమైంది. మళ్లీ ఇటువంటి రాకెట్‌ను రూపొందించి ప్రయోగిస్తున్నారు. స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో ఈ రాకెట్ విజయవంతమైతే 6వ తరహా రాకెట్ కూడా అంతరిక్షంలోకి ఉపగ్రహాలను చేర్చిన భారత శాస్త్రవేత్తలు దక్కించుకుంటారు. 120 టన్నుల బరువుతో మూడు ఘన ఇంధన బూస్టర్లు కలిగిన సరికొత్త రాకెట్ ఇది. 10 కిలోల నుంచి 500 కిలోల తేలికైన బరువు కలిగిన ఉపగ్రహాల శ్రేణిని అలవోకగా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టడానికి ఈ ఎస్ఎస్ఎల్‌వి రాకెట్‌ను మన శాస్త్రవేత్తలు రూపొందించారు. మినీ శాటిలైట్లు, మైక్రో శాట్‌లు, నానో ఉపగ్రహాలను తక్కువ ఎత్తులో చేర్చడానికి శాస్త్రవేత్తలకు ఈ రాకెట్ ఎంతో ఉపయోగపడుతుందని నమ్ముతున్నారు. తక్కువ ఖర్చుతో కూడిన ఎస్ఎస్ఎల్‌వి చిన్నతరహా రాకెట్ల ప్రయోగంలో భారత శాస్త్రవేత్తలకు ఎక్కువ ఆదాయాలు తీసుకొస్తుందని చెప్తున్నారు. పైగా తక్కువ ఎత్తులోకి ఉపగ్రహాలను ప్రవేశపెడుతున్న కారణంగా భూమి చుట్టూ ఎక్కువసార్లు ప్రదక్షణలు చేసి ఎక్కువ ప్రాంతాలను గుర్తించే సామర్థ్యం ఈ ఉపగ్రహాలు కలిగి ఉంటాయి. ఈ కారణంగా ఎస్ఎస్ఎల్‌వి తరహా రాకెట్లు చిన్నవే అయినప్పటికీ ఇస్రో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అయితే ≫2



## ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో

# టిడిపి స్ట్రేటజీ కమిటీ సమావేశం

**మంగళగిరి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన ఉండవల్లిలోని ఆయన నివాసంలో వ్యూహ కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరపు అచ్చెన్నాయుడు విలేకరులతో మాట్లాడారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైఎస్సార్సీని బంగాళాఖాతంలో కలిపేసి, టిడిపి 160స్థానాలు గెలుస్తుందన్నారు. కార్యకర్తలు, నేతల్ని ఎన్నికలకు సిద్ధం చేసేందుకు 35నియోజకవర్గాలను ఒకజోన్‌గా, రాష్ట్రాన్ని 5 జోన్లుగా విభజించి సమావేశాలు ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. 21న కడపలో, 22న నెల్లూరులో, 23న అమరావతిలో, 24న ఏలూరులో, 25న విశాఖపట్నంలో జరిగే సమావేశాల్లో పార్టీ అధినేత చంద్రబాబుగారు పాల్గొంటారని వివరించారు. రాజ్యాంగం ప్రకారం పాదయాత్రకు ఎలాంటి అనుమతి అవసరం లేదని గతంలో జగన్‌రెడ్డి చెప్పాడని, ఆయన చెప్పినట్లే లోకేష్ యువగళం యాత్రకు కూడా ఎలాంటి అనుమతి అవసరం లేదని చెప్పారు. జగన్ ఇచ్చే డబ్బుకు ఆశపడి తప్ప, వచ్చే ఎన్నికల్లో గెలుస్తామన్న నమ్మకంతో వైఎస్సార్సీ నుండి పోటీచేసేవారే ఉండరన్నారు. లోకేష్ యువగళం పాదయాత్రకు అనూహ్యమైన ప్రజాస్పందన లభిస్తోందని చెప్పారు. ఈనెల 15, 16, 17తేదీల్లో టిడిపి అధినేత చంద్రబాబు, తూ.గో జిల్లా ఇదేంఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించబోతున్నారన్నారు. ప్రతికార్యకర్తలను ఎన్నికలకు సిద్ధం చేయడం కోసం, రాష్ట్రాన్ని 5జోన్లుగా విభజించి, 5సమావేశాలు పెట్టాలని టిడిపి వ్యూహకమిటీ సమావేశం నిర్ణయించిందన్నారు. 35 నియోజకవర్గాలను ఒకజోన్‌గా ఏర్పాటుచేయబోతున్నామని తెలిపారు. ఆ సమావేశాల్లో నియోజకవర్గ ముఖ్యనేతలు, ఇన్‌చార్జిలు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, డివిజన్ ఇన్‌చార్జిలు పాల్గొంటారని వివరించారు.

# 62 యేళ్లకు పెంపు

≫ లను మంత్రి వర్గం ఆమోదించింది. వైజాగ్ టెక్ పార్కుకు 60 ఎకరాలు కేటాయించడంతో పాటుగా 100 మెగావాట్ల డేటా సెంటర్ ఏర్పాటుకు ఉద్దేశించిన ప్రతిపాదనను క్యాబినెట్ ఆమోదించింది. బందరు పోర్టుకు పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా రూ.3940కోట్లు రుణం తీసుకునేందుకు మంత్రివర్గం అంగీకరించింది. 9.75శాతం వడ్డీతో రూ.3940 కోట్ల రుణం తీసుకోనున్నది. నెల్లూరు బ్యారేజీకి నల్లపురెడ్డి శ్రీనివాసుల రెడ్డి పేరు పెట్టాలని నిర్ణయించింది. గ్రానైట్ కంపెనీలకు విద్యుత్ రాయితీలు కల్పించేందుకు మంత్రి వర్గం ఆమోదించింది. యూనిట్‌కు రూ.రెండు చొప్పున వసూలు చేయాలని నిర్ణయించింది. ఈ సందర్భంగా సిఎం జగన్ విద్యుత్ ప్రాజెక్టుల విధానంలో ప్రభుత్వం పలు ప్రాధాన్యతతో కూడిన మార్పులు తీసుకుని వచ్చినట్లు సిఎం జగన్ తెలిపారు. దీని వలన ఆయా కంపెనీలకు తీసుకునే భూములకు ఎకరాకు రూ.31వేల లీజు కింద రైతుకు లాభం చేకూరుతుందని తెలిపారు. మెగావాట్‌కు రూ.లక్ష చొప్పున ప్రభుత్వానికి వస్తుందన్నారు. అంతేకాకుండా జీఎస్టీ రూపేణ రాష్ట్రానికి రెవెన్యూవస్తుందన్నారు. శ్రీకాళహస్తి, పుంగనూరుల్లో ఎలక్ట్రికల్ కాస్టింగ్ లిమిటెడ్‌లు పైపులు, వస్తో ఎల్లాయిస్ తయారీ పరిశ్రమలు పెట్టడానికి అనుమతినిచ్చారు. శ్రీకాళహస్తిలో రూ.915.43 కోట్లు, పుంగనూరులో 171.96కోట్లు పెట్టుబడులు వస్తున్నాయి. మొత్తంగా ఇక్కడ 1087 కోట్ల పెట్టుబడి వస్తోంది. ఉక్కు, ఇంధన రంగం, ఎలక్ట్రానిక్, మారిటైమ్ డిమాండ్‌కు అనుగుణంగా పలు పరిశ్రమలు రాష్ట్రంలో రాబోతున్నాయని ముఖ్యమంత్రి జగన్ అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులను పెంచుకునే దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు. విశాఖ పట్టణం కాపులుప్పాడలో మరో 100 మెగావాట్ల డేటా సెంటరు ఏర్పాటు చేస్తారు. ఇందుకు రూ.7,210కోట్లు పెట్టుబడి అవుతుంది. వింగ్‌టెక్ మొబైల్ కంపెనీ తిరుపతిలో పరిశ్రమ ఏర్పాటు చేస్తారు. బోగాపురంలో 90 ఎకరాల స్థలంలో ఐటీ పార్కు ఏర్పాటు చేయడానికి మండలి ఆమోదం తెలిపింది. ఉగాదికి అందించే సంక్షేమ కార్యక్రమాలను, సంబరాలను ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వైఎస్సార్ ఆసరా, ఈబీసీ నేస్తం, వైఎస్సార్ కళ్యాణ మస్తు, లాంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడానికి మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. నందిగామలో 100 పడకల ఆస్పత్రికి ఆమోదం లభించింది. ఈ ఆస్పత్రి నిర్మాణానికి రూ.34.48కోట్లును కేటాయించామని, 54 మంది ఏర్పాటుకు అనుమతినిచ్చామని సిఎం జగన్ వివరించారు. జగనన్న విద్యావసతి దీవెన, విద్యాదీవెన కార్యక్రమాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. విద్య, వైద్యశాఖలను నిర్వహిస్తున్న బొత్స సత్యనారాయణ, విడదల రజనీలను ఈ సమావేశంలో అభినందించారు. ఈ సందర్భంలో మంత్రి కారుమూరి నాగేశ్వరరావు తమ శాఖ బాగా పనిచేస్తుందన్నారు. ధాన్యం బాగా కొనుగోలు చేసామని తమని అభినందించాలన్నారు. ఆయనతో పాటుగా అన్ని వర్గాలకు బాగున్నాయని, మీరంతా నన్ను అభినందించాలా! అని చమత్కరించారు. ఈ సమావేశ అనంతరం అత్యంత శ్రద్ధాసక్తులతో గడప, గడపకు కార్యక్రమాన్ని నిర్వహించాలని మంత్రులను కోరారు. పార్టీపరంగా గృహసారథులనుంచి తీసుకున్న కార్యచరణను అమలులోమంత్రులు కీలకం కావాలన్నారు. విపక్షాల విష ప్రచారాన్ని గట్టిగా తిప్పి కొట్టాలన్నారు. సంక్షేమ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టిని పెట్టాలన్నారు.

**చలన చిత్ర ప్రముఖులకు సంతాపం**

రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో ఇటీవల మృతి చెందిన చలనచిత్ర ప్రముఖులకు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ ఏకగ్రీవ తీర్మానం చేసింది. చలనచిత్ర నటులు ఎం.బాలయ్య, యు.కృష్ణంరాజు, కృష్ణ, కైకాల సత్యనారాయణ, చలపతిరావు, కె.విశ్వనాథ్, సాగర్, జమున, వాణీజయరామ్‌లకు మంత్రివర్గ సభ్యులంతా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. సిఎం జగన్ మాట్లాడుతూ తెలుగు చిత్ర పరిశ్రమ ధృవతారలు రాలిపోవడం శోచనీయమన్నారు. వీరందరి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేసారు.



# పారిశ్రామిక దిగ్గజాలతో మంత్రి అమర్నాథ్ భేటీ

## గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సుకు హాజరుకావాల్సిందిగా ఆహ్వానం

### సిఎం జగన్ తరుపున ఆహ్వానించిన మంత్రి అమర్నాథ్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** విశాఖలో వచ్చేనెల మూడు, నాలుగు తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించ నున్న గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సుకు హాజరవ్వాలంటూ వివిధ దేశాలు, రాష్ట్రాల నుంచి పారిశ్రామిక ప్రముఖులు ఇప్పటికే సంసిద్ధత వ్యక్తం చేసారన్నారు. పలువురు పారిశ్రామిక దిగ్గజాలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తరుపున రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆహ్వానాలు అందచేస్తున్నారు. ఇందులో భాగంగా రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీని మంత్రి అమర్నాథ్ బుధవారం స్వయంగా కలుసుకుని గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సుకు హాజరుకావాల్సిందిగా ఆహ్వానించారు. అదేవిధంగా టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్‌ను మహీంద్ర గ్రూప్‌చైర్మన్ ఆనంద్ మహీంద్రాను మంత్రి అమర్నాథ్ కలుసుకుని ఆహ్వాన పత్రాలు అందచేసారు.

# 140 కోట్ల ప్రజలే నా కవచం

≫ కాలంలో ఇలా జరగనందునే వారికి కంటగింపుగా ఉందంటూ కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయి విమర్శలుచేసారు. 2004 నుంచి 2014వరకూ ద్రవ్యోల్బణం గరిష్టస్థాయిలోపెరిగిందని, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆదశాబ్దంలో జరిగినంత అవనీతి ఎప్పుడూ జరగలేదన్నారు. కాశ్మీర్‌నుంచి కన్యాకుమారివరకూ దేశం మొత్తం ఉగ్రవాదంతో హడలిపోయిందని ఆయన అన్నారు. జముకాశ్మీర్‌నుంచి ఈశాన్యం వరకూ మొత్తంప్రాంతం అభివృద్ధిలేదని, హింసమాత్రమే కనిపించిందన్నారు. ఆ పదేళ్లపాలనలో భారత్‌ప్రపంచ చిత్రపటంలో ఎంతో నిస్తేజంగా కనిపించిందన్నారు. ఏ ఒక్కరూ భారత్‌ను పట్టించుకున్నవారు లేరని, అదే గడచిన తొమ్మిదేళ్లుగా నిర్మాణాత్మక విమర్శలకు బదులు పనిగట్టుకుని విమర్శలుచేసే స్థితి విపక్షాలకు వచ్చిందని, ఎవరైతే మోడీని దూషించారో వారంతా కూడా మోడీ మాత్రమే సమస్యలు పరిష్కరించగలరన్న ధీమా వారిలో కనిపించిందన్నారు. పార్లమెంటులో మరోసారి హార్వర్డ్‌పై చర్చ వచ్చిందని, హార్వర్డు విశ్వవిద్యాలయంలో భారత్‌లోని విధ్వంసం ఒక కేస్‌స్టడీగా చేపట్టిందని కాంగ్రెస్‌చేసిన విమర్శలపై మోడీ స్పందించారు. ఇందుకు బదులుగా మోడీ మాట్లాడుతూ హార్వర్డ్ విశ్వవిదాల్యం భారత్‌లో కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల, పతనం అన్న అంశంపైనే కేస్‌స్టడీ నిర్వహించిందని గుర్తుచేసారు. భవిష్యత్తులో ప్రపంచంలోని మరిన్ని సంస్థలు కాంగ్రెస్ పార్టీపై అధ్యయనంచేసే అవకాశం లేకపోలేదని ఎద్దేవాచేసారు. అలాగే ఇపుడు ఇడి వల్లనే విపక్షాలన్నీ ఏకం అవుతున్నాయని, ఓటుహక్కు చేయలేని పనిని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరైరేట్ చేసిందని ఆయన పేర్కొన్నారు. అవినీతి అవకతవకలు అన్నీ బయటకు వస్తుండటంవల్లనే ఇపుడు విపక్షాలు ఏకం అవుతున్నాయని మండిపడ్డారు. ముందురోజు ప్రసంగంలో రాహుల్‌గాంధీ విమర్శలుకొనసాగిస్తూ ప్రధానికి బిలియనీర్ గౌతమ్ ఆదానితో లింకులు ఉన్నాయని ఆరోపించారు. అమెరికా కేంద్రంగా ఉన్న హిండెన్‌బర్గ్ పరిశోధన సంస్థ వెల్లడించిననవేదికతర్వాత ఈ గ్రూప్ మోసాలపై ఎందుకు దృష్టిసారించలేదని కూడా ప్రశ్నించారు. ఇదే అంశంపైనే హార్వర్డ్ వర్సిటీ రాజకీయాలు బిజినెస్ అన్న అంశంపైనే కేస్‌స్టడీచేసిందని, ఈ అంశంపై ప్రధానికి గోల్డ్‌మెడల్ ఇవ్వాల్సిందేనని ఎద్దేవాచేసారు.

# భూకంప మృతులు

≫ ఉంది. టర్కీలో 60,000మందికిపైగా సహాయక సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. 20కిపైగా దేశాల నుంచి వెళ్లిన సహాయక బృందాలు కూడా బాధితులను శిథిలాల నుంచి బయటకు తీసేందుకు తోడ్పడుతున్నాయి. భూకంపం వల్ల కుప్పకూలిన భవనాల శిథిలాల కింద చిక్కుకున్న బాధితులు సాయం కోసం ఎదురుచూస్తున్నారు.

శిథిలాల కింద ఊపిరాడక ప్రాణాలతో పోరాడుతున్న పలువురు చిన్నారుల్ని గుర్తిస్తున్న సహాయక బృందాలు వారిని జాగ్రత్తగా బయటకు తీసి ఆస్పత్రులకు తరలిస్తున్నాయి. బహుళ అంతస్తుల భవనాల శిథిలాల కింద కుటుంబాలకు కుటుంబాలే మరణించిన ఘటనలు హృదయాలను మెలిపెడుతున్నాయి. భూకంపం ప్రభావం తమ దేశంలోని కోటీ 30 లక్షల జనాభాపై ఉన్నదని టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్ తెలిపారు. ఆ దేశ మొత్తం జనాభా 8 కోట్ల 50 లక్షలన్నది గమనార్హం.

**బండరాయి కింద చేయి అడ్డుపెట్టి తమ్ముడిని కాపాడిన ఏడేళ్ల బాలిక**

సిరియాలో భూకంపం వల్ల ఓ భవనం కూలిన ఘటనలో ఓ అక్కా, తమ్ముడు శిథిలాల కింద చిక్కుకుపోయారు. ఏడేళ్ల బాలిక తాను బండరాయి కింద నలిగిపోతున్నా తమ్ముడికి దెబ్బలు తగలకుండా అతడి తలపై చెయ్యి అడ్డుపెట్టింది. ఓ భూకంప ప్రభావిత ప్రాంతంలో శిథిలాలను తొలగిస్తున్న సహాయక సిబ్బందికి ఈ దృశ్యం కనిపించింది. అక్కా, తమ్ముడు సజీవంగా బండరాయి కింద ఉండగా..సహాయక సిబ్బంది వారిని కాపాడారు. 17 గంటల తర్వాత వారిద్దరూ ఆ భయానక పరిస్థితి నుంచి బయటపడ్డారు. ఈ ఫోటోను ఐక్యరాజ్యసమితి ప్రతినిధి మహమ్మద్ సఫా తన ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేశారు. 'శిథిలాల కింద 17 గంటలపాటు తమ్ముడి తలకు చేయి అడ్డుగా పెట్టి కాపాడిన 7 యేళ్ల బాలిక సురక్షితంగా బయటపడింది. ఈ ఫోటోను ఎవరూ షేర్ చేయడంలేదు. ఓవేళ మరణించి ఉంటే వైరల్ అయ్యేది. దయచేసి సానుకూల సందేశాలను కూడా షేర్ చేయండి అని ఆయన ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఈ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అయింది. 'అద్భుతం జరిగింది. ఆమె చాలా గొప్ప అక్క. ధైర్యవంతురాలు అంటూ పలువురు నెటిజన్లు కొనియాడుతున్నారు. పిల్లల మధ్య ఉండే ప్రేమ బంధానికి ఈ బాలిక చేసిన సాహసం నిదర్శనమని పోస్టులు పెడుతున్నారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:08/02/23

DAY - SINGAM SERIES Dr No:173
1st Prize Rs.100000/- 845372
2nd Prize Rs.7000/- 15639
3rd Prize Rs.3500/-
03244 06771 17719 40775 52667
65760 70059 75333 78492 94187
4th Prize Rs.200/-
1024 2215 2233 4135 4654 4920 5343
5834 6787 6845
5th Prize Rs.100/-
0765 0802 1967 4177 5183 5528 5582
5959 7501 8187
6th Prize Rs.50/-
0125 1466 2730 3801 5455 7704 9102
0230 1536 2755 4014 5456 7749 9133
0231 1881 2801 4047 5854 7974 9167
0233 1883 2849 4088 6270 8082 9446
0296 1893 2867 4257 6777 8170 9494
0463 1913 2994 4383 6818 8186 9535
0496 2060 3006 4392 6899 8352 9562
0542 2114 3030 4490 6924 8411 9600
0554 2209 3169 4768 7109 8762 9939
0635 2334 3302 4809 7193 8794 9999
0968 2341 3418 4904 7233 8803
1156 2406 3446 5070 7514 8836
1257 2527 3547 5091 7567 8838
1266 2590 3672 5357 7578 8866
1331 2630 3690 5427 7694 8922

DAY - KUIL SERIES Dr No:173
1st Prize Rs.100000/- 936564
2nd Prize Rs.7000/- 27156
3rd Prize Rs.3500/-
09627 15916 20249 29604 32852
38871 71424 72880 89652 97453
4th Prize Rs.200/-
0117 1157 2121 2307 3515 5577 6117
8569 9378 9421
5th Prize Rs.100/-
0929 1240 1489 3518 4770 5866 6413
7118 8426 8633
6th Prize Rs.50/-
0054 1722 3063 4624 6104 7881 9143
0070 1983 3175 4673 6156 8070 9146
0095 1992 3369 4775 6180 8171 9358
0258 2060 3500 5036 6194 8233 9432
0303 2139 3623 5069 6308 8339 9524
0364 2177 3646 5178 6374 8348 9532
0498 2270 3962 5688 6500 8391 9577
0680 2295 3978 5732 6530 8474 9629
0718 2605 4113 5768 6927 8488 9745
0743 2661 4230 5794 7053 8502 9887
0808 2868 4293 5852 7353 8750
1000 2887 4376 5855 7384 8827
1446 2912 4393 5940 7462 8997
1501 2955 4412 5959 7515 9026
1513 2992 4577 6081 7880 9092

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:08/02/23

DAY - ROSA SERIES Dr No:173
1st Prize Rs.100000/- 384321
2nd Prize Rs.7000/- 79767
3rd Prize Rs.3500/-
12823 30629 41384 41668 48040
53684 62853 73728 82008 82266
4th Prize Rs.200/-
0146 0719 1603 2084 4029 4232 5162
5181 5911 6422
5th Prize Rs.100/-
0666 0986 2161 2803 5056 5358 6217
7049 7573 9972
6th Prize Rs.50/-
0037 1255 2522 3831 5548 7101 8491
0096 1302 2593 3983 5638 7337 8709
0107 1428 2603 4101 5749 7374 8848
0147 1463 2662 4393 5761 7414 8875
0148 1520 2697 4458 5855 7599 9033
0284 1815 2982 4520 6234 7791 9296
0333 1876 3007 4662 6302 7849 9353
0334 1937 3053 4729 6314 7868 9495
0350 1947 3222 5037 6383 8238 9508
0469 1974 3287 5157 6390 8263 9551
0577 2051 3393 5160 6556 8302
0923 2149 3524 5192 6565 8312
1023 2187 3748 5236 6620 8348
1101 2511 3805 5380 6755 8377
1206 2520 3808 5531 7080 8461

DAY - DEAR SERIES Dr No:173
1st Prize Rs.100000/- 427958
2nd Prize Rs.7000/- 35687
3rd Prize Rs.3500/-
09334 10768 12620 31327 32970
35541 37820 57687 67172 75782
4th Prize Rs.200/-
0073 3970 5851 6975 7033 7530 8204
8273 9558 9814
5th Prize Rs.100/-
0285 1594 3971 4992 5537 5698 7316
8265 8555 9586
6th Prize Rs.50/-
0017 1432 2842 4276 5803 7137 8932
0045 1464 2846 4279 5894 7407 9016
0080 1584 3272 4377 6140 7598 9322
0095 1591 3287 4420 6272 7614 9404
0291 1919 3309 4586 6627 7787 9463
0430 2043 3468 4650 6628 7942 9473
0448 2188 3505 4723 6727 7943 9599
0565 2347 3614 4844 6746 8094 9647
0935 2365 3796 5014 6758 8338 9766
1048 2452 3859 5054 6782 8727 9993
1178 2543 3884 5112 6814 8818
1184 2564 4022 5219 6821 8831
1252 2565 4065 5345 6891 8877
1253 2654 4073 5563 6929 8892
1256 2774 4174 5652 7062 8895

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:08/02/23

DAY - THANGAM SERIES Dr No:173
1st Prize Rs.100000/- 774293
2nd Prize Rs.7000/- 21649
3rd Prize Rs.3500/-
15992 16076 19315 29118 33324
67996 83941 85960 92699 96429
4th Prize Rs.200/-
0382 1481 1692 1934 2024 2034 5668
5964 7180 8225
5th Prize Rs.100/-
0904 2337 2912 3178 5400 7453 7772
8386 8418 9871
6th Prize Rs.50/-
0002 1732 3584 5412 7079 8232 9501
0179 1900 3612 5699 7093 8310 9510
0406 2260 3661 5935 7345 8312 9528
0433 2343 3946 6015 7363 8313 9622
0499 2378 3988 6033 7385 8338 9624
0525 2557 4403 6046 7516 8344 9680
0528 2604 4419 6089 7538 8365 9718
0640 2685 4425 6130 7592 8419 9747
0789 2691 4464 6280 7714 8604 9957
1200 2785 4468 6322 7737 8973 9988
1335 2826 4539 6540 7769 9019
1377 2984 4707 6688 7815 9119
1479 2995 4806 6771 7871 9195
1496 3325 4810 6862 8016 9202
1596 3455 4862 7014 8024 9375

DAY - VAIRAM SERIES Dr No:32
1st Prize Rs.50000/- 371685
2nd Prize Rs.7000/- 57880
3rd Prize Rs.3500/-
10396 47432 49084 57635 66946
68950 71767 81041 84210 86676
4th Prize Rs.200/-
0910 1389 1410 1545 3659 4468 5352
6727 9039 9754
5th Prize Rs.100/-
1131 2865 3887 4093 6820 7010 7647
8444 8882 9070
6th Prize Rs.50/-
0239 1563 3867 5155 6614 8106 8848
0294 1756 3984 5241 6700 8281 8921
0320 1778 3990 5336 6720 8355 8926
0383 1783 4034 5376 6830 8399 8967
0490 1934 4098 5568 6914 8433 9147
0659 2251 4281 5727 6991 8446 9310
0945 2294 4307 5887 7077 8490 9353
1125 2314 4426 5947 7147 8713 9437
1169 2348 4493 6104 7311 8734 9818
1184 2518 4506 6130 7506 8750 9865
1335 2844 4777 6307 7553 8778
1398 3191 4887 6309 7731 8785
1400 3386 5053 6406 7835 8805
1402 3579 5107 6496 7848 8809
1494 3633 5149 6499 7861 8841

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:08/02/23

DAY - NALLANERAM SERIES Dr No:173
1st Prize Rs.50000/- 563715
2nd Prize Rs.7000/- 42837
3rd Prize Rs.3500/-
19876 22360 24192 31542 37875
42031 64166 92523 94095 96588
4th Prize Rs.200/-
0689 1054 2512 2813 4730 5027 8072
8084 8473 9113
5th Prize Rs.100/-
0343 0545 0572 1791 2714 2910 3438
4268 6908 8963
6th Prize Rs.50/-
0282 1202 2428 4229 5830 6916 8500
0295 1253 2655 4266 5972 7134 8860
0344 1335 2673 4407 6088 7209 8938
0480 1377 2881 4422 6223 7220 9249
0602 1654 2901 4613 6266 7274 9461
0609 1667 3008 5106 6479 7291 9475
0611 1864 3123 5123 6494 7330 9525
0643 1885 3294 5197 6512 7501 9727
0657 1945 3570 5337 6553 7510 9840
0754 1981 3574 5425 6597 7638 9952
0830 2038 3880 5529 6606 7662
0835 2070 3910 5569 6661 7931
0856 2118 4080 5640 6754 7970
1039 2317 4190 5667 6856 8253
1080 2339 4211 5799 6860 8492

DAY - MANI SERIES Dr No:32
1st Prize Rs.50000/- 295998
2nd Prize Rs.7000/- 43988
3rd Prize Rs.3500/-
02980 03057 04921 14138 16613
24630 27791 36857 74023 82680
4th Prize Rs.200/-
0064 0258 0970 1384 1784 2090 6116
6559 9329 9751
5th Prize Rs.100/-
1108 2403 2950 5482 5533 6551 6786
7591 7676 7870
6th Prize Rs.50/-
0125 1190 3167 4889 6178 7417 9394
0159 1316 3226 4942 6204 7468 9450
0192 1373 3408 5143 6209 7515 9546
0214 1391 3416 5188 6331 7815 9590
0234 1759 3458 5189 6382 7864 9597
0245 1847 3731 5248 6608 8094 9675
0337 1890 3732 5365 6645 8408 9724
0358 2078 3841 5486 6692 8475 9727
0440 2202 4055 5634 6739 8498 9890
0626 2342 4299 5635 7115 8529 9894
0749 2602 4412 5710 7192 8537
0848 2642 4479 5793 7222 8555
0957 3079 4531 5796 7260 8957
1116 3106 4690 5856 7278 8999
1142 3165 4824 5979 7350 9035

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:08/02/23

DAY - KUMARAN SERIES Dr No:173
1st Prize Rs.50000/- 824457
2nd Prize Rs.7000/- 57509
3rd Prize Rs.3500/-
03601 05130 26455 35361 44262
71998 82148 89293 89685 96255
4th Prize Rs.200/-
1064 1530 2436 2875 3833 4314 4895
7517 8228 8689
5th Prize Rs.100/-
2418 4027 4188 4195 5946 6212 7470
8852 8893 9682
6th Prize Rs.50/-
0006 1172 2601 4375 6027 7711 9156
0104 1207 2831 4378 6065 7769 9355
0140 1218 2892 4574 6154 7784 9481
0279 1306 3366 4590 6323 7799 9618
0283 1456 3484 4606 6668 7804 9624
0340 1535 3566 4663 6807 7854 9748
0399 1570 3627 4856 6915 7894 9842
0499 1700 3889 5025 7033 8111 9858
0531 1948 4053 5052 7081 8145 9875
0589 2124 4063 5277 7095 8260 9936
0799 2216 4078 5640 7122 8356
0907 2411 4086 5651 7227 8424
0920 2416 4100 5677 7240 8520
1018 2465 4233 5783 7319 8901
1110 2576 4364 5907 7468 8922

DAY - VISHNU SERIES Dr No:173
1st Prize Rs.50000/- 135281
2nd Prize Rs.7000/- 68621
3rd Prize Rs.3500/-
05753 12300 13849 21149 60442
60635 78435 85800 87373 93256
4th Prize Rs.200/-
1119 1915 2403 3522 4037 4949 5547
6994 9115 9137
5th Prize Rs.100/-
2486 2673 2723 2775 2980 4500 5577
7298 7441 7784
6th Prize Rs.50/-
0000 1180 2785 4473 6021 7516 9340
0270 1298 2866 4601 6087 7556 9405
0420 1449 2943 4686 6249 7687 9409
0435 1889 3021 4876 6364 7709 9433
0494 1989 3079 4927 6429 7817 9494
0817 2057 3269 5232 6440 7956 9670
0873 2200 3422 5273 6512 8087 9743
0888 2214 3675 5509 6604 8326 9955
0940 2239 3898 5623 6729 8481 9978
0964 2444 3975 5682 6833 8814 9983
1036 2455 4172 5744 6954 8959
1043 2521 4193 5774 7235 9177
1075 2583 4244 5907 7292 9201
1127 2681 4282 5913 7430 9251
1135 2687 4417 6009 7447 9325

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:08/02/23

SWARNALAXMI SERIES Dr No:173
1st Prize Rs.50000/- 173325
2nd Prize Rs.7000/- 95275
3rd Prize Rs.3500/-
16449 27862 38384 49611 51155
62502 73211 73749 84518 95640
4th Prize Rs.200/-
0298 0487 1602 2372 3472 6218 7579
8084 9049 9253
5th Prize Rs.100/-
0531 4067 4908 5587 6537 6898 7246
8083 8744 9053
6th Prize Rs.50/-
0053 1196 2819 4475 5592 7193 8931
0067 1225 2864 4537 5609 7244 9087
0080 1247 2926 4580 5681 7266 9285
0173 1256 3137 4675 5746 7339 9484
0279 1391 3240 4740 6369 7534 9535
0411 1456 3249 4783 6430 7752 9570
0496 1542 3307 4795 6469 7872 9575
0577 1559 3390 4796 6503 7943 9635
0753 1570 3482 4821 6516 7987 9673
0878 1599 3594 4876 6527 8171 9990
0951 2205 3595 4961 6698 8450
0966 2486 3774 5122 6766 8459
1054 2648 3997 5142 6798 8728
1099 2707 4131 5327 7043 8729
1160 2752 4208 5583 7179 8834

DAY - LION SERIES Dr No:32
1st Prize Rs.50000/- 761137
2nd Prize Rs.7000/- 48797
3rd Prize Rs.3500/-
15699 26431 26811 37766 48169
59502 61635 72649 83219 94156
4th Prize Rs.200/-
3768 4042 4080 4388 4474 5087 5936
6420 6806 9767
5th Prize Rs.100/-
1214 2162 3589 5620 6643 7648 7770
8592 8984 9414
6th Prize Rs.50/-
0002 1429 2838 4408 5758 6726 8773
0030 1548 3117 4640 5820 6736 8827
0045 1609 3130 4832 5841 6738 9029
0075 1663 3310 4880 6077 6891 9134
0122 1667 3440 4888 6108 7162 9313
0159 1763 3503 5107 6159 7412 9388
0490 2036 3802 5157 6308 7718 9754
0587 2102 3811 5313 6344 7768 9779
0626 2115 3829 5387 6349 7780 9811
0765 2223 3848 5503 6402 8070 9906
0832 2348 3889 5587 6469 8110
0942 2398 3912 5591 6474 8255
1008 2543 4055 5639 6547 8447
1171 2553 4068 5705 6662 8555
1406 2561 4361 5755 6675 8569

# రేపే ప్రయోగం

≫ తొలి అపజయం వారిని నిరాశపరిచింది. రాకెట్‌లోని షార్‌లో తయారైన మూడు ఘన ఇంధన మోటార్లు సక్రమంగా పనిచేసినప్పటికీ శీర్షభాగంలో ఉన్న విటిఎంలో తలెత్తిన సెన్సార్ సమస్య వల్ల అప్పటి ప్రయోగం విఫలమైనట్లు ఇస్రో ఒక అంచనాకు వచ్చింది. ప్రస్తుతం ఘన ఇంధన మోటార్లు మాత్రమే కాకుండా వెలాసిటి ట్రిమ్మింగ్ మాడ్యూల్ (విటిఎం)ను కూడా సక్రమమైన రీతిలో పనిచేసే విధంగా శాస్త్రవేత్తలు నిశితంగా గమనిస్తున్నారు. 50 లీటర్ల ద్రవ ఇంధనం కలిగిన ఈ విటిఎం ఉపగ్రహాలను నిర్ణీత కక్ష్యలోకి ప్రవేశపెట్టే సమయంలో కీలకపాత్ర పోషిస్తుంది.

**సోమనాథ్ ఆధ్వర్యంలో రాకెట్ ప్రయోగ ఏర్పాట్లు**

ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ రాకెట్ ప్రయోగానికి మూడురోజుల ముందు నుంచే షార్‌లో ఎస్ఎస్ఎల్‌వి ప్రయోగ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఆయన ఆధ్వర్యంలో ఈ సారి గురితప్పకుండా ఈ రాకెట్‌ను ప్రయోగించాలని చూస్తున్నారు. రాకెట్ ప్రయోగానికి సంబంధించి గురువారం మధ్యాహ్నం ఎంఆర్‌ఆర్ సమావేశం నిర్వహించి ఖచ్చితమైన ప్రయోగ సమయాన్ని నిర్ధారిస్తారు. ఘన ఇంధన దశలు ఎక్కువగా ఉన్న కారణంగా ఇప్పటికే ఆ దశలను ఇంధనంతో నింపిన కారణంగా కౌంట్‌డౌన్ సమయం చాలా తక్కువగా ఉంటుంది. ఈ కారణంగా ప్రయోగానికి ముందు మాత్రమే కౌంట్‌డౌన్ మొదలుపెట్టి అనంతరం రాకెట్‌ను ప్రయోగానికి సిద్ధం చేస్తున్నారు. ఈ సారి వీక్షకులను కూడా అనుమతించడంతో ప్రయోగాన్ని దగ్గరుండి చూసేందుకు పలువురు ఉత్సాహ పడుతూ తమ పేర్లు నమోదు చేసుకుంటున్నారు.

# సంప్రదించలేదు..

≫ రాష్ట్ర ప్రభుత్వానిదేనని రాజ్యసభలో తెలిపారు. ఇందులో కేంద్రం, న్యాయ వ్యవస్థలు చోరబడలేవని వివరించారు. రెండు, మూడు రాజధానుల ప్రధాన ఉద్దేశం పాలనా వికేంద్రీకరణే అన్నారు. అధికారం ఒకే చోట కేంద్రీకృతం కాకుండా అన్ని ప్రాంతాలు మిగతా వాటితో సమంగా అభివృద్ధి చెందాల్సి వుంది. రాజధాని నిర్ణయాంశం అంతా రాష్ట్ర ప్రభుత్వానిదేనన్నారు.

# రాజ్యసభ అధ్యక్ష పీఠంపై ఎంపి విజయసాయిరెడ్డి



**విశాఖపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** రాజ్యసభ ప్యానల్ వైస్ చైర్మన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి సభా కార్యకలాపాలను సజావుగా నడిపించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సభలో జరిగిన చర్చలో పలువురు ఎంపీలకు మాట్లాడే అవకాశం కల్పించారు అంతకు ముందు గత ఏడాది ఆగస్టు లో జరిగిన వర్షాకాల సమావేశాల్లో విజయసాయిరెడ్డి మొట్ట మొదటి సారిగా అధ్యక్ష పీఠంపై కూర్చునే అవకాశం దక్కించుకున్నారు.

## వారం - వర్జ్యం

**9-2-2023 గురువారం**

**శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, మాఘ మాసం, కృష్ణ పక్షం, కార్తె ధనిష్ఠ**

చవితి తె.05-21; ఉత్తర రా.08-29
వర్జ్యం తె.05-18 ల
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. క్రయ-విక్రయాలు సామాన్యం.

**వృషభం:** వృత్తి విద్యా రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. వాహన యోగం.

**మిథునం:** వృథా ఖర్చులుంటాయి. కుటుంబంలో మనస్పర్థలుంటాయి.

**కర్కాటకం:** ఊహించని వార్తలు వింటారు. ముఖ్యమైన పనులు వాయిదా.

**సింహం:** స్త్రీలకు శుభ యోగం. దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి.

**కన్య:** వివాదాలకు దూరంగా వుండండి. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**తుల:** శుభ వార్తలు వింటారు. సామాన్య ధన లాభాలుంటాయి. గృహ యోగం.

**వృశ్చికం:** వ్యాపారులకు పోటీ ఎదురైనా ఎవరి లాభాలు వారికి ఉంటాయి.

**ధనుస్సు:** అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరిస్తారు. రుణాలు మంజూరు.

**మకరం:** ఉత్సాహంగా గడుస్తుంది. వృత్తి విద్యాకోర్సుల్లో చేరతారు. గృహ ప్రాప్తి.

**కుంభం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వివాదాలకు దూరంగా ఉంటే మంచిది.

**మీనం:** స్త్రీలకు శుభ యోగం. ఆకస్మిక ప్రయాణం చేస్తారు. కుటుంబ ఖర్చులధికం.

- **పాలకుర్తి సంతోష శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

# కృష్ణానదిపై మరో వంతెన

**విజయవాడ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ మీదుగా కృష్ణానదిపై మరో వంతెన నిర్మాణానికి పూర్వరంగం సిద్ధమవుతుంది. ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతో చర్యలు ఆరంభమయ్యాయి. విజయవాడ తూర్పు వైపునుంచి కృష్ణాజిల్లా పొట్టిపాడునుంచి గుంటూరు జిల్లా కాజ వరకు మొత్తం 49.3కిమీ మేర బైపాస్ రోడ్డు నిర్మించేందుకు నిర్దేశించిన ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ఈ ప్రాజెక్టుకు రూ.4,607.80 కోట్లు వ్యయం అంచనా వేసారు. విజయవాడ పశ్చిమ వైపు నుంచి చిన్న అవుటపల్లి దగ్గర నుంచి గొల్లపూడి మీదుగా కాజ వరకు బైపాస్ రోడ్డు నిర్మాణం జరుగుతుంది. తూర్పు వైపు నుంచి మరో బైపాస్ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం ప్రతిపాదన చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఈ ప్రతిపాదనకు కేంద్రం ఆమోదం తెలిపింది. జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ(ఎన్‌హెచ్‌ఏఐ) ఎలైన్‌మెంటును ఖాయం చేసింది. డీపీఆర్‌ను సిద్ధం చేయించే పనిలో పడింది. తొలుత తూర్పు బైపాస్ రోడ్డు 40కిమీటరు పరిధికి అంచనా వేసారు. అయితే ఈ పరిధి 49.3కి విస్తరించే అవకాశం ఉంది. దీనిని అనుసరించి కృష్ణా జిల్లాలో 29.5 కిలో మీటర్లు, గుంటూరు జిల్లాలో 19.7కిమీ మేర విస్తరించి ఉంటుంది. 100కిమీ వేగంతో వాహనాలు ప్రయాణం చేయడానికి వీలుగా ఈ రహదారి నిర్మాణం జరుగుతుంది. ఇప్పటి ఎలైన్‌మెంట్‌ను అనుసరించి రోడ్డువరకు నిర్మాణ వ్యయం రూ.2,215.48 కోట్లు అవుతుంది. 295 ఎకరాల భూమి సేకరణకు 1,176.08కోట్లు, విద్యుత్తు స్తంభాలు, కాల్వలు పక్కకుమార్చేందుకు రూ.39.41 కోట్లుఅవుతుంది. జీఎస్టీ రూ.1,176 కోట్లు కలిపి మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.4,607.80కోట్లు అవుతుందని అంచనా వేసారు.

# ప్రమాదం

≫ బయలు దేరి గుంటూరు ఏసీకి తరలించారు. తిరుగు ప్రయాణంలో రోడ్డుపై పొగమంచు దట్టంగా పట్టడంతో నెమ్మదిగా వాహనాన్ని నడుపుకుంటూ వినుకొండవైపు వస్తున్నారు. వాహనం పాతమాగులూరు సమీపంలోకి వచ్చేసరికి ఎదురుగా వస్తున్న గుంతకల్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్ ఢీకొట్టింది. క్యాబిన్‌లో ఉన్న ఇరువురి తలలకు బలమైన గాయాలు కావడంతోఅక్కడి కక్కడేకన్ను మూశారు. సంతమాగులూరు ఎస్సై నాగశివారెడ్డి, ఏఎస్సై శ్రీనివాసరావులు తన సిబ్బందితో ఘటనాస్థలికి వెళ్లి మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# అప్పర్‌భద్ర రాష్ట్ర ప్రయోజనాలకు గొడ్డలిపెట్టు



## ప్రాజెక్టు నిర్మిస్తే రాయలసీమ ఎడారే

### కర్ణాటక ఎన్నికల్లో లబ్ధికోసమే నిధులు కేటాయించిన కేంద్రం

### సుప్రీం కోర్టు తీర్పునకు విరుద్ధంగా అప్పర్ భద్ర నిర్మాణం

### సిఎం సహా మంత్రులు, ఎంపిలు నోరు మెదపడం లేదు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి

**అనంతపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త బ్యూరో:** కేంద్ర ప్రభుత్వం తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఎగువ భద్ర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణానికి వేల కోట్ల నిధులు విడుదల చేసిందని ప్రాజెక్టు నిర్మాణం జరిగితే రాయలసీమ ప్రాంతం ఎడారిగా మారుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని జడ్పి సమావేశ మందిరంలో సిపిఐ అనుబంధ ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో ఎగువ భద్ర ప్రాజెక్టు నిర్మాణంపై అన్ని రాజకీయ పార్టీలు, రైతు, ప్రజా సంఘాల నాయకులతో కలిసి నిరసన సదస్సు నిర్వహించారు. ఏపి రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సాగునీటి ప్రాజెక్టు విశ్లేషక నిపుణుడు లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, పుట్టపర్తి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కర్ణాటక ప్రభుత్వం అక్రమంగా తుంగభద్రపై లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మిస్తోందని అసహనం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు నిర్మాణం జరిగితే భవిష్యత్తులో రాయలసీమకు చుక్క నీరు వచ్చే పరిస్థితి ఉండదని ఎడారిగామారే ప్రమాదం ఉందని దీంతోపాటు తెలంగాణ, రాజోలు బండ ప్రాజెక్టు, శ్రీశైలం డ్యాంకు సైతం నీరు అందే అవకాశం లేకుండా పోతుందని విచారం వ్యక్తం చేశారు.

అప్పర్ భద్రా వల్ల జరిగే నష్టాన్ని అంచనా వేసి రాష్ట్ర ప్రజలకు తెలిపేందుకు ఈ నెల 13 నుంచి 24 వరకు ఎపి సాగునీటి ప్రాజెక్టుల కాలువలపై సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, కార్యదర్శి వర్గ సభ్యులు పర్యటించనున్నామన్నారు. మొదటి రోజు తుంగభద్ర డ్యాం చేరుకుని బోర్డు చైర్మన్ కార్యదర్శిలతో చర్చించి పూర్తి వివరాలు సేకరిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలను చైతన్య పరిచి బిజెపి ప్రభుత్వంపై ఉద్యమిస్తామన్నారు. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌పై సుప్రీం కోర్టులో వ్యాజ్యం నడుస్తున్న నేపథ్యంలో ఎగువ భద్ర ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడం దుర్మార్గమైన చర్య అని ఘాటుగా విమర్శించారు.

కేంద్రం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి నిధులు కేటాయించడం సుప్రీం కోర్టు నిబంధనలకు విరుద్ధ మనిమండి పడ్డారు. తక్షణమే రాష్ట్రప్రభుత్వం సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్ దాఖలు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ ప్రాజెక్టుల నిర్మాణంపై రాయలసీమ వాసిగా స్పందించాల్సిన ముఖ్యమంత్రి బిజెపితో లాలూచీతో నోరు మెదపడం లేదని తూర్పారబట్టారు. అప్పర్ భద్రకు 5,300కోట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తే పార్లమెంట్‌లో వైఎస్సార్సీ ఎంపిలు ఏ మాత్రం ఖండించక పోవడం దారుణమన్నారు. రాయలసీమలో పుట్టిన సిఎం జగన్‌కు సీమ ప్రజల మీద ప్రేమ లేదని బిజెపి ప్రభుత్వం సవతి ప్రేమ చూపిస్తోందని ఏకరువు పెట్టారు. అప్పర్ భద్ర ఆపేందుకు అన్ని రాజకీయ పార్టీలు, రైతు, ప్రజా సంఘాలు, ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. రాయలసీమకు భవిష్యత్తు ఉండాలంటే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అప్రమత్తం కావాలని కోర్టుకు వెళ్లడమే కాకుండా తమ పోరాటంలో భాగస్వామ్యం కావాలని హితవు పలికారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, కేశవరెడ్డి, శ్రీరాములు, లింగమయ్య, మల్లికార్జున, రమణ, సంతోష్‌కుమార్, ఎపి గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు రామాంజినేయులు, టిడిపి అధికార ప్రతినిధి శివబాల, బిసి సెల్ జిల్లాకార్యదర్శి నరసింహులు, రైతు సంఘం నాయకులు పంచ రామకృష్ణ, ధనుంజయ, రమేష్, పండ్లతోటల సంఘం నాయకులు అనంత రాముడు, రాము, మానవ హక్కుల సంఘం నాయకులు బాషా, సీపీఐ ఎమ్మెల్ నాయకుడు చంద్రశేఖర్, అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకుడు నాగరాజు, పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి నాగరాజు, రైతు ప్రజా సంఘాల నాయకులు, వామపక్ష పార్టీలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో కుంభాభిషేకం పూజలకు శ్రీకారం

# నీలకంఠేశ్వరస్వామి ఆలయ కుంభాభిషేకం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ఆలయాల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు సంబంధించి పూర్తి కాగా ఆ ఆలయాల్లో కుంభాభిషేకం చేపట్టారు. బుధవారం బాలాలయస్థాపన, కలశస్థాపన, హోమాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈ నెల 13నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్న దృష్ట్యా ఓ వైపు అధికారులు, మరో వైపుధర్మకర్తల మండలి పరుగులు తీస్తుంది. చక చకా పనులు నిర్వహిస్తున్నారు. ఆహ్వాన పత్రికలను అందిస్తూ మరో వైపు ధార్మిక కార్యక్రమాల వైపు దృష్టిసారించారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తీశ్వరాలయానికి దక్షిణాన వెలసిన పురాతన నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో ఆగస్తీశ్వరస్వామి ఆలయం, భక్తకన్నప్ప కొండపై చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి కావటంతో ఇక్కడ కుంభాభిషేకానికి సిద్ధం చేసారు ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాథన్ గురుకుల్ పర్యవేక్షణలో గురుకుల్ నిరంజన్,పౌరోహితులు అర్ధగిరి స్వామిలు వేద మంత్రాలను పఠిస్తుండగా శాస్త్రోక్తంగా పూజలు ప్రారంభించారు. శుక్రవారం కుంభాభిషేకం నిర్వహించబడుతుందని ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్ వివరించారు. కాగా ఈ కార్యక్రమాల్లో ఆలయ ఉపప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పాల్గొన్నారు.ఆలయ ధర్మకర్తల మండలి మహిళా సభ్యులు పాల్గొన్నారు.

# క్షేత్ర పాలకునికి విశేషాభిషేకాలు, పల్లకి సేవ



**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు, కాలభైరవునికి బుధవారం విశేషాభిషేకాలు, అలంకారాలు,పల్లకి సేవలను నిర్వహించారు. మంగళవారం అర్ధరాత్రి కాలభైరవుని స్వామి ఆలయంలో పూజలు ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన దేవుళ్ళుకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క సామికి విశేష పూజలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇక్కడి క్షేత్రపాలకుడుగా ఈశాన్య మూల వెలసిన కాలభైరవునికి విశేష పూజలు నిర్వహిస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో కాలభైరవుడు, బట్టల భైరవుడు వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. కాలభైరవునికి పూజల సందర్భంగా ఆలయ ప్రాంగణం అంతా హర ..హర .. మహాదేవ శంభోశంకరా, ఓం నమ:శివాయః నామస్మరణతో మార్మోగింది. సకల దేవతలకు నిలయంగా శ్రీకాళహస్తీశ్వరాలయం విరాలజిల్లుతుంది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు దగ్గర పడుతున్న కొద్ది ఏర్పాట్లలో అధికారులు పాలకులు తలమునకలై ఉన్నారు. భక్తులు ఉత్సవాల్లో తలమునకలై ఉన్నారు.ఈ నేపథ్యంలో స్వామి అమ్మవార్లకు నిత్య పూజలతో ఆరాధిస్తూ పరివార దేవతలకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క కార్యక్రమంతో పూజలు,అభిషేకాలు నిర్వహిస్తున్నారు.

**కాలభైరవునికి పల్లకిసేవ:**
అలాగే ఆలయానికి అనుబంధంగా ఉన్న దక్షిణ కాళికామాత ఆలయం సమీపంలో వెలసిన కాలభైరవుని ఆలయంలో కూడా కాలభైరవునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఆలయ అర్చకులు కరుణాకర్ గురుకుల్ సారథ్యంలో కాలభైరవునికి షోడశాభిషేకాలు నిర్వహించారు. వడమాల, నిమ్మకాయల మాలను ధరింపజేసారు. విశేష పూలతో శోభాయమానంగా అలంకరించారు. అనంతరం వేద మంత్రాలు, మంగళవాయిద్యాల మధ్య ఆలయ ప్రాకారంలో ఉత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో ఆలయ సిబ్బంది, స్థానిక భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు.



# లోకేష్ పాదయాత్ర దిగ్విజయంగా జరగాలి

## కేశినాని శివనాథ్

**తిరుమల, ఫిబ్రవరి 8ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని, వారికి ఆత్మస్థైర్యం కల్పించేందుకు టిడిపి యువనేత, ఎమ్మెల్సీ నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 400రోజులు దిగ్విజయంగా జరగాలని శ్రీవారిని వేడుకున్నట్లు టిడిపి నేత కేశినేని శివనాథ్ తెలిపారు. ఈ రాష్ట్రప్రజలు సుభిక్షంగా ఉండాలని మనస్ఫూర్తిగా స్వామివారిని ప్రార్థించాననిఅన్నారు. బుధవారం అభిమా నులు, అనుచరులతో కలసి ఆయన వెంకన్నను దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందుకున్నారు.

# పంచాయతీ నిధుల మళ్లింపు కేసులో కౌంటర్ దాఖలు చేయండి

## ఎపి హైకోర్టు

**విజయవాడ, ఫిబ్రవరి8, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో పంచాయతీ నిధులను ప్రభుత్వం మళ్లించిందంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది.రాష్ట్ర పంచాయతీ చాంబర్ అధ్యక్షుడు వైవీబీ రాజేంద్ర ప్రసాద్ వేసిన పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది.రాజేంద్ర ప్రసాద్ తరపున న్యాయవాది వీరారెడ్డి వాదనలను విన్పిం చారు. నిధులను ఒక ఖాతానుంచి మరో ఖాతాకు ఎలా బదిలీ చేస్తారని హైకోర్టు ప్రశ్నించింది. నిధులు దుర్వినియోగం కాకూడదు కదా అని ప్రభు త్వాన్ని ధర్మాసనం ఈ సందర్భంగా ప్రశ్నించింది. ఒక ఖాతా నుంచి ఒక ఖాతాకు బదిలీచేసిన మళ్లీ నిధులను అసలు ఖాతాకు తీసుకుని రావాలని కదా అని అడిగింది.ఈ కేసులో వెంటనే కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ధర్మాసనం ఆదేశించింది. పంచాయతీలకు వచ్చిన నిధులను ప్రభుత్వం డ్రా చేయడం జరుగుతుందని రాజేంద్ర న్యాయవాది వాధించారు.దీని వలన పంచాయతీ పనులు నిలిచి పోతున్నాయన్నారు.ఈ కేసు విచారణను హైకోర్టు ఆదేశించింది.

# భక్తులకు అందుబాటులో లేని వడ ప్రసాదం

## కల్యాణ లడ్డూలు అంతంతే



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత భక్తులు అంతటి పవిత్రంగా భావించే కల్యాణలడ్డూ, వడ ప్రసాదాలు అందనంత దూరంగా చేసేశారు. కొన్ని సంవత్సరాల క్రిందట 25 రూపాయలు ఉన్న వడ ప్రసాదం ధర అమాంతంగా నాలుగురెట్లు పెంచి 100 రూపాయలుగా నిర్ణయించారు. గత నాలుగైదేళ్లుగా వడప్రసాదం 100 రూపాయలకే టిటిడి విక్రయిస్తోంది. ఈ ప్రసాదాన్ని మూడు సంవత్సరాల క్రిందట వరకు దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి నిత్యం నిర్వహించే కల్యాణోత్సవంసేవలో పాల్గొన్న భక్తులకు కల్యాణోత్సవం లడ్డు, వడ ప్రసాదం ఉచితంగా బహుమానంగా అందజేసేవారు. కొన్ని ఆర్జితసేవలకు ఈ వడ,కల్యాణం లడ్డూలను ఇచ్చేవారు. ఈ సేవల ప్రసాదాలకు 2020లో పాలక మండలి తిలోదకాలిచ్చేసి ఏకంగా అన్ని దర్శనాలలో వెంకన్నను దర్శించుకున్న భక్తులకు ఒక ఉచిత లడ్డూ విధానం అమలులోకి తీసుకువచ్చారు. ఇదే విధానం ప్రస్తుతం తిరుమలలో అమలవుతోంది. సర్వదర్శనంలో భక్తుల నుంచి అన్ని ఆర్జితసేవలకు, ప్రత్యేక ప్రవేశ దర్శనాల భక్తులకు ఉచిత లడ్డూ విధానంలోనే అందిస్తున్నారు. అదనంగా చిన్నలడ్డూలు(50రూపాయలవి)అవసరమైన భక్తులు లడ్డూవితరణశాలలోని కౌంటర్ల నుంచి కొనుగోలుచేస్తుంటారు. మిగిలిన ప్రసాదాలలో కల్యాణంలడ్డు (పెద్దలడ్డు) ధరను 100 రూపాయల నుంచి ఏకంగా 200 రూపాయలకు పెంచారు. ఈ లడ్డూలను కల్యాణోత్సవసేవ గృహస్థులకు కూడా జారీచేయడం నిలుపుదలచేశారు. దీంతోబాటు వడప్రసాదం కూడా 100 రూపాయలు ధర పెంచినా భక్తులకు అందుబాటులోకి రావడం లేదు. తిరుమల బూందీపోటులో కార్మికులు 50రూపాయలు ప్రోక్తం లడ్డూలు (చిన్నలడ్డూలు) 4లక్షల వరకు తయారుచేస్తున్నారు. ఆలయంలోపల వగపడిలో విక్రయించే వాటిని కూడా లడ్డూవితరణ శాల కౌంటర్‌లకు మార్చారు. సుమారు 700 గ్రాముల బరువు ఉంటుంది.200 రూపాయలు కల్యాణోత్సవం లడ్డూలు(పెద్దవి) 2వేల వరకు,వడలు 1500వరకు తయారుచేస్తున్నారు.

ఈ ప్రసాదాలను గత ఏడాది సామాన్యభక్తులకు కూడా అందుబాటులోకి తీసుకువచ్చేలా టిటిడి అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ వడ, పెద్దలడ్డు ప్రసాదాలు కౌంటర్లలో ఉన్నవరకు విక్రయాలు జరిగేవి. అయితే రానురాను ఆర్జితసేవలకు కూడా ఈ ప్రత్యేక ప్రసాదాలు ఇవ్వకపోతుండటంతో తయారీ అంతంతమాత్రంగానే ఉన్నట్లు తెలుస్తోంది. భక్తులకు లడ్డూల తరువాత వడ ప్రసాదం కూడా ప్రియంగా భావిస్తారు. ప్రస్తుతం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయం మార్పుచేయడంతో మధ్యాహ్నం వరకు వడలు సామాన్యభక్తులకు అస్సలు విక్రయాలు లేవు. మధ్యాహ్నం 12గంటల సమయంలో కొన్ని వడలు మాత్రం విక్రయాలు జరుగుతుంటాయి. ఆ తరువాత మళ్లీ సాయంత్రం 4 గంటలకే ఈ కౌంటర్ భక్తులకు అందుబాటులో ఉంటుంది.

ఇటీవల డయల్ యువర్ ఇఒలో కూడా పలువురు భక్తులు వడప్రసాదం అందుబాటులో ఉంచాలని కోరారు. ప్రస్తుతానికి అవసరమైన మేరకు వడలు తయారీ జరుగుతున్నాయని, రానున్న రోజుల్లో పోటులో అత్యాధునిక సాంకేతిక యంత్రాలు వినియోగిస్తే వడ ప్రసాదం కూడా అధికంగా తయారుచేసే అవకాశం ఉంటుందని ఇఒ ధర్మారెడ్డి వివరించారు. ప్రస్తుతానికి సామాన్యభక్తులకు వడ అందుబాటులో లేకపోవడంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. మరీ సామాన్యభక్తులకు వడప్రసాదంతోబాటు పెద్దలడ్డూలు అందుబాటులోకి తీసుకురావాలని పలువురు సామాన్యభక్తులు కోరుతున్నారు.

# సంక్షేమమే ప్రధానంగా ప్రభుత్వ నిర్ణయాలు

## సమాచార మంత్రి చెల్లుబోయిన



**విజయవాడ,ఫిబ్రవరి8,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సీఎం జగన్ ఆధ్వర్యంలో సంక్షేమమే ప్రధానంగా ప్రభుత్వ నిర్ణయాలు తీసుకుంటుందని ఏపీ సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల్‌కృష్ణ(వేణు) తెలిపారు.ఇందులో భాగంగా రైతులకు ఈ నెలల్లోనే ఇన్‌పుట్ సబ్సీడీ చెల్లిస్తామన్నారు.ఈ నెల 28న జగనన్న విద్యాదీవెన చెల్లిస్తామన్నారు.ఇందుకు అనుగుణంగా నేడు ముఖ్యమంత్రి జగన్ అధ్యక్షతన జరిగిన మంత్రి మండలిలో నిర్ణయం తీసుకున్నామన్నారు. కర్నూలులో జాతీయ న్యాయ విద్యాలయం ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండల కేంద్రంగా జుజ్జూరును ఏర్పాటు చేస్తున్నామన్నారు. కర్నూలు జిల్లా డోన్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో బోధనా సిబ్బంది నియామకానికి కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు.1998 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులు పోస్టుల భర్తీకి ఆమోదం లభించిందన్నారు. డిజిటల్ క్లాస్ రూమ్స్‌లో ఏర్పాటుకు, లీగల్‌సెల్ అథారిటీలో ఖాళీ పోస్టుల భర్తీకి కేబినేట్ ఆమోదం తెలిపినట్లు వివరించారు.పంప్‌స్టోరేజ్ హైడ్రో ప్రాజెక్టులకు అవసనరమైన అనుమతులకు ఆమోదం లభించిందన్నారు.తాడేపల్లిగూడెంను ప్రత్యేక రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ అసమర్ధ విధానాలు కారణంగా కొన్ని పథకాల లబ్ధిదారులకు అన్యాయం జరిగిందన్నారు.తమ ప్రభుత్వం ఇందుకు భిన్నంగా లబ్ధిదారులకు ప్రయోజనం కలిగిసు _ందన్నారు. కల్యాణమస్తు కార్యక్రమాన్ని అన్నివర్గాలకు చెందిన వారికి అందిస్తున్నామన్నారు.

# శ్రీవారి సేవలో తెలంగాణా ఎమ్మెల్యే పైలట్‌రోహిత్‌రెడ్డి



**తిరుమల, ఫిబ్రవరి 8ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు అమలులో అగ్రగామిగా ఉందని, ఈ పథకాలను దేశంలోని ప్రజలకు అందించాలనే ఆశయంతో ముఖ్యమంత్రి కెసిఆర్ బిఆర్ఎస్‌ను స్థాపించారని తెలంగాణా ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి అన్నారు. రానున్న రోజుల్లో దేశంలో బిఆర్ఎస్ గాలి వీస్తుందన్నారు. తెలంగాణారాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని వెంకన్నను ప్రార్థించానని తెలిపారు. కుటుంబసభ్యులతో కలసి ఆయన వెంకన్నను దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందుకున్నారు.

# అల్లూరి జిల్లాలో రక్తదాన శిబిరాలు

## జిల్లా కో ఆర్డినేటర్ కోటేశ్వరరావు



**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో గత ఏడాది ఫిబ్రవరి నుండి ఇప్పటివరకూ 18 ప్రాంతాల్లో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలను జిల్లాకలెక్టర్ ఆదేశాలు ప్రకారం నిర్వహించి 600 మంది దాతల ద్వారా 600 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ కోటేశ్వరరావు తెలిపారు. అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశాలు ప్రకారం బుధవారం రాజవొమ్మంగి మండలకేంద్రం వెలుగు మీటింగు హాలులో యంపిడిఓ బాపన్నదొర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని యంపిపి గోము వెంకటలక్ష్మి ప్రారంభించారు. మండలంలో గల పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది, ఉపాధిహామీ సిబ్బంది, ఇతరులు రక్తదానంకు ఉత్సాహంగా పాల్గొన్నారు. రక్తదానం చేసి మరొకరి ప్రాణాలను దాతలను యంపిపి వెంకటలక్ష్మి కోరారు. అనంతరం జరిగిన సమావేశంలో కోటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో శిబిరాల ద్వారా సేకరించిన రక్తాన్ని రంపచోడవరం, పాడేరు ఆసుపత్రుల్లో రక్తాన్ని శుద్ధి చేసి భద్రపర్చడం జరుగుతుందన్నారు. రెడ్‌క్రాస్ జిల్లా అద్యక్షులు, జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశాలు ప్రకారం వైద్యులు ధ్రువీకరణతో గిరిజనులకు ఈరక్తాన్ని ఉచితంగా ఇస్తామన్నారు. రాష్ట్రంలో గల 18 ప్రముఖ పట్టణాల్లో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ కేంద్రాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. రక్తదాన శిబిరాల ద్వారా సేకరించిన రక్తాన్ని శుద్ధి చేసి భద్రపర్చడానికి ప్రతీ 100 యూనిట్లకు రూ.1లక్ష ఖర్చును జిల్లాకలెక్టర్ ఇస్తారన్నారు. పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ రెడ్ క్రాస్ సొసైటీకి చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారని వెల్లడించారు. తలసేమియా వ్యాధితో బాధపడేవారికి వైద్యసేవలకు తలసేమియా సెంటర్‌ను పాడేరులో గత ఏడాది మేనెల 8తేదీన ప్రారంభించడం జరిగిందన్నారు. తలసేమియా వారికి రక్తం అవసరమన్నారు.

ఈకార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ, యంపిడిఓ కోసు బాపన్నదొర, తహాశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి, దాట్ల వెంకటేష్‌రాజు, కింద్ర సర్పంచ్ బూసరి సత్యనారాయణ, కనిగిరి వీరబాబు, రెడ్ క్రాస్ జిల్లా వైస్‌చైర్మన్ సోనాయి గంగరాజు, సెక్రటరీ ఈశ్వరరావు, జిల్లా కోఆర్డినేటర్ కోటేశ్వరరావు, యంఇఓ కె.తాతబ్బాయిదొర, ఇఓపిఆర్డీ శ్రీనివాసరావు, ఏపియం ఆదినారాయణ, రాజవొమ్మంగి పిహెచ్‌సి డా.లిఖిత, ఏపిఓ సురేష్‌కుమార్, యంపిహెచ్ఇఓ గొడుగు నాగవాసు, సిహెచ్ఓ పద్మావతి, హెల్త్ సూపర్‌వైజర్ సుధాకర్, ఎల్‌టి తమ్మారావు పాల్గొన్నారు.

# మంత్రుల పిల్లలు ఫారిన్‌లో చదవాలి! పేదల పిల్లలు పేడ పిసుక్కోవాలా?

## వినూత్న పథకం నాడు నేడుతో నిరుపేదల చదువులకు మహర్దశ: ఎంఎల్ఎ బియ్యపు మధుసూధనరెడ్డి



**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** విన్నూత్న విద్యా విధానాలతో భావి తరాలకు బంగారు భవిష్యత్తు కల్పించుటకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారని శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి వివరించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా నిరుపేదలను ఆదుకుంటున్న ప్రత్యక్ష దైవం జగనన్న అని వివరించారు. 'ఎంఎల్ఏల పిల్లలు ఆంగ్లం నేర్చుకోవాలి. మంత్రుల పిల్లలు ఫారిన్‌లో చదవాలి. పేదవారి పిల్లలు పేడ పిసుకోవ్వాలా?ఈ విధానానికి స్వస్తి చెప్పాలనే లక్ష్యంతో విద్యాప్రణాళికను ముఖ్యమంత్రి రూపొందించి అమలు చేస్తున్నారని వివరించారు.కరోనా కాలంలో ఆర్థిక పరిస్థితి అతలాకుతలమైంది. కానీ జగనన్న నిరుపేదలకు అందించే ఏ పథకాన్ని ఆపలేదుకదా? అని ప్రశ్నించారు.ప్రభుత్వ ఆదాయాలైన పన్నుల రాబడి తగ్గుతున్నా పథకాలను ఆపలేదన్నారు.రూ.30వేల కోట్లు విద్యపై వెచ్చిస్తూ ప్రపంచదేశాలు ఆంధ్రవైపు చూసే విధంగా పథకాలు అమలు చేస్తూ ప్రజారంజకంగా పరిపాలిస్తున్నారని,నాడు శ్రీకృష్ణదేవరాయలు రతనాల సీమగా పరిపాలించారని విన్నామని కానీ నేడు రాయలసీమ బిడ్డ ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణయుగంగా పరిపాలిస్తున్నారని అందుకే తాము ఎక్కడకు వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఇది మా గొప్ప కాదని ముఖ్యమంత్రి అమలు చేస్తున్న పథకాలతో ప్రతి ఇంటిలో లబ్ధిపొందిన వారే అన్నారు.

**ప్రపంచ దేశాల్లో లేని పథకాలు ఎపిలో . . .**
భారత దేశంకాదు. ప్రపంచదేశాల్లో ఎక్కడా అమలు చేయని రీతిలో పేద ప్రజలకు పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు.నాడు పరిపాలించిన తెలుగుదేశం పాలనలో నీరు చెట్టు, పసుపు కుంకుమలు నాయకుల మేతకు ఉపయోగపడ్డాయని నేడు నాడు నేడు, విద్యాభివృద్ధి పథకాలు నిరుపేదల బంగారు భవిష్యత్తుకు ఉపయోగపడుతున్నాయని మధుసూధనరెడ్డి వివరించారు. నాడు నేడుతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారిపోతున్నాయన్నారు. అమెరికాలో ప్రైవేటు పాఠశాల కన్నా ప్రభుత్వ పాఠశాలలో చదవటానికే మొగ్గు చూపుతారని నేడు ఆ వాతావరణం ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కల్పించారన్నారు. నేడు మన రాష్ట్రంలో అమెరికా చదువుల ప్రణాళికలు అమలు జరుగుతున్నాయని మధుసూధనరెడ్డి వివరించారు. నిరుపేదలను మహారాజులు బానిస బతుకులకు పరిమితం చేశారని కానీ జగనన్న ప్రతి ఒక్కరి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని విద్యావిధానాన్ని రూపొందించి అమలు చేస్తున్నారన్నారు.ఎంత మంచి కార్యక్రమం అయినా 'వ్యతిరేకతతోనే' ప్రారంభం అవుతుంది వివరించారు.

**ఇదోక రాజధానా?**
అమరావతి రాజధానిలో నిర్మించిన భవనాలు ఒక భవనాలా? కెసిఆర్ వెయ్యికోట్ల లోపల ఎలాంటి సచివాలయాన్ని ఏర్పాటు చేసారు. ప్రధాని మోడీ ఎలాంటి పార్లమెంటు భవనాన్ని నిర్మించారు వారిని చూసి చంద్రబాబునాయుడు నేర్చుకోవాలి.ఒక్క పర్మనెంటు భవనం లేదు. చంద్రబాబు నాయుడు బతుకు తాత్కాలికాలకే పరిమితమన్నారు. నీళ్లు వస్తే మునిగిపోతాము. ఇదే రాష్ట్ర ప్రజల ఖర్మ అని విమర్శించారు. నేడు జగనన్న ప్రకటించిన విశాఖ రాజధాని అన్ని హంగులతో తయారు అవుతుందని వివరించారు. ఒరిస్సా వ్యాపారం కూడా ఇక్కడే వస్తుందన్నారు.

**కష్టాల్లో పైకి వచ్చిన పార్టీ మాది!**
తాము ఎవరినో ముంచేసి పార్టీ సింహాసనం మీద కూర్చొలేదని కష్టాలు, కన్నీళ్లు దిగమింగి ప్రజల్లో పుట్టి ప్రజలతో మమేకమై పాదయాత్రలు చేసి అధికారానికి వచ్చామని మరో పాతికేళ్లు జగనన్న సింహాసనానికి ఢోకాలేదని మధుసూధనరెడ్డి అన్నారు. చంద్రబాబునాయుడు పాలనఅంతా అరాచకం. నేడురాష్ట్రంలో ప్రశాంత పాలన సాగుతుంది. జనం ప్రశాంతంగా జీవితం గడుపుతున్నారు. ప్రతి ఇంటికి జగనన్న పథకాలతో సంతృప్తిగా ఉన్నారని వివరించారు.చంద్రబాబునాయుడు డీసెంట్ కిల్లర్ అని అభివర్ణించారు.చంద్రబాబు లాంటి క్రూరమైన వ్యక్తి మరోకరు లేదు. అందుకే ఆయన్ను ప్రధాని మోది దగ్గరకు రానివ్వరని అన్నారు.

వార్త

అతిగా మాట్లాడేవాళ్లు చిల్లిపాత్రల వంటి వారు. అక్కడ అంతా బయటకే పోతుంది.


-సి.సమన్స్

# లక్ష్యానికి దూరమవుతున్న సహకార రంగం!

రైతులు, కార్మికులు, తదితర వర్గాలను వడ్డీవ్యాపారుల, దళారుల కబంధహస్తాల నుండి కాపాడే అవసరం మేరకు ఆర్థిక సహాయం అందించి, ఆదుకునే ప్రభుత్వ ఆశయంతో ఏనాడో ప్రారంభించిన సహకార వ్యవస్థ ఆ లక్ష్యాలకు దూరమవుతుండడం ఆందోళన కలిగించే అంశం. ఒకనాడు రైతులకు, కార్మికులకు ఇతర వర్గాలకు కల్పతరువుగా ఉన్న ఈ సహకార రంగం మితిమీరిన రాజకీయ జోక్యంతో క్షీణదశ ప్రారంభమైందని చెప్పొచ్చు. ఎప్పటికప్పుడు సహకార రంగాన్ని మరింత పటిష్టం చేసి అన్నివర్గాలకు ఆ సేవలు విస్తరింపచేస్తామని పాలకులు ఎంతగాచెప్తున్నారో అంతకు రెట్టింపుస్థాయిలో ఆ వ్యవస్థ దిగజారిపోతున్నది. తెలుగురాష్ట్రాల్లోనే కాదుదేశవ్యాప్తంగా కూడా సహకార రంగం పరిస్థితి అంతంత మాత్రంగానేఉంది. తెలుగు రాష్ట్రాల్లో అయితే ఇప్పటికీ కొన్నివేల సహకార సంఘాలు మూతపడ్డాయి. మరికొన్నిఅదే దారిలో పయనిస్తున్నాయి. ఇదేపరిస్థితి కొనసాగితే అసలు సహకార వ్యవస్థ ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందని సహకార ప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా అనేక అర్బన్ బ్యాంకులు కుంభకోణాల్లో ఇరుక్కుపోయి కుప్పకూలిపోయాయి. పట్టణాల్లోని బ్యాంకుల పరిస్థితి అలావుంటే గ్రామాల్లో సహకార రంగంలోని బ్యాంకులు, సొసైటీలు అంతంత మాత్రంగానే గ్రామీణ ప్రధానంగా రైతులకు సేవలు అందిస్తున్నాయి. పాలకులు ఓపక్క ప్రైవేట్ వడ్డీపై కట్టడి చేసి మరొకపక్క సహకార వ్యవస్థ నుంచి రుణాలు పొందే అవకాశాలు లేకుండా చేయడంతో రైతుల పరిస్థితి వర్ణనాతీతంగా మారింది. ఇక కౌలురైతుల గూర్చి పాలకులు ఎన్ని ఉపన్యాసాలు ఇచ్చినా ఆచరణకు వచ్చేసరికి ఏమాత్రం ప్రయోజనకరంగా లేకుండాపోతున్నది. వ్యవసాయాభివృద్ధి బ్యాంకులంటే వాణిజ్యబ్యాంకులు రంగంలోకి దిగినా అవి అంతంత మాత్రంగానే రైతులకు సేవలు అందిస్తున్నాయనే చెప్పొచ్చు. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. జిల్లాలస్థాయిలో బ్యాంకర్ల సమావేశం ఏర్పాటు చేసి లక్ష్యాలు నిర్ణయించి అమలుకు ఆదేశాలు ఇచ్చినా ఉన్నతాధికారుల ఆదేశాలను బ్యాంకర్లు అంతగా పట్టించుకోవడం లేదు. వాస్తవంగా చూస్తే పూర్వీకుల నుంచి గ్రామీణరంగంలో రైతులను, రైతుకూలీలను ఆదుకునేందుకు ఏదోఒక రూపంలో అప్పులు అందించే వ్యవస్థ ఉండేది. ఆ గ్రామంలోని అవసరాలను బట్టి రైతులకు రుణసహాయం అందించేవారు. దిగజారిపోతున్న మానవ విలువలతోపాటు ఆ వ్యవస్థ కూడా కేవలం లాభాపేక్ష ధ్యేయంగా మారి అధిక వడ్డీలు, అపరాధవడ్డీలుఅంటూ అమాయకులను దోపిడీ చేయడం ఆరంభించింది. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని 'నాగు'లంటూ పంట కాలానికి బస్తాకు రెట్టింపు వసూలు చేసే విధానం చోటుచేసుకుంది. ఇది తెలంగాణలో ప్రాంతంలో విపరీతంగా పెరిగిపోయింది. ఈ నాగులు, అపరాధవడ్డీలు చెల్లించలేక ఎన్నో కుటుంబాలు వీధినపడ్డాయి. దీనిని నుంచి వెట్టిచాకిరి ఆవిర్భవించింది. అప్పులివ్వడం, వడ్డీల కింద ఏళ్లతరబడి చాకిరి చేయించుకోవడం ఆనాడు కొందరు భూస్వాములకు అలవాటుగా మారిపోయింది. మొత్తం మీద అప్పులతో సతమతమవుతున్న రైతుల పరిస్థితిని అర్థం చేసుకున్న భారత్‌లోని ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం 1904లో సహకార వ్యవస్థకు శ్రీకారం చుట్టింది. 1911 మార్చి 17న గుంటూరులో జిల్లాస్థాయి సహకార బ్యాంకు ఆవిర్భవించింది. ఆ తర్వాత అయ్య దేవర కాళేశ్వరరావు, భోగరాజు పట్టాభిసీతారామయ్య వంటిపెద్దలు కలిసి విజయవాడ కోఆపరేటివ్ బ్యాంకు స్థాపించారు. అందులో నుంచి విడిపోయిన పట్టాభి సీతారామయ్య భూములను తనఖా పెట్టుకొని దీర్ఘకాల రుణాలు ఇచ్చే భూతనఖా బ్యాంకులను భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా కృష్ణా జిల్లా, గుడ్లవెల్లూరులో 1925 అక్టోబరు31తేదీన శ్రీకారం చుట్టడంతో గ్రామీణరంగంలో రుణవసతులుకల్పించడంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1964లో సహకారచట్టం వచ్చింది. రైతుల కష్టాన్నివడ్డీ, చక్రవడ్డీ రూపంలో దోచుకుంటున్న కొందరు వ్యాపారులకు, పెత్తందారులకు అది కొంతమేరకు ఇబ్బంది కలిగించినా రైతులకు మాత్రం వరప్రసాదంగా పరిణమించింది. గ్రామీణ రంగంలో సహకార పరపతి వ్యవస్థ ప్రవేశంతో ఆ బాధలన్నీ పోయాయని, రైతులు ఎంతో ఆనందించారు. సహకారవ్యవస్థ అంచలంచెలుగా ఎదిగి గ్రామగ్రామానికి విస్తరించింది. తెలంగాణ రాష్ట్రంలోని ములుకనూరు అంకాపూర్ తదితర సొసైటీలు రాష్ట్రంలోనే కాదు దేశంలోనే గుర్తింపు పొందాయి. మన దేశం నుండేకాక ఇతర దేశాల నుంచికూడా ములకనూరు సొసైటీకి అధ్యయనం కోసం విదేశీప్రతినిధులు వచ్చివెళ్లేవారంటే ఆ సొసైటీ ప్రతిష్ట ఏ స్థాయికి ఎగబాకిందో చెప్పకనే చెబుతున్నది. అవేకాదు అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఇటు తెలంగాణలోనూ ఎన్నో సొసైటీలు రైతులకు అపార సేవలు అందించి ఆదర్శంగా నిలిచాయి. కానీ గత రెండు, మూడు దశాబ్దాలుగా సహకార వ్యవస్థ తిరోగమనం వైపు పయనిస్తుందేమోననిపిస్తున్నది. రాజకీయ జోక్యం పెరగడంతోపాటు ఆదాయ, వ్యయాలతో సంబంధం లేకుండా ఇష్టానుసారంగా ఉద్యోగులను నియమించారు. ఇక అవకతవకలకు, అవినీతికి అంతేలేకుండాపోయింది. రైతుల పేరుతో వారికి తెలియకుండానే వారి భూములను తనఖా పెట్టి అప్పులు తీసుకొని భోంచేసిన పెద్దలు ఎందరో ఉన్నారు. సహకారవ్యవస్థ నష్టాల ఊబిలో కూరుకుపోయింది. ఇప్పటికైనా ఎంతో పవిత్ర ఆశయంతో ప్రారంభించిన ఈ వ్యవస్థకు తూట్లుపొడవకుండా అవసరమైన, పటిష్టమైన చర్యలు తీసుకోవాలి.

# ఒబిసిలతో కూడిన మహిళాబిల్లును ఆమోదించాలి!

**ఇక మహిళాబిల్లు అమల్లోకి వస్తే అగ్రకులాలకు చెందిన మహిళలే ఎన్నికవుతారు. పేరు మహిళలైనా పెత్తనం మాత్రం మహిళా సభ్యురాలి భర్త లేదా తండ్రి లేదా సోదరుడు చేస్తారు. ప్రస్తుతం స్థానికసంస్థలలో సర్పంచ్‌లుగా, జిల్లా పరిషత్ ఛైర్మన్లుగా, మున్సిపల్ ఛైర్మన్లుగా మహిళలు ఎన్నిక అవుతున్నప్పటికీ మెజారిటీసందర్భాల్లో స్వతంత్రంగా వ్యవహరిస్తున్న మహిళలు చాలా తక్కువ అనే విషయం అందరికితెలిసిందే. ఈస్థితిలో విశాలమైన ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకొని ఒబిసిలకుకూడా రిజర్వేషన్ ఇస్తూమహిళా బిల్లుఆమోదిస్తే బిజెపిపార్టీ రాజకీయచరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది.**



అన్నవరపు బ్రహ్మయ్య
సీనియర్ జర్నలిస్టు

మహిళా బిల్లు రాజకీయాలు మళ్లీ ప్రారంభమయ్యాయి. ఆధిపత్య కులాలకు చెందిన రాజకీయ పార్టీలు మహిళా బిల్లు పట్ల అత్యంత ఉత్సాహాన్ని చూపుతున్నాయి. రాజ్యాంగ (నూట ఎనిమిదవ సవరణ) బిల్లు 2008 లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలలో మహిళలకు మొత్తం సీట్లలో మూడింట ఒక వంతు రిజర్వ్ చేయాలని నిర్దేశించింది. ఈ ప్రకారం లోక్‌సభ, రాష్ట్రాలలోని శాసనసభలో ఈ మేరకు సీట్లను మహిళా అభ్యర్థులకు కేటాయించాల్సి ఉంటుంది. నిజానికి ఈ బిల్లు కాలపరిమితి దాటిపోయింది. మొదటిసారి ఈ బిల్లును 1996లో పార్లమెంటులో ప్రవేశపెట్టారు. ఆ తర్వాత మరల 2008లో రాజ్యసభలో ప్రవేశపెట్టగా, 2010లో ఆమోదించింది. అయితే దిగువ సభ (లోక్‌సభ)లో బిల్లు ఆమోదించకుండానే సభ కాలపరిమితి ముగిసింది. దాంతో బిల్లు మురిగిపోయింది. ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఈ బిల్లు మరల ప్రవేశపెడతారని వార్తలు వస్తున్నాయి. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు 2019 ఎన్నికల సమయంలో తమ పార్టీ మేనిఫెస్టోలో మహిళా బిల్లు ప్రస్తావించడాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ ప్రయత్నం జరుగుతోంది. మహిళా బిల్లును ఎవరూ పూర్తిగా వ్యతిరేకించడం లేదు. కాకపోతే సమాజంలో మహిళలకు సమానత్వం కావాలని ఏ విధంగా కోరుకుంటున్నారో, బడుగువర్గాల ప్రజలకు కూడా ఆధిపత్య వర్గాలతో సమానంగా అధికారం అందించే విధంగా మహిళా బిల్లులో బడుగు వర్గాల మహిళలకు కూడా రిజర్వేషన్ రూపొందించాలని కోరుతున్నారు. లోక్‌సభ, రాష్ట్రాలలోని శాసనసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే తరహాలోనే రాజ్యసభ, శాసన మండలిలకు కూడా రిజర్వేషన్లు పొడిగించాలని జాయింట్ పార్లమెంటరీ కమిటీ సిఫారసు చేసింది. అంతేకాకుండా 1996 మహిళా రిజర్వేషన్ బిల్లును పరిశీలించిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ నివేదిక ఒబిసిల మహిళలకు కూడా రిజర్వేషన్ కల్పించాలని సిఫార్సు చేసింది. కాని ఈ సిఫార్సులు బిల్లులో పొందుపరచలేదు. రాజకీయ పార్టీలు మాత్రం ముందుగా 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలపాలని, ఆ తర్వాత ఒబిసి మహిళలకు కూడా రిజర్వేషన్ కల్పిస్తామని మోసపూరితంగా చెబుతున్నాయని బహుజనవర్గాలకు చెందిన సభ్యులు వ్యాఖ్యానిస్తున్నారు. రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి వుంటే 33 శాతం మహిళా రిజర్వేషన్‌తోపాటు ఒబిసి మహిళల రిజర్వేషన్ బిల్లు కూడా పెడితేనే మహిళా బిల్లుకు ఆమోదం తెలుపుతామని వారు పట్టుబడుతున్నారు. బడుగుల రాజకీయ హక్కులను, ఒబిసి మహిళల రిజర్వేషన్ బిల్లు పట్టించుకోని కారణంగానే ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టినప్పుడు బడుగు వర్గాలకు చెందిన పార్లమెంటు సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఒబిసి వర్గాలకు చెందిన పార్లమెంటు సభ్యులు కోరేది కూడా మహిళలకే కదా అటువంటప్పుడు వారు కోరుతున్నట్లుగానే ఒబిసి మహిళలకు కూడా రిజర్వేషన్ ఇస్తే ఇబ్బంది ఏముంటుంది? అందువల్ల అధికార బిజెపి ప్రభుత్వం వీరి డిమాండ్ గురించి కూడా ఆలోచించడం మంచిదే. బిల్లులో ప్రస్తావించిన అంశాలకు వస్తే మహిళా బిల్లు అమల్లోకి వస్తే మొత్తం లోక్‌సభ స్థానాలలో 33 శాతం



స్థానాలు మహిళలకు కేటాయించాలి. అదేవిధంగా రాష్ట్రాలలోని శాసనసభలలో కూడా 33 శాతం స్థానాలకు మహిళలకు కేటాయించాలి. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు రిజర్వ్ చేసిన మొత్తం సీట్లలో కూడా మూడింట ఒక వంతు ఆయా వర్గాలకు చెందిన మహిళలకు లోక్‌సభ, శాసనసభలలో రిజర్వ్ చేయాలి. రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతంలోని వివిధ నియోజకవర్గాలకు రొటేషన్ ద్వారా రిజర్వ్‌డ్ సీట్లను కేటాయించవచ్చు. ఈ సవరణ చట్టం ప్రారంభమైన 15 సంవత్సరాల వరకు మహిళలకు సీట్ల రిజర్వేషన్ అమలు చేయాలి. ఆ తర్వాత రిజర్వేషన్ విధానం రద్దు అవుతుంది. అయితే గత అనుభవాల రీత్యా పేరుకి 15 సంవత్సరాలు మాత్రమే అనిచెప్పి ఆచరణకు వచ్చేసరికి రాజకీయ పార్టీలు రిజర్వేషన్ కాలపరిమితిని పెంచుతూనే ఉంటాయి. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అంటే పరోక్షంగా ఆధిపత్య కులాలకు 33 శాతం రిజర్వేషన్ ఇచ్చినట్లే. ఎందుకంటే రాజకీయ పార్టీలు సీట్లు కేటాయించే సమయంలో గెలుపు గుర్రాలు, కులాల కూడికలు, ఆర్థిక, సామాజిక అంశాలు అంటూ మహిళ సీట్లను ఆధిపత్య కులాలవారికే అప్పగిస్తాయి. స్వాతంత్య్రం అనంతరం జరిగిన ఎన్నికల్లో సగటున 10నుంచి 15శాతం మంది మహిళలు పార్లమెంటుకు ఎన్నికవుతూనే ఉన్నారు. 1952వ సంవత్సరంలో తొలి లోక్‌సభలో 20 మహిళా సభ్యులు ఎంపిక కాగా, 2019 సంవత్సరంలో ఆ సంఖ్య 78కి పెరిగింది. అంతేకాకుండా ఎంపికైన మహిళలు మంత్రులు, ముఖ్యమంత్రులుగానే కాకుండా ప్రధాన మంత్రిగా కూడా పనిచేశారు. 75 సంవత్సరాల స్వాతంత్ర భారతదేశంలో మహిళల కంటే అత్యంత వెనుకబడి ఉండటమే కాకుండా కనీసం ఒక్కసారికూడా పార్లమెంటు, అసెంబ్లీలో ప్రవేశించని బహుజన కులాలు వందలసంఖ్యలో ఉన్నాయి. ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్‌లో 1952 పార్లమెంటు ఎన్నికల నుంచి 2019 ఎన్నికల వరకు 2నుంచి 4మంది మాత్రమే బిసిలకు చెందినవారు ఎన్నికవుతున్నారు. ఈ వెనుకబాటుతనం గురించిప్రధాన రాజకీయ పార్టీలకు తెలిసినప్పటికీ మహిళలకు కేటా యించే 33 శాతంలో ఒబిసి మహిళలకు కూడా రిజర్వేషన్ కల్పించాలన్న డిమాండ్‌పై మౌనంగా ఉండటాన్ని బట్టి ఆయా పార్టీలు బడుగు వర్గాల పట్ల వివక్షత చూపుతున్నాయని స్పష్టమ వుతుంది. మహిళా రిజర్వేషన్ బిల్లు పట్ల బడుగుల నుంచే కాకుండా ఇతర మేధావివర్గాల నుంచి కూడా భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. రిజర్వేషన్ విధానం వల్ల మహిళల అభివృద్ధి 33 శాతానికి చేసినట్లవుతుంది. ఇప్పటికే మహిళా రిజర్వేషన్లు అమలవుతున్న పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఫిలిప్పీన్స్, దక్షిణాఫ్రికా వంటి దేశాల అనుభవాలు ఇదే అంశాన్ని తెలియచేస్తున్నాయి. రాజకీయపార్టీలు మహిళలను వారికి కేటాయించిన స్థానా లకే పరిమితం చేస్తాయి. దాంతో మహిళలకు ఓపెన్‌గా పోటీచేసే తత్వం తగ్గిపోతుంది. చట్టసభలలో రిజర్వేషన్ ఏర్పాటు చేయడంకంటే రాజకీయపార్టీలే సీట్లు కేటాయించే సమయంలో రిజర్వేషన్లు పాటించాలనే సూచనను కొంతమందిఎన్నికల నిపుణులు అభిప్రా యపడుతున్నారు. చట్టసభలలో ప్రస్తుతం ఉన్న స్థానాలలో రిజర్వేషన్ కల్పించడం కంటే మహిళలకు ప్రత్యేకంగా ద్వంద్వ నియోజక వర్గాలు ఏర్పాటుచేస్తే బాగుంటుందని మరికొంత మందిఅభిప్రాయ పడుతున్నారు. ప్రస్తుతం ప్రతిపాదిస్తున్న మహిళా బిల్లులో మహిళలకు కేటాయించే నియోజకవర్గాలను ఎప్పటికప్పుడు రొటేషన్ పద్ధతిలో మార్పు చేయాలని ఉంది. ఈ నిబంధనవల్ల ఒకసారి ఎంపికైన ప్రతినిధి వచ్చే ఎన్నికల్లో అదే నియోజకవర్గం నుంచి పోటీ చేసే అవకాశం లేనందున ఎన్నికైన ప్రతినిధి నియోజకవర్గం అభివృద్ధిపట్ల లేదా ప్రజల అవసరాల పట్ల శ్రద్ధచూపించడంలో శ్రద్ధలేకుండాపోతుంది. ఇక మహిళాబిల్లు అమల్లోకి వస్తే అగ్రకులాలకు చెందిన మహిళలే ఎన్నికవుతారు. పేరు మహిళలైనా పెత్తనంమాత్రం మహిళా సభ్యురాలి భర్త లేదా తండ్రి లేదా సోదరుడు చేస్తారు. ప్రస్తుతం స్థానికసంస్థలలో సర్పంచ్‌లుగా, జిల్లా పరిషత్ ఛైర్మన్లుగా, మున్సిపల్ ఛైర్మన్లుగా మహిళలు ఎన్నిక అవుతున్నప్పటికీ మెజారిటీసందర్భాల్లో స్వతంత్రంగా వ్యవ హరిస్తున్న మహిళలు చాలా తక్కువ అనే విషయం అందరికితెలిసిందే. ఈస్థితిలో విశాలమైన ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకొని ఒబిసిలకుకూడా రిజర్వేషన్ ఇస్తూమహిళా బిల్లుఆమోదిస్తే బిజెపిపార్టీ రాజకీయచరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. ●

# రాజకీయాల్లో యువత రాణించేనా?

డా.పోలం సైదులు

తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగుల సాధకబాధకాల గురించి వర్ణించాలంటే రాస్తే రామాయణమంతా చెబితే మహాభారతమంతా ఉంటుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ప్రత్యేకంగా ఒక విషయాన్ని ప్రస్తావించాలనుకుంటే ప్రత్యేకత తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థులు, నిరుద్యోగుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉన్నప్పటికీ అలా సాధించిన చిరకాలస్వప్నంలో పాల్గొన్నందుకు వారిజీవితం సార్థకమైందని భావించాలి. ఎందుకంటే ఇప్పుడు కాకపోయినా భవిష్యత్తు తరాలకు ఎప్పుడో ఒకప్పుడు మేలు జరుగుతుందన్నమాట వాస్తవం. నాణ్యతాయుతమైన విద్య, ఉద్యోగావకాశాలు వస్తాయని ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థి యువతలో వెయ్యికిపైగా ప్రాణాలర్పించుకున్న ఈ ఎనిమిదేళ్లలో జరిగిన అన్యాయాన్ని మాటల్లో వర్ణించలేం. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో జరుగుతున్న రాజకీయ పరిణామాలను పరిశీలిస్తే ఉద్యమంలో పాల్గొన్న వారికి ఉద్యోగాలు రాని యువత, మేధావివర్గం రాజకీయంలోకి రావలసిన అవశ్యకత ఎంతైనా ఉన్నది. ఎందుకంటే ఉన్నత విద్యావంతులు సమాజంపట్ల అవగాహన, పోరాటతత్వం, రాజకీయపార్టీల పనితీరుపై ఎప్పటికప్పుడు విశ్లేషించే సామర్థ్యం, సామాజిక మాధ్యమాలలో విశిష్టపరిజ్ఞానం ఇవన్నీ తోడైనప్పుడు నిస్వార్థంతో రాజకీయాలలోకి వస్తే ప్రజలు సైతం గుండెలకత్తుకుంటారనడంలో నిజం లేకపోలేదు. ఎన్నికలు రాబోయేముందు అష్టకష్టాలు పడుతూ, అలుపెరుగని పోరాటం చేస్తున్న యువతను ఉద్యోగ నియామకాలంటూ నోటిఫికేషన్ వేసి వారిని మరొకసారి పుస్తకాలపై మరల్చేందుకు ప్రణాళికలు రచిస్తున్నారన్నది తేటతెల్లమవుతుంది. అన్నింటికంటే ముందు గ్రూప్ వన్ ప్రిలిమ్స్‌లో ఒక పోస్టుకు50మంది చొప్పున, 503పోస్టులకుగాను 25,050 మంది అభ్యర్థులను ఎంపికచేసిన విషయం అందరికీ తెలిసిందే. అలాగే జూన్‌లో మెయిన్స్ పరీక్షలు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇదిలాగుంటే తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్‌కమిషన్ నుండి గ్రూపు 2,3,4లలో నోటిఫికేషన్ విడుదలచేసి పోటీపరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులనుపుస్తకాల పురుగుగా తయారు చేసింది. ఇలాగే విభిన్న వర్గాలలో పోలీసు, విద్యా, బ్యాంకింగ్ తదితర రంగాలలో నోటిఫికేషన్ జారీచేసి చదువుకున్న యువతను తాజా రాజకీయపరిస్థితుల గురించి ఆలోచించకుండా చేస్తుందనడంలో నిజంలేకపోలేదు. రాజకీయాలలో నెగ్గాలంటే డబ్బుయే ప్రాధాన్యత వహిస్తుందని అనుకుంటారు. కానీ కొంతవరకు ఉపయోగపడినా ప్రతిసారి అదేగట్టెకిస్తుందనుకుంటే పొరపాటే. ఎందుకంటే రాజకీయ నాయకులకంటే ఎక్కువ డబ్బులున్న వ్యాపారవేత్తలెందరో ఉన్నారు. అలానే వారు రాజకీయరంగాలలో రాణించగలుగుతున్నారా? కానీ డబ్బులేకున్నా ప్రజాశ్రేయస్సుకు అహర్నిశలు పాటుపడినవారు రాజకీయాలలో రాణించినట్లు చరిత్ర చెబుతుంది. నేటి వర్తమాన సమాజంలో రాజకీయాలు చెడిపోయాయని ప్రజాస్వామ్యానికి ముప్పువాటిల్లుతుందని అత్యున్నత విద్యనభ్యసించిన మేధావి వర్గం, కవులు, కళాకారులు రచయితల ప్రసంగాలలో, రచనలలో తరచుగా వినిపిస్తున్నాయి. అవే రాజకీయాలను ప్రక్షాళనగావించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ యావత్తు ప్రజానీకానికి అండగా నిలవాల్సిన అవశ్యకత ఉన్నదని గ్రహించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ప్రస్తుతం రాజకీయాలు కేవలం ఓటుబ్యాంకుపై ఆధారపడి పథకాలతో పాలనగావిస్తూ పదవులను కాపాడుకుంటూ అడుగులు వేస్తున్నారన్నది అందరికి తెలిసిన విషయమే. ఎవరోవస్తారు, ఏదో చేస్తారని అనుకోవడం ముప్పే అవుతుంది. సామాజిక మాధ్యమాలవిజృంభణ క్రమంలో భారతరాజ్యాంగం కల్పించిన మానవ హక్కులు, అవకాశాల గురించి మేధావివర్గం ఎప్పటికప్పుడు విశ్లేషణాత్మక సమాచారాన్ని అందిస్తూనే ఉంటారు. వాటిని మననం చేసుకొని ఎవ్వరికివారు, నాయకత్వం వహిస్తూ ప్రజాసమస్యలపైస్పందిస్తూ, క్షేమం, సంక్షేమం, అభివృద్ధి, సేవాతత్వంతో సేవలు అందించడానికి యువత ముందుకొచ్చి నాయకత్వం వహిస్తూ మేధావి వర్గానికి ఆసరాగా కొనసాగుతూ ముందుకు సాగాలి. ●

గతాన్ని సమీక్షించుకొనని వాడు, వర్తమానాన్ని ఆలోచించని వాడు, భవిష్యత్తుపై ఆశ లేనివాడు మనిషిగా మనలేడు.



పెంట్రో

మహాత్ములు మరణిస్తూ కాలమనే ఇసుకపై వారి పాదముద్రలను విడిచిపెడతారు.



లాంగ్‌ఫెలో

# ప్రజావాక్కు



### కొత్త పంచాయతీలకు గూడు కరవు

పాలనాసౌలభ్యం క్షేత్రస్థాయిలో గ్రామాల అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో 500 జనాభా ఉన్న తండాలు, గిరిజన ఆవాసాలను తెలంగాణ ప్రభుత్వం 2018లో కొత్త పంచాయతీలుగా ఏర్పాటు చేసింది. పంచాయతీల పునర్విభజనలో భాగంగా అన్ని జిల్లాల్లో పంచాయతీలుండగా వానికి గూడు లేదు. ఇందులో పంచాయతీలను కొత్తగా ఏర్పాటు చేసింది. కొత్తగా ఏర్పాటు చేసిన పంచాయతీలకు దేనికి పక్కా భవనం లేకపోవడంతో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోనే సర్పంచులకు మరోసీటుకేటాయించి పరిపాలన సాగిస్తున్నారు. ఇలా అంగన్‌వాడీ సెంటర్‌లు, పాఠశాలల్లోనే పంచాయతీ నిర్వహించడంతో విద్యార్థులు ఇబ్బందులుపడుతున్నారు. ఇప్పటికీ అయినా కొత్త పంచాయతీలకు శాశ్వత భవనాలు నిర్మించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### భవిష్యత్తు అంధకారమే!

రాష్ట్రాభివృద్ధి, తలసరి ఆదాయం గణనీయంగా పెరిగాయని పాలకులు చేస్తున్న వాదనలో నిజం లేదు. వివిధ కారణాలతో పరిశ్రమలు మూతబడుతున్నాయి. కొత్తగా పరిశ్రమలు రావడం లేదు. పల్లెలు, పట్టణాల నుంచి ఉపాధి కోసం ప్రజలు గతంలో ఎన్నడూలేని విధంగా ఇతరరాష్ట్రాలకు భారీగా తరలి వెళుతున్నారు. ద్విచక్ర వాహన కొనుగోళ్ల దేశవ్యాప్తంగా పెరుగుతుంటే అందుకు భిన్నంగా మన రాష్ట్రంలో తగ్గిపోతున్నాయి. కనీసం పెట్టిన పెట్టుబడులు రాక రైతులు రుణాల ఊబిలో కూరుకుపోతున్నారు. మరోవైపు పెరిగిన ధరలతో మధ్యతరగతి ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఇది నిజం. పాలకులు కల్లబొల్లి కబుర్లు చెప్పడం తగదు.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### పరిశోధనకు విద్యార్థులు దూరం

ఉన్నతవిద్య చదివే విద్యార్థుల సంఖ్య యేటా పెరుగుతున్నా వివిధ రంగాల్లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ-పిహెచ్‌డి కోర్సుల్లో చేరే విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుతుండడం ఆందోళన కలిగిస్తుంది. ఇటీవల కేంద్ర విద్యాశాఖ విడుదల చేసిన అఖిల భారతస్థాయిలో ఉన్నతవిద్యపై సర్వే నివేదిక ఈ విషయాన్ని తేటతెల్లం చేస్తుంది. పిహెచ్‌డి చేసిన వారికి సరైన ఉద్యోగావకాశాలు లేనందువల్ల ఈ కోర్సుల్లో చేరికలు తగ్గుతున్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు. ఈ విషయంలో యువతకు దిశానిర్దేశం చేసి భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు నిపుణులు కృషిచేయాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### టర్కీ-సిరియా దేశాల విషాదం

తీవ్ర భూకంపాల ధాటికి టర్కీ, సిరియా దేశాలు కకావికలం కావడం బాధాకరం. రెండు దేశాల్లో ఒకే రోజులో వచ్చిన రెండు భూకంపాలకు దాదాపు ఐదువేల మంది మృతిచెందడం, వేలాదిభవనాలు, కట్టడాలు కూలిపోవడంజరిగింది. ఈ శతాబ్దంలోనే తీవ్ర కంపనాలు కలిగిన ఈ ప్రకృతి వైపరీత్యం ఆయా దేశాలకు కలిగించిన నష్టం, కష్టం వర్ణించలేనివి. ఇప్పటికీ క్షతగాత్రుల్నిరక్షించే కార్యక్రమాలు తీవ్రమైనచలి, మంచు కారణంగా ఉధృతంగా సాగలేకపోతున్నాయి. నిరాశ్రయులైన వారు, మౌలిక సదుపాయాలు దెబ్బతిన్న కారణంగా ఏ రక్షణకూ నోచుకోలేని వారు వేలాదిమందిగా ప్రతికూల వాతావరణంలో ఎదురీదుతున్నారు. మరోవైపు తిండి, నీరు అలభ్యత, వ్యాధుల విజృంభణ లాంటి ప్రమాదాలపొంచి ఉన్నాయి. ఈ విషాదం నుండి టర్కీ, సిరియా గుణపాఠాలు నేర్చుకోవాలి. అక్కడ రాగల ప్రమాదాలకు అనుగుణంగా, నష్టనివారణ ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### వృద్ధులకు మెరుగైన ఆసరా కల్పించాలి

ఐక్యరాజ్యసమితి ఇటీవల విడుదల చేసిన ఒక అధ్యయన నివేదిక ప్రకారం వృద్ధులకు సామాజిక రక్షణపరంగా మనదేశం 92వ స్థానంలో ఉండడం నిజంగా సిగ్గుచేటు. జీవితపు చరమాంకంలో చుట్టుముట్టే అనారోగ్యసమస్యలు, కన్నవారి నిరాదరణవంటివి వారి జీవన స్థితిగతులను దుర్భరం చేస్తున్నాయి. సొంతంగా పనులు చేసుకోలేని నిస్సహాయస్థితిలో వారు ఇతరులపై ఆధారపడడం తద్వారా వారి చీత్కారాలకు గురవడం బాధాకరం. ఇకగ్రామీణవృద్ధుల జీవితాలుగాలిలో దీపం చందాన తయారయ్యాయి. వృద్ధులకు నిత్యావసరాలుతీరేందుకు ప్రభుత్వ కార్యాలయాలు, బస్, రైల్వే, ఇతర చోట్ల ఉచిత ప్రయాణం, ఉచిత అంబులెన్స్, వైద్యసౌకర్యాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమలు చేయాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### విశ్వసనీయత ఎక్కడ?


అధికారంలోకి వచ్చి దాదాపు నాలుగు సంవత్సరాలు కావస్తున్నా కడప ఉక్కు కర్మాగారం నిర్మాణం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. తాజాగా గత డిసెంబర్ మాసంలో ముఖ్యమంత్రి జనవరి మాసంలో నిర్మాణం పనులు మొదలవుతాయని చెప్పారు. అయినా ఆ దిశగా అడుగు ముందుకు పడలేదు. పరిశ్రమలు రావు, ఉన్న పరిశ్రమలు పలు కారణాలతో మూతపడుతున్నాయి. ఉపాధి అవకాశాలు లేక నిరాశ, నిస్పృహలకు లోనవుతున్నారు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

# ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్న ఫోన్లు!

మోటే చిరంజీవి

ఇటీవలికాలంలో ప్రపంచంలో మొబైల్ ఫోన్లు బాగా వృద్ధి చెందాయి. ప్రజలంతా మొబైల్ ద్వారా సంప్రదింపులు జరుపుకుంటున్నారు. వేర్వేరు చోట్ల నివాసం ఉండే ప్రజలు, కేవలం మొబైల్ ఫోన్ ద్వారా సంభాషించుకోవడానికి బాగా అలవాటుపడ్డారు. మొబైల్ ఫోన్లు వ్యక్తుల జీవితాలపై ఎక్కువ ప్రభావం చూపుతాయని అర్థం అవుతుంది. అయితే మొబైల్ వలన ప్రజలకు లాభాలు ఉన్నట్టే, నష్టాలు కూడా ఉంటాయి. సుదూర ప్రాంతాలలో నివసించే స్నేహితులతో, బంధువులతో వెనువెంటనే సంభాషణలు చేయవచ్చును. వీడియో కాలింగ్ ద్వారా కూడా ఒకరినొకరు చూసుకుంటూ సంభాషించుకోవచ్చు. ఈ విధంగా స్మార్ట్‌ఫోన్ ప్రజల మధ్య కమ్యూనికేషన్‌కు బాగా ఉపయోగపడుతుంది. వ్యాపారస్తులకు కూడా స్మార్ట్‌ఫోన్ చాలా ఉపయోగం, ఇంటర్నెట్ ద్వారా అనేక విషయాలను స్మార్ట్‌ఫోన్ ద్వారా తెలుసుకోవచ్చును. పాటలు వినవచ్చును. వీడియోలు చూడవచ్చును. వివిధ అప్లికేషన్స్ ద్వారా కొన్ని కంప్యూటర్‌లో చేయగలిగే పనులు కూడా స్మార్ట్‌ఫోన్ ద్వారా చేసుకోవచ్చును. మొబైల్స్ మన జీవితంలో భాగమైపోతున్నాయి. స్మార్ట్‌ఫోన్ ప్రయోజనకారిగా ఉంటూ మనకు నష్టం కూడా చేస్తుంది. ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్ నుండి వచ్చే రేడియేషన్ వ్యక్తి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని వైద్యులు సూచిస్తారు. ఇంకా పిల్లలకు స్మార్ట్‌ఫోన్ అలవాటుగా మారుతూ, వారిని భౌతిక ఆటలకు దూరం చేయడంలో ప్రభావం చూపుతుంది. అంతేకాదు కొందరికి వ్యసనంగా మారుతుంది. కొందరు ఆటలు ఆడుతూ స్మార్ట్‌ఫోన్‌తోనే ఎక్కువగా కాలం గడిపేస్తూ ఉంటారు. కొందరు ఏదో వీడియోలు చూస్తూ ఫోన్‌తోనే సన్నిహితంగా ఉంటారు. ఏదో ఒక అంశం వ్యక్తిని ఆకర్షిస్తూ, అతనిని, అతని భౌతిక సమాజం నుండి దూరం చేయడంలో ఫోన్ కీలకపాత్ర పోషిస్తుంది. స్మార్ట్‌ఫోన్ వాడకం పెరిగాకా కుటుంబ జీవనంలో కూడా వ్యత్యాసాలు వస్తున్నాయని అంటున్నారు. ఉపయోగించుకుంటే స్మార్ట్‌ఫోన్ ద్వారా అనేక విద్యా విషయాలు తెలుసుకోవచ్చును. అలాగే అనవసర విషయాలవైపు కూడా ఆకర్షితులయ్యే అవకాశం స్మార్ట్‌ఫోన్ వలన అధికంగా ఉంటుంది. ఇంకా స్మార్ట్ మోసాలు కూడా పెరుగుతూ డబ్బులు పోగొట్టుకునేవారు కూడా వార్తా సమాచారంలో కనబడుతూ ఉంటారు. స్మార్ట్‌ఫోన్ చేతిలో ఉందంటే గేమ్‌లు ఆడుతూ సమయాన్ని, ధనాన్ని వృధా చేస్తున్నారు. కొందరైతే ఫోన్‌లో పబ్జీ లాంటి గేమ్‌లు ఆడి తమ ప్రాణాలను సైతం పోగొట్టుకున్నారు. మరికొందరు అయితే ఆస్తి పాస్తులను కూడా పోగొట్టుకున్నారు. ఫోన్ చేతిలో ఉందికదా అని లోన్‌యాప్ ద్వారా అప్పులు తీసుకొని సరైన సమయంలో చెల్లిం చలేక వారు పెట్టే ఇబ్బందులు భరించలేక ఆత్మహత్యలు కూడా చేసుకున్నారు. ఏదైనా ఒక వస్తువుని ఎంతవరకు అవసరమో అంతవరకు మాత్రమే ఉపయోగిస్తే ఆ వస్తువు అతనికి ఉపకారిగా మారుతుంది. అదే వస్తువుతో ఎక్కువసేపు గడిపితే ఆ వస్తువు అతనికి లాభం కన్నా నష్టం ఎక్కువ చేస్తుంది. ఈ విధంగా ఆలోచన చేసినప్పుడు స్మార్ట్‌ఫోన్ ముందుగా నష్టపరిచేది వ్యక్తిని ఒంటరిని చేయడమే. అప్పట్లో



పిల్లలు అన్నం తినడానికి పేచి పెడుతుంటే, చందమామను చూపిస్తూ, వారికి కథలు చెబుతూ అన్నం తినిపించేవారు. కానీ ఈ స్మార్ట్‌ఫోన్ కాలంలో ఉన్న అమ్మలు పిల్లలకు స్మార్ట్‌ఫోనులో చందమామ లేకపోతే, పిల్లల వీడియోలు పెడుతూ అన్నం తినిపించడం జరుగుతుంది. దీనివలన రేడియేషన్ కలిగిన ఫోన్ చిన్ననాటి నుండే పిల్లలతో మమేకం అవుతుంది. రేడియేషన్ ఎంత హానికరమో వైద్యులు చెబుతూనే ఉంటారు. కానీ కొందరు చేసే ఈ పనుల వలన పిల్లలకు చిన్ననాటి నుండే ఫోన్ అంటే ఆసక్తి పెరుగుతుంది. చదువుకునే వయస్సులో టీచర్ ద్వారా చెప్పబడే పాఠాలు వినడం వలన విద్యార్థికి ఊహాశక్తి పెరుగుతుంది. కానీ ఫోన్ ద్వారా తెలుసుకోవడం వలన ప్రయోజనం కన్నా ఫోన్‌పై ఆధారపడడానికి అలవాటు పడే అవకాశం ఎక్కువగా ఉంటుంది.. మొబైల్ ఫోన్‌లు రేడియో ఫ్రీక్వెన్సీ రేడియేషన్ను విడుదల చేస్తాయి. ఇది వాటిని కవరేజీని అందించే సెల్ టవర్‌లకు కలుపుతుంది. స్మార్ట్‌ఫోన్‌లు విడుదల చేసే సిగ్నల్స్‌ను ఎలక్ట్రోమాగ్నెటిక్ రేడియేషన్ లేదా ఈఎంఎఫ్ అంటారు. ఈ విద్యుదయస్కాంత వికిరణం ఇతర రకాల రేడియేషన్‌లను కవర్ చేస్తుంది. అవి మొబైల్ ఫోన్‌లను ఉపయోగించినప్పుడు ఉప ఉత్పత్తులుగా విడుదలయ్యే వేడి, మైక్రోవేవ్‌లు వంటివి. మన మొబైల్ ఫోన్‌లను మన చెవులకు దగ్గరగా ఉంచినప్పుడు రేడియో తరంగాలు నేరుగా మన మెదడులోకి ప్రవేశిస్తాయి. ఇది మన మొత్తం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. డబ్ల్యుహెచ్‌ఒ ప్రకారం మొబైల్ ఫోన్ వినియోగానికి, కేన్సర్ ప్రమాదానికి మధ్య బలమైన సంబంధం ఉంది. పిల్లలు వారి శరీరాలు ఇంకా అభివృద్ధి చెందుతున్నందున మొబైల్ ఫోన్‌ల చెడు ప్రభావం చూపుతుంది. అంతేకాకుండా మొబైల్ ఫోన్‌లను తమ చేతుల్లో, జేబుల్లో లేదా బ్యాగ్‌లలో తీసుకెళ్లడం వల్ల ఈఎంఎఫ్‌కు ఎక్కువ బహిర్గతం అవుతుంది. పిల్లలు నిద్రపోతున్నప్పుడు వారి ఫోన్‌లను వారి తలలకు దగ్గరగా ఉంచడంవలన ఈ బహిర్గతం కొనసాగుతుంది. మొబైల్ ఫోన్‌ను ఉపయోగించడం వల్ల కలిగే ప్రధాన ప్రయోజనం ఏమిటంటే అవి కమ్యూనికేషన్ మోడ్‌ను సులభతరం చేయడం, చౌకగాలభించడం, తక్కువధరకు అందుబాటులో ఉండడం. 95శాతం మంది ప్రజలు కమ్యూనికేషన్ కోసం మొబైల్‌ఫోన్లు వాడుతున్నారు. టెలికాం పరిశ్రమల్లో ఇది ఒక విప్లవం. మొబైల్ ద్వారా వాయిస్ కాల్స్, వీడియోకాల్స్, టెక్స్ట్ మెసేజ్‌లు, రికార్డు చేసిన కాల్స్‌లు, మరెన్నో వాటితో తోటి వ్యక్తిని సంప్రదించడానికి సదుపాయాన్ని కల్పిస్తుంది. ఈ స్మార్ట్‌ఫోన్ల వాడకంలో నేటి యువత ప్రపంచంతో చాలా ముందుగానే నిమగ్నమై ఉన్నారు. వారు తమ ఆరోగ్యాన్ని, సంపదను రెండింటినీ పణంగా పెడుతున్నారు. మొబైల్ వాడకం ఎక్కువైనప్పటి నుంచి కుటుంబంలోని పిల్లలు, పెద్దలు అందరూ ఒంటరిగా ఉండేందుకు ఇష్టపడుతున్నారు. తమ వర్చువల్ కనెక్టివిటీకి అంతరాయం కలగకూడదని వారు కోరుకుంటున్నారు. వర్చువల్ పరివర్తన కుటుంబంలోని ప్రతి సభ్యుడిని ఏకాంతంగా ఉంచుతుంది. ముఖ్యంగా యువకులు ఇంటర్నెట్‌ను అధికంగా ఉపయోగించడంలో ముందున్నారు. వారు ఆహారం, నీరు లేకుండా జీవించగలరు. కానీ ఇంటర్నెట్ లేకుండా జీవించలేరు. అందుకే అవసరానికి మించి మొబైల్‌ను వాడకూడదు. మంచికోసం మాత్రమే మొబైల్‌ను వాడాలి. తప్పు చెడును ప్రోత్సహించేవిధంగా మొబైల్ వాడకూడదు. ఆ దిశగా తల్లి దండ్రులు కానీ ఉపాధ్యాయులు కానీ ప్రయత్నం చేయాలి. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆర్వోబి, ఆర్‌యుబి పనులు ప్రారంభించండి

**-కేంద్ర మంత్రి నితిష్ గడ్కరీతో గుంటూరు ఎంపి గల్లా జయదేవ్ భేటీ**

**గుంటూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి:**

గుంటూరు, నరసరావుపేట పార్లమెంటరీ నియోజకవర్గంలో రైల్వే ఆర్వోబి, ఆర్‌యుబి పనులను ప్రారంభించాలని కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిష్ గడ్కరీని గుంటూరు ఎంపి గల్లాజయదేవ్ కోరారు. బుధవారం కేంద్రంమంత్రితో ఎంపి భేటీ అయ్యారు. ఈసందర్భంగా ఎంపి గల్లా జయదేవ్ కేంద్ర మంత్రితో మాట్లాడుతూ, ' మీరు గత ఏడాది ఫిబ్రవరిలో ఎపి సందర్శించినపుడు ఆర్వోబి, ఆర్‌యుబి లకు సంబంధించి చేసిన ప్రకటనలను ఇతర ప్రకటనలతో పాటు మీరు దయచేసి గుర్తు చేసుకుని, ఎల్‌సి నెంబర్‌లు ఇప్పటికే మంత్రిత్వశాఖ (స్పెషల్ సిఆర్ఐఎఫ్) ద్వారా ఎస్ఐ ఆంధ్రప్రదేశ్‌లోని 38 ఆర్వోబిలు, ఆర్‌యుబిల మొదటి దశ జాబితాలో వరుసగా నెంబర్ 25, 26 పిస్ నెం 40, నరసరావుపేట నియోజకవర్గంలో సత్తెనపల్లి –మాచిపాడు, 2, ఎల్‌సి నెం. 49ఎ-గుంటూరు పార్లమెంటరీ నియోజకవర్గంలో గుంటూరు-నల్లపాడు ను దృష్టిలోఉంచుకొని , గుంటూరు పార్లమెంటరీ నియోజకవర్గం మరియు ట్రాఫిక్‌ను సులభతరం చేయటంలో దోహదపడే పైన పేర్కొన్న ఎల్‌సి వద్ద ఆర్వోబి, ఆర్‌యుబి నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.. అంతేకాకుండా మంజూరు చేయటానికి మంత్రిత్వ శాఖలోని సంబంధిత అధికారులను ఆదేశించాలని నితిన్ గడ్కరికి విజ్ఞప్తి చేశారు.



## నేడు అవగాహన...లో ఆహారపంటల్లో కృత్రిమ జన్యుమార్పిడి అవసరమా?

### అంశంపై చర్చా కార్యక్రమం

**గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :**

ప్రజారోగ్యాన్ని,పర్యావరణాన్ని కాపాడగల ఆహారం మనకు అందాలని అందరు ఆశిస్తున్నారని,అయితే ప్రస్తుతం అది అందని అంశంగా మారుతూవస్తుందని అవగాహన సంస్థ ప్రకటనను_ంది.ప్రజాశాస్త్రవేత్తలు,

రైతుసంఘాలు దేశరక్షిత ఆహార వార్షోత్సవాలు ఫిబ్రవరి 9నుండి 15వ తేదీ వరకు ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో గుంటూరులో ఆహార పంటల్లో కృత్రిమ జన్యుమార్పిడి అవసరమా? అన్న అంశంపై చర్చను అవగాహన సంస్థ,జనవిజ్ఞాన వేదిక సంస్థలు నిర్వహిస్తున్నాయి.సామాజిక బాధ్యతతో అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

అమరావతి వార్త



# ఉగాది నాటికి పెండింగ్ ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేయాలి

**గుంటూరు, ఫిబ్రవరి 8, ప్రభావార్త ప్రతినిధి:** జిల్లాలో పేదలందరికీ ఇళ్ల పథకం లేఅవుట్లలో ఉగాది నాటికి నిర్దేశించిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయ్యేలా సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు.. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై సబ్‌కలెక్టర్, ఆర్డీవో, మునిసిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎమ్డీవోలు , హౌసింగ్ , పంచాయతీరాజ్, విద్యాశాఖాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పేదలందరికీ ఇల్ల పథకం లేఅవుట్లలో ప్రతివారం నిర్దేశించిన లక్ష్యాల మేరకు స్టేజ్ కన్వర్షన్లు పూర్తిచేయాల్నారు.. ఇళ్ళ నిర్మాణాలను వేగవంతం చేసేందుకు లబ్దిదారులకు అవగాఆహన కల్పించటం కోసం సచివాలయాల్లోని ఉగ్యోగులందరికీ బాధ్యతలు అప్పగించి నిరంతరం పర్యవేక్షించంఆలన్నారు. ఇళ్ల నిర్మాణాలకు క్షేత్రస్థాయిలో ఉత్పన్నమయ్యే సమస్యలను తక్షణమే పరిష్కరింరాలన్నారు ఈమేరకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఓటర్ల దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు.. జిల్లాలోని ఉద్యోగులందరూ ముఖ ఆధారిత హాజరు నమోదు చేసుకుని ప్రతిరోజు హాజరు వేసేలా సంబంధిత శాఖల జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నిర్దేశించిన లక్ష్యల మేరకు వ్యవసాయ శాఖ అధికారులతోపాటు తహశల్దార్లు ఈక్రాప్ బుకింగ్‌ను సూపర్‌చెక్ చేసుకోవాలన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో ఉన్న ఎరువుల నిల్వలపై గ్రామస్థాయిలో విస్తృతంగాప్రచారం కల్పించాలన్నారు. ఫిష్ ఆంధ్రాకు సంబంధించి గ్రామాల్లో స్టాల్స్ ఏర్పాటుచేసుకుని లబ్దిదారులకు అవసరమైన స్థలాలు ఎమ్డీఒలు, తహశీల్దార్లు శనివారం నాటికి అందించాలన్నారు.. గ్రామ, వార్డు సచివాయాల ద్వారా స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమానికి నిరుద్యోగ యువతను వెంటనే రిజిస్టేషన్ ప్రారంభించాలని ఆదేశించారు.. ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగి విద్యార్థలకు టాబ్‌లను నూరుశాతం పంపిణీ చసి వినియోగంలోకి తీసుకువచ్చేలా విద్యాశాఖాధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్వో కే.చంద్రశేఖరవు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం వెంకట శివరామిరెడ్డి, జడ్పీ సిఇఒ మోహన్‌రావు,హౌసింగ్ పీడీ సాయినాథకుమార్, డిపిఒ శేశనన రెడ్డి , సిపిఓ శేషశ్రీ, పంచాయతీ రాజ్ ఎస్ఇ బ్రహ్మయ్య, డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ హనుమంతరావు, రబీ పంట ఈ క్రాప్ బుకింగ్ ఈకేవైసి వెంటనే పూర్తిచేయాలన్నారు. ఐసిడిఎస్ పీడీ మనోరంజని తదితరులు పాల్గొన్నారు.





# విద్యా, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న వైకాపా

**తెనాలి, ఫిబ్రవరి 8, ప్రభాత వార్త :** విద్యా, వైద్య రంగాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని అందులో భాగంగా వైద్య, ఆరోగ్య శాఖలో వేలాది పోస్టులు భర్తీ చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. కొత్తపేటలో నూతనంగా నిర్మించిన డాక్టర్ వైఎస్ఆర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను జిలబుధవారర్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్, సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలసి ప్రారంభించారు. అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఆధునిక వైద్య పరికరాలను, మందులను, బెడ్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో 49 అర్బన్ హెల్త్ సెంటర్లలో 32నూతన భవనాలను నిర్మిస్తున్నట్లు, 17 పాత భవనాల పునరుద్దరణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. 32 కొత్త భవనాలకు గాను 26పూర్తి చేసుకొని ప్రారంభోత్సవాలు చేయడం జరిగిందన్నారు. మిగిలిన 6 భవనాల నిర్మాణ పనులను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేసి ప్రారంభోత్సవానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కో యూపీహెచ్సీ భవన నిర్మాణాలకు ప్రభుత్వం రూ.80లక్షలు కేటాయిస్తున్నదని, మరో రూ.20లక్షలు అత్యాధునిక వైద్య పరికరాలకు అందిస్తున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగంలో ఊహించని విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చిందని, ప్రాదమిక సబ్ సెంటర్ నుండి జీజీహెచ్ వరకు వేలాది మంది డాక్టర్లు, నర్సులు, ఫార్మసిస్టులు, టెక్నీషియన్స్, ఇతర సిబ్బంది నియామకాలు అత్యంత పారదర్శకంగా చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలకు వైద్యం అందించడంలో ఏ విధమైన అలసత్వం ఉండకూడదనే ఉద్దేశ్యంతో అన్ని రకాల వసతులు కల్పించి వైద్య ఆరోగ్య శాఖలో ఖాళీలను భర్తీ చేయడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 104సేవలు అందిస్తుండడంతో పాటు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ల ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఇందు వల్ల జిల్లాలోని వైద్యశాలల్లో రద్దీ పెరగకుండా ఉండేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఆరు పడకల యూపీహెచ్సీలో ఏడు మంది సిబ్బందిని నియమించడం జరిగిందని, ఆసుపత్రిలోని ల్యాబ్‌లో 64 వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడం జరుగుతుందని తెలిపారు. 175 రకాల మందులు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. యూపీహెచ్సీ ద్వారా అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా సేవలు అందించాలని కోరుకుంటున్నానన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సదుపాయాలు అందించేందుకు ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ విధానాన్ని ప్రభుత్వం తీసుకువచ్చిందని, ప్రస్తుతం ట్రయల్ రన్ జరుగుతున్నదని, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలియజేశారు. శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నిరుపేదలందరికి ఉచిత వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, పీహెచ్‌సీలు, యూపీహెచ్‌సీలను ఏర్పాటు చేస్తున్నారన్నారు. తెనాలి పాత గవర్నమెంట్ ఆసుపత్రి ఆవరణలో రూ.కోటి 10లక్షల వ్యయంతో నిర్మించిన డాక్టర్ వైఎస్ఆర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. తెనాలిలో ఐదు యూపీహెచ్‌సీల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేయడం జరిగిందని, గత మాసంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సుల్తానాబాద్‌లో యూపీహెచ్‌సీ ప్రారంభించడం జరిగిందని, నేడు మరొకటి ప్రారంభించడం జరిగిందన్నారు. మిగిలిన మూడు యూపీహెచ్‌సీల నిర్మాణాలు పూర్తి చేసి ఈ మాసాంతానికి ప్రారంభించడానికి సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. గత మూడున్నర సంవత్సరాల కాలంలో ప్రజల ఆరోగ్యం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. తెనాలిలో 330పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఉందని, ఈ ప్రాంత ప్రజలకే కాకుండా అనేక నియోజకవర్గాల ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తున్నదని పేర్కొన్నారు. ఆసుపత్రిలో ఆక్సిజన్ ప్లాంట్లు ఏర్పాటు చేసి కరోనా సమయంలో చికిత్స అందించడం జరిగిందన్నారు. కరోనా సమయంలో ఆరోగ్యశ్రీ ద్వారా కరోనాకు వైద్య చికిత్సలను అందించడం జరిగిందని, డాక్టర్లు, సిబ్బంది కరోనా పాజిటివ్ వ్యక్తులకు మెరుగ్గా వైద్య చికిత్స అందించడం జరిగిందని కొనియాడారు. ఆరోగ్యశ్రీ ద్వారా3,200వరకు రోగాలకు చికిత్సలు అందించనున్నట్లు తెలిపారు. ఆరు పడకలతో నేడు ప్రారంభించిన యూపీహెచ్‌సీలో 64 రోగ నిర్ధానణ పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. 175రకాల మందులు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. కొల్లిపర మండలంలో 30 పడకల ఆసుపత్రిని రూ.8కోట్ల వ్యయంతో నిర్మించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్ పేద ప్రజల ఆరోగ్యం కోసం వేల కోట్లు ఖర్చు పెడుతున్నారన్నారు. నాడు నేడు ద్వారా ఆసుపత్రులలో మౌళిక వసతులు కల్పించి అభివృద్ధి చేస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటికే డాక్టర్ వచ్చి వైద్య చేసే విధంగా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను ప్రవేశ పెట్టనున్నారన్నారు. సంక్షేమ ఫలాలు అందించడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని ఆశీర్వదించాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అనంతరం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో అందించే వైద్య సేవలపై రూపొందించిన క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్, సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మలు ఆవిష్కరించారు. అనంతరం కార్యక్రమానికి వచ్చిన దివ్యాంగురాలుకు వీల్‌చైర్‌ను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ హనుమంతరావు, తెనాలి మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్, వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, కమీషనర్ ఎం.జస్వంతరావు, తహశీల్దార్ కె.రవిబాబు, డిప్యూటీ డియంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఇ.అన్నపూర్ణ, డీపీఎంఓ డా.సిహెచ్ రత్నమన్మోహర్, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్ బీబీజాన్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# అమరావతి నుంచే 'వందే భారత్' రైళ్లను ప్రారంభించాలి

**-పార్లమెంట్‌లో గుంటూరు ఎంపి గల్లా జయదేవ్ కేంద్రానికి అభ్యర్థన**

**గుంటూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నుంచే వందేభారత్ రైళ్లను నడపాలని గుంటూరు ఎంపి గల్లా జయదేవ్ పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. బుధవారం పార్లమెంట్ సమావేశాల్లో ఎంపి గల్లా జయదేవ్ ఈ విషయాన్ని ప్రస్తావించారు. లోక్‌సభలో 377 నిబంధన కింద కేంద్రం దృష్టికి తీసుకొచ్చిన ఎంపి గల్లా జయదేవ్ మాట్లాడారు.. ఎపి రాజధాని అమరావతి నుంచి హైదరాబాద్‌తో సహ ఇతర నగరాలకు రైళ్లను నడపాలని కోరారు. విభజన చట్టంలోనే పేర్కొన్నారని అన్నారు. అమరావతి నుంచి వైజాగ్, తిరుపతి, బెంగళూరు, చెన్నై నగరాలకు వందేభారత్ రైళ్లను నడపాలని పార్లమెంట్‌లో విజ్ఞప్తి చేశారు. ఎపి రాజధాని అమరావతి నుంచే ఇతర ప్రాంతాలకు అనుసంధానం పెంచాలని కోరారు. అత్యంత వేగవంతమైన రైలు వందే భారత్‌ను ప్రవేశపెట్టినందుకు భారతీయ రైల్వే మంత్రికి అభినందనలు అని పేర్కొన్నారు. ఇటీవల సికింద్రాబాద్ –విశాఖపట్నం మధ్య వందేభారత్ ప్రవేశపెట్టినందుకు ధన్యవాదాలని పేర్కొన్నారు. ఆత్మ నిర్భర్‌లో భాగంగా మూడేళ్లలో ప్రవేశపెట్టనున్న 400 వందేభారత్ రైళ్లను ప్రభుత్వం తయారు చేయనున్నట్టు ప్రకటించారు.. మందేభారత్ భారత దేశ సామర్థ్యానికి చిహ్నం అన్నారు స్వదేశీయంగా హైస్పీడ్ రైళ్లను అభివృద్ధి చేయటంతో కేంద్ర పనితీరును, సమర్థతను స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని ఎపి కొత్త రాజధాని నుంచి హైదరాబాద్ మరియు ఇతర ముఖ్యమైన నగరాలకు వేగవంతమైన రైలు కనెక్టివిటీని ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.. విజయవాడ, విశాఖపట్నంలోని మెట్రో రైలు పరిస్థితి ఎలా ఉందో స్పష్టత లేదన్నారు.. అయితే అమరావతి నుంచి విశాఖపట్నం , హైదరాబాద్, చెన్నై, తిరుపతి ప్రాంతాలకు వీలైనంత త్వరగా వందేభారత్ రైళ్లను ప్రవేశపెట్టాలని రైల్వేశాఖ మంత్రికి విజ్ఞప్తి చేస్తున్నట్టు ఎంపి గల్లా పేర్కొన్నారు.

# జెమిని ప్యూరిట్‌తో దక్షిణ భారతంలో కార్గిల్


**విజయవాడ, జనవరి 8, ప్రభాతవార్త :**

దక్షిణ భారతదేశంలో తమ వంటనూనెల పోర్ట్‌ఫోలియో విస్తరించాలనే తమ నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ "జెమినీ ప్యూరిట్" పేరుతో విజయవాడ, తెలంగాణ రాష్ట్ర రాజదాని హైదరాబాద్‌లలో బుధవారం విడుదల చేసినట్లు "కార్గిల్" ఫుడ్ ఇన్‌గ్రేడియంట్స్ దక్షిణాసియా, కన్స్యూమర్ బిజినెస్ లీడర్ అవినాష్ త్రిపాఠీ తెలిపారు. బందరురోడ్డులోని ఒక ప్రముఖ హోటల్లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జెమినీ బ్రాండ్ 40వ వార్షికోత్సవ సందర్భంగా 12 సన్‌ఫ్లవర్ ఆయిల్ బ్రాండ్లు పరిశీలన అనంతరం ప్రభుత్వం గుర్తించి ర్యాంక్ కేటాయించిందన్నారు. ఇటీవల కన్స్యూమర్ వాయిస్ అధ్యయనంలో భారతదేశంలో 12 సన్‌ఫ్లవర్ ఆయిల్ బ్రాండ్లను 20 నాణ్యతా ప్రమాణాలతో ఎఫ్ఎస్ఎస్ఏఐ (ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా) అగ్‌మార్క్, లీగల్ మెథడాలజీ నిబంధనలకు అనుగుణంగా పరిశీలించడం జరిగిందని, లక్షలాది దక్షిణ భారతదేశంలో గృహాలకు చేరువ అయ్యామని తెలిపారు.

# నేడు రేపు 2023 ఎడ్యుకేషన్ ఎక్స్‌పో

**విజయవాడ, జనవరి 8, ప్రభాతవార్త :**

బెంగుళూరుకు చెందిన "రియో" మరియు "క్యూజర్" టెక్నాలజీస్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 9, 10 తేదీల్లో ఎడ్యుకేషన్ ఎక్స్‌పో 2023 నిర్వహిస్తున్నట్లు సంస్థల మేనేజింగ్ డైరెక్టర్లు వినయ్ రమేష్, సతీష్‌లు తెలిపారు. బుధవారం వేదిక కళ్యాణ మండపంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతస్థాయిలో స్థిరపడాలంటే కాలానుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి ఉన్నత ప్రమాణాలతో నాణ్యమైన విద్యను అందించే సంస్థల ఎంపిక చాలా కీలకమన్నారు. ప్రముఖ విద్యా సంస్థలను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా విద్యార్థులు, వారి అభిరుచులకు అనుగుణంగా కోర్సు ప్రకారం విద్యాసంస్థను ఎంపిక చేసుకునే వెసులుబాటు కలుగుతుందన్నారు. ఈ ఎడ్యుకేషన్ ఎక్స్‌పోలో బెంగుళూరుకు చెందిన ప్రఖ్యాత విద్యాసంస్థలైన ఎంఎస్ రామయ్య, నిట్టి మీనాక్షి'లతో పాటు 30పైగా విద్యా సంస్థలు పాల్గొంటాయన్నారు.



# కోట్లాది ప్రేక్షకుల మదిలో చెరగని ముద్రవేసిన వాణీజయరామ్

**గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** కోట్లాది ప్రేక్షకుల మదిలో చెరగని ముద్రవేసిన గాయానీ వాణీజయరామ్ ఇకలేరనే వార్త శ్రోతలను సంగీత ప్రియులను శోకసంద్రంలో ముంచిందని అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు.అవగాహన సంస్థ కార్యాలయంలో ప్రముఖ బహు భాషానేపద్య గాయని వాణీజయరామ్ సంస్మరణ కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో ప్రముఖ సినీరంగ విశ్లేషకులు పాణీరావు మాట్లాడుతూ వేలపాటలు పాడిన సుస్వరం కోట్లాది అభిమానులను సంపాదించుకున్న అద్భుత గాత్రం,లెక్కలేనన్ని కృతులు,జతులు,భక్తిగీతాలను తన సుమధుర కంఠంతో అలాపించిన దక్షిణాది మీరా మృతి చెందడం విచారకరమన్నారు.గాయకుడు డి.టి.సాయిబాబు మాట్లాడుతూ పదాలకు ఉన్నతస్థితి కల్పించి అరుదైన బాణిలో ఎన్నోపాటలను ప్రపంచానికి కానుకగా సమర్పించి గానకోకిలగా జీవించిన వాణీజయరామ్ పాటలు మనలో కలకాలం నిలిచి ఉంటాయన్నారు.గాయకుడు డి.టి.సాయిబాబు మాట్లాడుతూ పదాలకు ఉన్నతస్థితి కలి ్పంచి అరుదైన బాణిలో ఎన్నోపాటలను ప్రపంచానికి కానుకగా సమరి ్పంచి గానకోకిలగా జీవించిన వాణీజయరామ్ పాటు మనలో కలకాలం నిలిచి ఉంటాయన్నారు.తొలుత వాణిజయరామ్ చిత్రపటానికి నివాళులర్పించారు.గాయకులు రాజశేఖర్,శివరామయ్య,మధుసూదనావు లు నివాళులరి ్పంచారు.

# కాలే మస్తాన్‌వలి దర్గాలో జెసి పూజలు

**గుంటూరు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి:**

గుంటూరు ఎత్తురోడ్ సెంటర్‌లోని శ్రీ హజరత్ కాలే మస్తాన్‌షా దర్గా 131వ ఉరుసు ఉత్సవాలు సందర్భంగా బుధవారం జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి మస్తాన్ బాబా దర్గాను సందర్శించారు..



బాబా దివ్య సమాధికి ఛాదర్ సమర్పించి , ప్రత్యే ప్రార్థనలోలన పాల్గొన్నారు..

గుంటూరులో కుల, మతాలకు అతీతంగా మత సామరస్యానికి ప్రతీకగా జరుగుతున్న కాలే మస్తాన్‌బాబా ఉరుసు ఉత్సవాల్లో ప్రజలందరూ పాల్గొనాలని జెసి అన్నారు, కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు, గుంటూరు రెవెన్యూ డివిజన్ అధికారి ప్రభాకర్‌రెడ్డి, దర్గా ధర్మకర్త రావి రామ్మోహనరావు పాల్గొన్నారు.

# చింతలపూడి ఎత్తిపోతల పథకం నిలిచిపోయినట్టేనా

**- వేలాది ఎకరాలకు నీరు అందించే పథకంపై నిర్లక్ష్యం**

**చాట్రాయి,ఫిబ్రవరి8,ప్రభాతవార్త**

చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు నిలిచిపోయినట్లేననే అనుమానం ప్రతినోటా వినపడుతోంది. సుమారు ఆరు సంవత్సరాల క్రితం పనులు ప్రారంభం కాగా ఇప్పటికీ ఒక కొలిక్కి రాలేదు.గత తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని పనులు ప్రారంభించినా రైతుల భూములకు కొంతమేరే నష్టపరిహారం ఇవ్వటంతో ముందుగు సాగలేదనే చెప్పాలి. అయితే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మిగిలిన వారికి కూడా నష్టపరిహారం చెల్లించినప్పటికీ పనులు ప్రారంభంపై ఎటువంటి శ్రద్ధ చూపటం లేదనే చెప్పాలి.అప్పట్లో జలవనరులశాఖామంత్రిగా ఉన్న దేవినేని ఉమామహేశ్వరరావు 2019 జనవరిలోనే ప్రారంభిస్తామని అనేక మార్లు సభల్లో కూడా చెప్పారు.ఈ విషయాన్ని పలుమార్లు పత్రికలలో కూడా రాసుకోండి అంటూ బల్లగుద్ది మరీ చెప్పేవారు. ఆయన చెప్పినంత హడావుడి పనుల్లో కాని నష్టపరిహారం చెల్లింపులో కాని జరగలేదు. అయితే వైస్సార్ కాంగ్రెస పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఈ పథకం మీద అసలు దృష్టిపెట్టిన దాఖలాలే లేకుండా పోయాయి. దీనితో చింతలపూడి ఎత్తిపోతల పథకం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందాన మిగిలిపోయింది.ఇటీవల చాట్రాయికి వచ్చిన ఏలూరు ఎం.పి. కోటగిరి శ్రీధర్‌ను ఎత్తిపోతల పథకం పనులపై ప్రభాతవార్త ప్రశ్నించగా నాబార్డు నుండి నిధులు మంజూరు అయ్యాయని విడుదల కాగానే పనులు ప్రారంభం జరుగుతుందని చెప్పారు.చింతలపూడి ఎత్తిపోతల పథకం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నప్పటికీ పాలకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవటమే కాని దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టలేదని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. మెట్టప్రాంత అభివృద్ధి కోసం ఈ పథకాన్ని రూపొందించినా ఒక్క అడుగు కూడా ముందుకు వేయకపోవటంపై రైతులు దుయ్యపడుతున్నారు. ఈ పథకం అమలులోకి వస్తే యాభైవేల బీడు భూములు కూడా సాగులోకి వచ్చే అవకాశాలు ఉన్నట్లు అప్పట్లో అధికారులు కూడా తెలియచేశారు.ఈ పథకానికి ఈ ప్రభుత్వం నిధులు కేటాయింపు చేయకపోవటంతో కాంట్రాక్టరు కూడా సామాగ్రి కొన్నింటిని వదిలి వెనుతిరిగి వెళ్లిపోయారు. దీనితో ఈ పథకం వినియోగంలోకి వస్తుందా లేదా అనే అనుమానాలు ప్రతి రైతు నోటా వినపడుతున్నాయి. ఈ పథకం పూర్తి అయి అందుబాటులోకి వస్తే మెట్టప్రాంత రైతులు సాగునీరు కోసం ఎదురు చూడకుండా పుష్కలంగా నీరు అందే అవకాశం ఉంది. కావున పాలకులు దీనిపై ప్రత్యేక దృష్టి రైతులకు న్యాయం చేసేందుకు కృషి చేయాలని మెట్ట ప్రాంత రైతులు ఆకాంక్ష తీర్చాలని పలువురు కోరుతున్నారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపోందించడానికే బెట్టగాన్ 2023

**బాపట్లరూరల్,ఫిబ్రవరి8,ప్రభాతవార్త :** విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను పెంపోందించడానికే బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో బెట్టగాన్ 2023 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బాపట్ల ఎడ్యుకేషన్‌సొసైటీ అధ్యక్షులు ముప్పనేని శ్రీనివాసరావు తెలిపారు.స్థానిక



బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం బెట్టగాన్ 2023 పోస్టర్‌ను అవిష్కరించారు.ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో అత్మవిశ్వాసాన్ని పెంపోందించి అభ్యుదయ పథంలో ముందుకు సాగటం కోసమేన్నారు.అత్యుత్తమ సాంకేతిక విద్యాకేంద్రంగా ఉన్న బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఎంతో ప్రతిష్టాత్మకంగా మార్చి 3,4 తేదిలలో బెట్టగాన్ 2023 ను నిర్వహిస్తున్నామన్నారు. సొసైటీ సెక్రటరీ మానం నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడే ఇటువంటి విలక్షణ కార్యక్రమాలు నిర్వహించటంలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ఎప్పుడూ ముందుంటుందన్నారు.ప్రోగ్రాం కన్వీనర్ డి.నిరంజన్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో నిర్వహించే టెక్నికల్,కల్చరల్ ,లిటరరీస్పోర్ట్స్ ,ఈవెంట్స్‌కు సంబంధించిన వివిధ పోటీలను నిర్వహించి మార్చి 4వ తేదిన విజేతలకు జ్ఞాపికలను,సర్టిఫికెట్‌లను,రూ.3లక్షలకు పైగా బహుమతులను అందిచటం జరుగుతుందన్నారు.కళాశాల ప్రిన్సిపల్ నజీర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీ తత్వాన్నిపెంపోందించి వారు ఎన్నుకున్న రంగాలలో రాణించడానికి అవగాహనశక్తి పెంచుకోవడానికి ఒక చక్కటి వేదిక బెట్టగాన్ 2023 నిలుస్తుందన్నారు.ఈ అవకాశాన్నిజాతీయస్థాయిలో ఉన్న వివిధ కళాశాల సాంకేతిక విద్యార్థులు తప్పని సరిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు రామె న్నరావు,గెల్లి దిలీప్‌కుమార్,జాయింట్‌సెక్రటరీ కొమ్మినేని హరిపద్మప్రసాద్,కోశాధికారి తాళ్లూరి రామకృష్ణ,వివిధ విభాగాల అధిపతులు,అధ్యాపక బృందం,కళాశాల విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## చేనేతలను విస్మరించిన వైకాపా ప్రభుత్వం

**- మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్**

**పొన్నూరు, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో చేనేత రంగానికి, చేనేత వర్గానికి తీరని నష్టం జరిగిందని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక వీవర్స్ కాలనీలో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైకాపా ప్రభుత్వం ప్రచారానికే పరిమితమైందన్నారు. చేనేత వర్గం తీవ్రంగా నష్టపోయిందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన పథకాలు మెజార్టీ ప్రజలకు అందడం లేదన్నారు. మాజీ రాజ్యసభ సభ్యులు, భారత చేనేత ముద్దుబిడ్డ స్వర్గీయ ప్రగడ కోటయ్య వున్న ప్రాంతం పొన్నూరు అని చెప్పారు. ఈ



ప్రాంతంలో చేనేత కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఈ మూడున్నర సంవత్సరాలలో ఇక్కడ వున్న చేనేత సొసైటీకి అందవలసిన సొమ్ము సబ్సిడీ రూపంలో గాని, ఇతర పథకాల ద్వారా కానీ రూ.50లక్షలకు పైగా సొమ్ము ఈ సొసైటీకి రావాల్సి వున్నా ఇంత వరకు అందించకపోవడం శోచనీయమన్నారు. చేనేత కార్మికులకు డబ్బులు ఇస్తున్నామన్న జగన్ ప్రభుత్వం 93మంది సొసైటీలో సభ్యులు అయి ఉంటే వారిలో కేవలం నలుగురికి మాత్రమే చేనేత పథకం ఫలాలు అందుతున్నాయన్నారు. టిడిపి హాయాంలో చేనేత కార్మికులకు, కళ్ళు గీత కార్మికులకు 50సంవత్సరాలు దాటితే పెన్షన్ ఇస్తే నేటి వైకాపా ప్రభుత్వం ఆ పథకాన్ని మార్చి వేసిందన్నారు. 19వ వార్డులో గత టిడిపి హాయాంలో రూ.30లక్షలు నూతన స్కూల్ భవన నిర్మాణానికి నిధులు కేటాయించి టెండర్లు ఖరారు చేసినా ఈ ప్రభుత్వ హాయాంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పఠాన్ అహ్మద్‌ఖాన్, బండ్లమూడి బాబూరావు, ఫిరోజ్‌ఖాన్, బాజి సాహెబ్, చలమశెట్టి సీతారామయ్య, చెన్నుపాటి భాస్కర్, ఆరె వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి కృషి చేసిన ఘనత బాలప్రసాద్‌దే

**- ఎండోమెంట్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు**

**పొన్నూరు, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త:** దేవాలయాల అభివృద్ధికి, అందులో పనిచేస్తున్న సిబ్బంది సంక్షేమానికి విశేషమైన కృషి చేసిన ఘనత స్వర్గీయ విశ్రాంత కార్యనిర్వహణాధికారి కె.వి.బాలప్రసాద్‌కు దక్కేతుందని ఎండోమెంట్ స్టేట్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్‌స అసోసియేషన్ అధ్యక్షుడు నరసింహబాబు అన్నారు. స్థానిక వియస్సార్ కళ్యాణ మండపంలో బుధవారం జరిగిన బాలప్రసాద్ సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. పూర్వపు గుంటూరు జిల్లా కోటప్పకొండ దేవాలయ అభివృద్ధిలో, కొండ మీదకు ఏర్పాటు చేసిన ఘాట్ రోడ్డులో బాల ప్రసాద్ ముద్ర కనిపిస్తుందన్నారు. బాలప్రసాద్ మంచి తెలివితేటలు కలిగిన వ్యక్తి, దేవాదాయశాఖలో పనిచేస్తున్న



కమిషనర్ స్థాయి వారికి కూడా తెలియనన్ని జీవోలు, వాటి అమలు విధానం మొత్తం బాలప్రసాద్‌కు కరతామలకం అన్నారు. వ్యవసాయ సలహా మండలి మాజీ డైరెక్టర్ వడ్రాణం ప్రసాదరావు మాట్లాడుతూ సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయం, శ్రీ సహస్రలింగేశ్వరస్వామి దేవాలయాల అభివృద్ధికి బాలప్రసాద్ ఎంతో కృషి చేశారన్నారు. బాల ప్రసాద్ యొక్క తెలివితేటలు, ఆయన వ్రాసే డ్రాఫ్టింగ్ తదితర అంశాలను పరిశీలించి నాటి కేంద్ర మంత్రి దగ్గుబాటి పురంధరేశ్వరి పిఏగా నియమించుకోవడం జరిగిందన్నారు. ఎన్జీవో అసోసియేషన్ సభ్యులకు ఇంటి నివేశన స్థలాలు ఇప్పించడంలో కూడా బాలప్రసాద్ తనదైన శైలిలో వ్యవహారాన్ని నడిపిన పాలనా దక్షులని కొనియాడారు. ఎంపిపి భవనం పద్మలీల మాట్లాడుతూ బాలప్రసాద్ మంచికి ప్రతిరూపమన్నారు. ఏదైనా పనిమీద బాలప్రసాద్ వద్దకు వెళితే ముందుకు వెనుకా ఆలోచించకుండా ఆ పని అయ్యే వరకు విశ్రమించేవారు కాదన్నారు. మంచి వ్యక్తిని పొన్నూరు ప్రాంత ప్రజలు కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. బ్రాహ్మణ మహాసభ అధ్యక్షుడు పివిఎస్ఎస్‌వి ప్రసాద్ మాట్లాడుతూ బ్రాహ్మణ మహాసభ అభివృద్ధికి, శంకరమఠం అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందించారన్నారు. పేద బ్రాహ్మణుల అభివృద్ధికి తన వంతుగా సహాయాన్ని అందించేవారన్నారు. బాలప్రసాద్ మృతి బ్రాహ్మణ మహాసభకు తీరని లోటన్నారు. తొలుత బాలప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బాలప్రసాద్ కుటుంబ సభ్యులు, బాలప్రసాద్ తనయుడు కె.బాబు, రాష్ట్ర బ్రాహ్మణ సంఘం జనరల్ సెక్రటరీ కోనూరు సతీష్‌శర్మ, మాజీ మునిసిపల్ వైస్ ఛైర్మన్ ఆకుల శివయ్య, సహస్రలింగేశ్వరస్వామి దేవస్థానం ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ తుల్లిమిల్లి శ్రీనివాసరావు, దేగల శ్రీరామమూర్తి, గోపిశెట్టి భాస్కరరావు, కట్టెంపూడి సుబ్బారావు, యరసాని శ్రీనివాసరావు, అల్లం సాంబశివరావు, పోకల ప్రసాదరావు, తుమ్మల ఆనంద్‌బాబు, తుమ్మల గోపి, వెంకటరత్నం,కొయ్యలమూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవ ఆహ్వానపత్రికల ఆవిష్కరణ

**మంగళగిరి, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త :** నగరంలో వేంచేసియున్న శ్రీగంగా భ్రమరాంబ సమేత శ్రీమల్లేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలను ఎమ్మెల్యే ఆర్కే,ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు,ఆప్కో ఛైర్మన్ గంజి చిరంజీవితో కలసి ఆవిష్కరించారు.బుధవారం శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి చెందిన పెదకోనేరులో జరగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించేందుకు విచ్చేసిన ఎమ్మెల్యే ఆర్కేను,ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు,ఆర్కో ఛైర్మన్ చిరంజీవిలను దేవస్థానం ప్రతినిధులు కలసి శ్రీగంగా బ్రమరాంబ సమేత శ్రీమల్లేశ్వరస్వామి వార్ల బ్రహ్మోత్సవ ఆహ్వానపత్రికలను ఆవిష్కరింపచేశార.ఈనెల 10 నుండి 19వ తేది వరకు స్వామివారి బ్రహ్మోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈనెల 10వ తేదిన ఉదయం 8గంటలకు స్వామివార్లను,అమ్మవార్లను పెండ్లికుమార్డు,పెండ్లి కుమార్తెగా చేయడం జరుగుతుందని,అదేరోజు రాత్రి 7గంటలకు గ్రామోత్సవం,11న సాయంత్రం 6గంటలకు అంకురారోహణ,దేవతాహ్వానం, అదేరోజు రాత్రి 8గంటలకు ధ్వజారోహణ,గ్రామోత్సవం,12న రాత్రి 78గంటలకు శేష వాహనంపై స్వామివారి ఊరేగింపు,13న రాత్రి 7గంటలకు వ్యాఘ్ర వాహన ఊరేగింపు,14న రాత్రి 7గంటలకు భృంగి వాహన ఊరేగింపు,15న రాత్రి 7గంటలకు రుద్రాక్ష వాహనం ఊరేగింపు,16న రాత్రి గజవాహన ఊరేగింపు,17న రాత్రి పొగడ వృక్ష వాహనం ఊరేగింపు,18న రాత్రి 8గంటలకు స్వామివారి ఎదురుకోల ఉత్సవం,అదేరోజు రాత్రి 12గంటలకు స్వామివారి కళ్యాణ మహోత్సవం జరుగుతుందని తెలిపారు.19న ఉదయం 8గంటలకు నందివాహనంపై ఊరేగింపు,మధ్యాహ్నం 12గంటలకు బ్రాహ్మణ సమారాధన,సాయంత్రం 4గంటలకు స్వామివారి దివ్యరథోత్సవం జరుగుతుందని తెలిపారు.20న ఉదయం 9గంటలకు స్వామివారి వసంతోత్సవం,అదేరోజు రాత్రి ధ్వజావరోహణ ఉద్వాసన కేళీగుర్రం గ్రామోత్సవం,21న రాత్రి 7గంటలకు పుష్పయాగ ఉత్సవం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో దేవస్థాన ఈవో రామకోటిరెడ్డి,పట్టణ పార్టీ కన్వీనర్ మునగాల మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## టూరిజం అభివృద్ధి చెందితే సమీప ప్రాంతంలో వారి జీవనోపాధి మెరుగుపడుతుంది

**-టూరిజం అభివృద్ధి చెందాలంటే యాత్రికుల రక్షణ పరమైనచ చర్యలు పటిష్టంగా ఉండాలి**

**బాపట్ల,ఫిబ్రవరి8,ప్రభాతవార్త :** టూరిజం అభివృద్ధి చెందితే సమీపప్రాంతాలోని వారి జీవనోపాధి మెరుగుపడుతుందని మాజి డిప్యూటీ స్పీకర్,శాసన సభ్యులు కోనా రఘుపతి అన్నారు.మండల పరిదిలోని సూర్యలంక బీచ్‌లో యాత్రికుల భద్రత కు ఏర్పాటు చేయనున్న వాచ్ టవర్ నిర్మాణానికి బుధవారం ఎస్పీ,కోనాలు శంఖుస్థాపన కార్య క్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న శాసన సభ్యులు కోనా రఘుపతి మాట్లాడుతూ సూర్యలంక బీచ్‌కు వచ్చే యాత్రికుల భద్రత పరమైన రక్షణ చర్యలు పెంపోందించడానికి వాచ్ టవర్స్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.బాపట్ల పరిదిలోని సూర్యలంక బీచ్‌లో యాత్రికులకు రక్షణ ప్రమాణాలు పెంచడానికి ఎస్పీ ప్రతిపాదనను తెల్పిన వెంటనే అమలు చేయడానికి సుముఖత చూపడం జరిగిందన్నారు. వాచ్ టవర్‌ను నిర్మించేందుకు బిల్డర్స్ అసోసియేషన్ నుంచి గుండ్రెడ్డి శివ,బాపట్ల రైస్ మిల్లర్స్ అసోసియేషన్,గోల్డెన్ సాండ్స్ రిసార్ట్స్ వారు ముందుకు రావడం జరిగిందన్నారు.గతంలో ఉన్న వాచ్ టవర్ శిధిలావస్థకు చేరుకుందని,సూర్యలంక ప్రాంతం హైదరాబాద్‌కు చేరువలో ఉండటంతో అనేకమంది యాత్రికులు వస్తుంటారని నిర్మించబోయే వాచ్ టవర్స్‌ను వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా నిర్మిస్తామని దీని ద్వారా టూరిజం అభివృద్ధి చెందుతుందన్నారు. సమీపప్రాంతంలో వారి జీవనోపాది కూడా మెరుగుపడే అవకాశం ఉంటుందన్నారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ దూర ప్రాంతాలనుంచి ఎక్కువ సంఖ్యలో యాత్రికులు సూర్యలంక బీచ్‌కు వస్తుంటారని ఏదైనా ప్రాంతంలో టూరిజం అభివృద్ధి జరగాలంటే అ ప్రాంతంలో రక్షణ వ్యవస్థ కూడా పటిష్టంగా ఉండాలనే ఉద్దేశ్యంతోనే సూర్యలంక ప్రాంతంలో పోలీసు నిఘా నేత్రాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు పోలీసు వాచ్ టవర్స్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించుకుని స్దానిక శాసన సభ్యునికి తెలియజేయటంజరిగిందన్నారు. వారు సానుకూలంగా స్పందించి 3 వాచ్ టవర్స్ ఏర్పాటు చేయడానికి సముఖత చూపించారన్నారు. దీనిలో భాగంగా వాచ్ టవర్స్ నిర్మాణానికి భూమి పూజ చేయడంజరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్,డిఎస్పీ ఆతిన శ్రీనివాసరావు,జిల్లా ఎస్‌బి ఇన్స్‌పెక్టర్ ఏ.శ్రీనివాస్,రూరల్ సిఐ వేణుగోపాల్‌రెడ్డి,టౌన్ సిఐ కృష్ణయ్య,గుండ్రెడ్డి శివ,బాపట్ల జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ప్రసిడెంట్ బివి రత్నగుప్త,వైసిపి పట్టణ అధ్యక్షులు నరాలశెట్టి ప్రకాషరావు,పోలీసు సిబ్బ ంది,తదితరులు పాల్గొన్నారు.



వాచ్ టవర్స్ నిర్మాణానికి భూమిపూజ నిర్వహిస్తున్న శాసన సభ్యులు కోనా రఘుపతి,జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

## పేదల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప ఆదర్శనీయుడు బిషప్ గడ్డం థామస్

**తెనాలి, ఫిబవరి 8, ప్రభాత వార్త :** ఎంతో మంది పేదలు, అనాధలకు ఆశ్రయం కల్పించి వారి అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప ఆదర్శనీయుడు బిషప్ గడ్డం థామస్ అని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ పేర్కొన్నారు. బిషఫ్ గడ్డం థామస్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా స్థానిక




ఐతానగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దంపతులిద్దరూ పాల్గొని మాటాల్డఆరు. సమాజంలో పేదలు పట్ల థామస్ చూపిన ఆదరాభిమానాలు మరువలేనివన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర నాయకుడు మాస్ వ్యవస్థాపక అధ్యక్షులు సుద్దపల్లి నాగరాజు, తామస్ కుటుంబ సభ్యులు గడ్డం మేరీ గ్రేస్, జూనియర్ థామస్, తేజస్విని, షారోన్, నతానియల్, జాన్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

## వడ్డీ సాంబశివరావు ఎన్టీఆర్ పురస్కారం

**తెనాలి, ఫిబ్రవరి 8, ప్రభాత వార్త :** కళల కాణాచి తెనాలిలో స్వర్గీయ ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు మూడవందల అరవై ఐదురోజులు కళాకారుల పండుగలా నిర్వహిస్తున్న మాజీ మంత్రి ఆలపాటి కళాభిమానులందరికి అభిమాన పాత్రుడేనని పౌరాణిక నటులు వడ్డీ సాంబశివరావు ఎన్టీఆర్ పురస్కారం ఊరుకున్న క్రమంలో తమ స్పందనగా



పేర్కొన్నారు. శకపురుషుని శత జయంతి వేడుకల్లో భాగంగా ప్రతి రోజు పెమ్మసాని థియేటర్‌లో బుధవారం కార్తవరాయుని కథ చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. ఇదే క్రమంలో ఎన్టీఆర్ పురస్కారం కమిటీ ఆధ్వర్యంలో పౌరాణిక, నటులు వడ్డీ సాంబశివరావును ఎన్టీఆర్ పురస్కారంతో సత్కరించారు. సత్కార పండుగను టిడిపి నాయకులు మాలేపాటి వెంకట రమణ, యలవర్తి కృష్ణ, శ్రీకాకుళ సురేష్‌బాబు, గుగ్గిలం సుబ్బారావు, నాగం రమేష్‌లు నిర్వహించగా కార్యక్రమంలో పెమ్మసాని పోతురాజు, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, సోమవరపు సాంబశివరావు, దేవరపల్లి భవాని, ఎన్టీఆర్ జగన్, దేవిశెట్టి భాస్కర్, గుమ్మడి ప్రసాద్, కృష్ణకాంత్, మహేష్, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ విద్యా పథకం బిఆర్ అంబేద్కర్ పేరుతోనే కొనసాగించాలి

**తెనాలి, ఫిబ్రవరి 8, ప్రభాత వార్త :**

బాబాసాహెబ్ అంబేద్కర్ పేరిట తమ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన విదేశీ విద్యా పథకాన్ని తూట్లు పొడిచిన ముఖ్యమంత్రి జగన్ తాజాగా తన పేరుతో విదేశీ విద్య పథకం పేద విద్యార్థులకు సువర్ణ అవకాశమని



చెప్పడం ఈ ప్రభుత్వ నీచ సంస్కృతికి నిదర్శనమని టిడిపి నాయకులు తమ నిరసను ప్రదర్శనగా చాటారు. బుధవారం పార్టీ కార్యాలయం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు టిడిపి నాయకులు ప్రదర్శనగా వెళ్ళి పేద విద్యార్థులకు విదేశీ విద్యా పథకం అంబేద్కర్ విదేశీ విద్యగా కొనసాగించాలని నినాదాలు చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో పార్టీలోని వివిధ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీ ఆశయాలకు అనుగుణంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి


**తెనాలి, ఫిబ్రవరి 8, ప్రభాత వార్త :** ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లా వైఎస్ఆర్‌సిపి సర్పంచుల సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఎన్నికై ముప్పాళ్ళ మనోహర్, ఆవుల సంజీవరెడ్డిలను గుంటూరు లక్ష్మీపురంలోని వైఎస్ఆర్‌సిపి కృష్ణ, గుంటూరు, ప్రకాశం జిల్లాల రీజనల్ ఏరియా కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్



కార్యాలయంలో మర్రి రాజశేఖర్, తాడికొండ నియోజకవర్గ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, సమన్వయ కర్త కత్తెర సురేష్‌కుమార్‌లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ ఆశయాలకు అనుగుణంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం గ్రామాల అభివృద్ధి కోసం అందరూ కష్టపడి పని చేయాలని ఆకాంక్షించారు.

## ఖాజీపేటలో ఇదేమికర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

**తెనాలి, ఫిబ్రవరి 8, ప్రభాత వార్త :** తెనాలి మండలం ఖాజీపేట గ్రామంలో జరిగిన జనజాగృతి యాత్ర, ఇదేమికర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ తదితురులు పాల్గొన్నారు.



## బిసి సేన పట్టణ అధ్యక్షునిగా కుర్నేళ్ళ

**మంగళగిరి, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త :** మంగళగిరి బిసీ సేన కార్యాలయంలో మంగళవారం రాత్రి బిసి సేన కార్యకర్తల సమావేశం జరిగింది.సమావేశానికి బిసి సేన నియోజకవర్గ అధ్యక్షులు కన్వీనర్ సాధు వేణుగోపాల్ అధ్యక్షత



వహించారు.ముఖ్యఅతిధిగా బిసి సేన జిల్లా అధ్యక్షుడు గోలి నాగకుమార్ హాజరయ్యారు.సమావేశంలో బిసీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై నాయకులు ప్రసంగించారు.సమావేశంలో పట్టణ బిసి సేన అధ్యక్షునిగా కుర్నేళ్ళ వెంకట కోటేశ్వరరావు,నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తొడిమెళ్ళ వేణు,ఉపాధ్యక్షులు కుంచాల శ్రీనివాసరావు,యువజన విభాగం ఉపాధ్యక్షులు నక్కా శివదుర్గారావు,సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ తుళ్ళూరు సాయితేజ,జిల్లా ఉపాధ్యక్షులు కుర్నేళ్ళ వెంకటశేఖర్,చినకాకాని కన్వీనర్ గుర్రం శివ సత్యనారాయణ,పట్టణ కమిటీ సభ్యులు సత్తెనపల్లి రాజశేఖర్ నియమితులయ్యారు.వివిధ హోదాల్లో నూతనంగా నియమితులైన వారికి జిల్లా అధ్యక్షులు నాగకుమార్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు.కార్యక్రమంలో ఆంజనేయులు,కుంచాల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలు చేయటంలో ఎన్టీఆర్ యువసేన ముందడుగు

**ఎన్టీఆర్ యువసేన వ్యవస్థాపకుడు భీమవరపు కోటిరెడ్డి**

**కొల్లిపర,పిబ్రవరి 8 ప్రభాతవార్త:** పేదలకు సేవా కార్యక్రమాలు చేయటానికి ఎన్టీఆర్ యువసేన ఎల్లప్పుడూ ముందడుగు వేస్తుందని ఎన్టీఆర్ యువసేన వ్యవస్థాపకుడు భీమవరపు కోటిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రం కొల్లివరలో ఎన్టీఆర్ యువసేన ఆధ్వర్యంలో పేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ చేసారు.ఈ



సందర్భంగా కోటిరెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో పేదలను ఆదుకునేందుకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎన్టీఆర్ యువసేన జిల్లా అధ్యక్షుడు మర్రెడ్డి సుధాకరరెడ్డి,కమిటీ సభ్యులు బత్తుల నీలాంబరం,పిల్లి సత్యానందం,షేక్ మస్తాన్ పాల్గొన్నారు.

## బీజేపీ ప్రభుత్వం ప్రజల సంపదను కార్పోరేటర్లకు దోచిపెడుతుంది..

**సిఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నేతాజీ**

**కొల్లిపర,పిబ్రవరి 8 ప్రభాతవార్త:** కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ప్రజల సంపదను పెట్టుబడుదారులకు..కార్పోరేటర్లకు దోచిపెడుతుందని సిఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నేతాజీ అన్నారు.బుధవారం మండల కేంద్రం కొల్లిపర ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. మండల కార్యదర్శి కోటా చంద్రశేఖర్ అద్యక్షతన జరిగిన




సమావేశంలో నేతాజీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కొరకు నిర్వహిస్తున్న ఏప్రిల్ 5 న జరిగే చలో డిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.ఏపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించటానికి ప్రత్యేక చట్టాన్ని ఏర్పాటు చేయాలన్నారు.సమావేశంలో సిఐటీయు నాయకులు కె.భవాని,టీ.దీప్తి,మల్లోల రమేష్,జిలుగు ముక్కంటి,గోదా ఏసుపాదం,ములకా శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

## చేనేతల జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు కృషి

**-ఆప్కో ఛైర్మన్ గంజి చిరంజీవి**

**మంగళగిరి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :**

ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆశయసాధనకు అనుగుణంగా రాష్ట్రంలోచేనేతల జీవనప్రమాణాలు పెంపొందించేందుకు కృషిచేస్తానని ఆప్కో ఛైర్మన్ గంజి చిరంజీవి స్పష్టంచేశారు.మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని ఎర్రబాలెం వద్ద గల ఆప్కో డిఎంఒ కార్యాలయం,ఆప్కో గోదామును బుధవారం సాయంత్రం ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా గోదాములోని వస్త్ర నిల్వలను పరిశీలించారు.వస్త్రాల నాణ్యతను స్వయంగా పరిశీలించి,ఎళ్ళ తరబడి చీరలు,ఇతర



వస్త్రాలు ఎందుకు నిల్ల ఉన్నాయని అధికారులను ప్రశ్నించారు.విలువైన చేనేత వస్త్రాలను జాగ్రత్తగా భద్రపరచాలని,గోదామును పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.అనంతరం లివరీ గోదామును పరిశీలించి స్టాకు వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం చిరంజీవి విలేకర్లతో మాట్లాడుతూ చేనేత కళాకారులు నేసిన వస్త్రాలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించి,కార్మికులకు నిరంతర ఉపాధి అందించడమే లక్ష్యంగా ఆప్కో ఆవిర్భవించిందన్నారు.సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తన సుదీర్ఘ పాదయాత్రలో చేనేత కార్మికుల జీవన స్థితిగతులను స్వయంగా చూచి చలించిపోయి చేనేతకు పూర్వవైభవం తీసుకురావాలనే తలంపుతో నేత కార్మికుల సంక్షేమానికి పాటుపడుతునా న్నరని చెప్పారు.దేశంలో ఏప్రభుత్వము చేయని విధంగా నవరత్నాల పథకంలో మిగతా వర్గాల కంటే ఎక్కువగా చేనేత కార్మికులకు అత్యధికంగా నేతన్ననేస్తం పేరిట ప్రతి సంవత్సరం రూ.24వేలు చొప్పున ఆర్థికసాయం అందిస్తున్నారని తెలిపారు.సీఎం ఆశయాలకు అనుగుణంగా ఆప్కో ద్వారా చేనేత కార్మికులకు నిరంతర ఉపాధి కల్పించడంతోపాటు వారి జీవన స్థితిగతులను మెరుగుపరిచేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తానన్నారు.ప్రైవేటు వ్యాపారులకు ధీటుగా ఆపో ్క షోరూంలను అభివృద్ధిచేసి,వినియోగదారులకు నాణ్యమైన,మన్నికతో కూడిన వస్త్రాలను అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.ఆధునికతను అందిపుచ్చుకుంటూ మగ్గంపై నూతన డిజైన్లు ఆవిష్కరించే విధంగా చేనేత కార్మికులకు అవగాహన కల్పిస్తామన్నారు.నేత కళాకారులకు నిరంతర ఉపాది కల్పించేందుకు భారతీయ సంస్కృతిలో భాగమైన చేనేత వస్త్రాలను ప్రతిఒక్కరూ ధరించాలని ఛైర్మన్ చిరంజీవి విజ్ఞప్తిచేశారు.కార్యక్రమంలో ఆప్కో డిఎంఒ ఉమాశంకరరావు,లివరీ మార్కెటింగ్ ఆఫీసర్ నాగేశ్వరరావు,గోదాము ఇన్‌చార్జీ దామర్ల వెంకటేశ్వర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టీడీపీతోనే సాధ్యం

**టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బ్రహ్మారెడ్డి**

**మాచర్ల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టీడీపీతోనే సాధ్యమని టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. పట్టణంలోని వడ్డెర కాలనీకి చెందిన సుమారు 43 వైసీపీ కుటుంబాలు బుధవారం ఆ పార్టీని వీడి బండారు పరమేశ్వరరావు ఆధ్వర్యాన టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. వీరిని బ్రహ్మారెడ్డి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే టీడీపీతోనే సాధ్యమన్నారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఎన్నో ఇబ్బందులు పడిన కుటుంబాలు ఇప్పుడు టీడీపీలో చేరుతున్నాయి. వైసీపీ దుర్మార్గపు పాలనను తరిమి వేయాలంటే యువత నడుం బిగించాలన్నారు. పార్టీలో చేరిన వారిలో బత్తుల కోటి, ఉప్పుతోళ్ల చిన్న వెంకటేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, బాబుఖాన్, కొమెర శివ, బండారు నాగేశ్వరరావు, పంగులూరి పుల్లయ్య, అంజయ్య, గుండాల శ్రీను, మధు, నాగేశ్వరరావు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలాభివృద్ధికి కృషి చేయాలి

**మాచర్ల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** అందరూ కలిసికట్టుగా గ్రామాలాభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ బూడిద మంగమ్మ అన్నారు. బుధవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలన్నారు. వసతుల కల్పనకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ మల్లుస్వామి, ఎంపీడీవో కోటేశ్వరరావు, బూడిద శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# నూతన ఎంపిపి అధ్యక్షతన మండల అభివృద్ధిపై సర్వసభ్య సమావేశం

**పిడుగురాళ్ళ,ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** మండల ఎంపిపిగా నూతనంగా ఎన్నికైన శ్రీమతి అల్లు సత్యవతిపిచ్చిరెడ్డి అధ్యక్షతన మండల అభివృద్ధిపై సర్వసభ్య సమావేశం బుధవారం ఏర్పాటు చేసారు.ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిధిగా మండల అభివృద్ధి కమిటి అధ్యక్షులు మూడెళ్ళ వెంకటేష్‌రెడ్డి,హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు మంచి విద్యను అధించాలనే ఉద్దేశ్యంతో జగనన్న విద్యా దీవెన,అమ్మఒడి,నాడు-నేడు కార్యక్రమాలు



ప్రవేశపెట్టిందని,జగనన్న విద్య దీవెన ద్వారా స్కూల్ యూనిఫామ్స్,బుక్స్,షూస్,బ్యాగ్స్ అందించి ప్రతి విద్యార్ధి మంచి చదువులు చదువుకునేలా చర్యలు తీసుకుందన్నారు.అమ్మవడి ద్వారా ప్రతి తల్లికి పదివేల రూపాయలను నేరుగా వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు.నాడు-నేడు కార్యాక్రమం ద్వారా స్కూల్లో తరగతి గదులను ఏర్పాటు చేసి వాటిలో టాయిలెట్స్,స్కూల్ అభివృద్ధిని చేయడం జరిగిందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్ధి ఇంటర్నెషనల్ స్టాండర్డ్‌గా ఉండాలని పథకాన్ని తీసుకురావడం జరిగిందని ఆయన పెర్కోన్నారు.ఈవోపిఆర్‌డి మాట్లాడుతూ పంచాయతీల్లో ఇంటి పనులు వసూళ్ళపై సిబ్బంది దృష్టి పెట్టాలని తద్వారా గ్రామాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచాలని తెలిపారు.ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ మాట్లాడుతూ జలజీవన్ మిషన్ ద్వారా గ్రామాల్లోని మంచినీటిని అందించేలా చర్యలు తీసుకుంటున్నామని వాటికి కావల్సిన స్దలాలను ఏర్పాటు చేయాలని ఎంపిపి అల్లు సత్యవతి పిచ్చిరెడ్డిని ఆయన కోరారు.ఈ కార్యాక్రమంలో శానిటేషన్,విద్య,వైద్య ఇతర అంశాలపై ఎంపిడిఓ జి.కాశయ్య అధికారులకు తెలియజేసారు.సమావేశం అనంతరం నూతనంగా ప్రమాణ స్వీకవారం చేసిన అల్లు సత్యవతిపిచ్చిరెడ్డిని ఎండిఓ,ఎంపిటిసి సభ్యులు,గ్రామ సర్పంచ్‌లు ఘనంగా సన్మానించారు.ఈ కార్యాక్రమంలో వైస్ ఎంపిపి సాతులూరిబాబు,డిప్యూటి తహాశీల్దార్,వెటర్నరీ డాక్టర్,పిహెచ్‌సి డాక్టర్లు,ఎంపిటిసీలు సర్పంచులు,అధికారులు,పంచాయితీ సెక్రటరీలు తదితరులు పాల్గోన్నారు.

# మండల పరిషత్ సమావేశం

**రొంపిచర్ల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** మండలంలో నెలకొన్న సమస్యలపై అధికారులు దృష్టి సారించాలని ఎంపిపి బాలనాగమ్మ సూచించారు. బుధవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపిడిఓ మాధ్యుబాబు సమావేశానికి అధ్యక్షత వహించారు. తహశీల్దార్ అంకారావు, అధికారులు మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో నీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు. పొలం పనులు ముగిసిన తర్వాత ఉపాధిహామీ పథకంలో అర్హులైన వారికి పనులు కల్పించాలన్నారు. రైతులు తమ పొలాలను వెబ్ ల్యాండ్‌లో నమోదు చేయించుకునే విధంగా చూడాలన్నారు. అనంతరం సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న వివిధ కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, విఆర్ఓలు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

# బిజెపి సమావేశం

**నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** పట్టణంలోని భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో బుధవారం అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త రంగిశెట్టి రామకృష్ణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ పట్ల హర్షం వ్యక్తం చేశారు. పేద మధ్యతరగతి ప్రజలకు ఈ బడ్జెట్ ఎంతో మేలు చేస్తుందన్నారు. పార్టీ సంస్థాగత బలోపేతానికి రాష్ట్ర నాయకులు రవిశంకర్ పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు కృష్ణమోహన్, సామినేని హనుమంతరావు పాల్గొన్నారు. అనంతరం చిలకల రత్తయ్యను పట్టణ ప్రధాన కార్యదర్శిగా రంగిశెట్టి రామకృష్ణ నియమించి నియామకపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇత్తడి కిరణ్, సత్యానందబాబు, చంద్రశేఖర్, సత్యనారాయణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ కమిటీ సభ్యులుగా నరసరావుపేట అవకాశాన్ని సిఎం కల్పించారు

**నరసరావుపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** ఉమ్మడి గుంటూరు జిల్లా చరిత్రలోనే మొట్టమొదటిసారిగా విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ కమిటీలో నరసరావుపేటకు మొట్టమొదటిసారిగా అవకాశం రావడం ఎంతో అదృష్టమని, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి ఈ అవకాశాన్ని కల్పించారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో దుర్గగుడి ఆలయ కమిటీ మెంబర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన నిడమనూరి కళ్యాణి - సురేంద్రబాబులు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వారి కుటుంబసభ్యులను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందన్నారు. వారం రోజుల వ్యవధిలో ఇరువురు ఆర్యవైశ్య ప్రముఖులకు రాష్ట్రస్థాయి పదవులు లభించాయన్నారు. పార్టీలో ప్రతి కార్యకర్తకు అవకాశం ఉంటుందన్నారు. అన్ని సామాజికవర్గాల వారికి గౌరవమైన స్థానాన్ని కల్పిస్తామన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ఖచ్చితంగా రెండసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిడమనూరి సురేంద్ర, కళ్యాణి దంపతులతో పాటు ప్రవల్లిక సత్యం, కోటేశ్వరరావు, దాసు, మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు వేణుమాధవ్, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి దివ్వెల రామకృష్ణ పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# 16వ వార్డులో గడప-గడపకు మన ప్రభుత్వం

**వినుకొండ,ఫిబ్రవరి8,ప్రభాతవార్త:** వైకాపా ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తుందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. పట్టణంలోని శాలివాహన నగర్ 16వ వార్డు పరిధిలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా వార్డులోని ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ద్వారా ఇప్పటి వరకు అందించిన లబ్ధి వివరాలు తెలియజేశారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాతే వినుకొండ పట్టణం అభివృద్ధి చెందిందని చెప్పారు. గత పాలనకు వైకాపా పాలనకు మధ్య తేడాను ప్రజలు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పట్టణ వైకాపా నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం వేతన కార్యదర్శుల సమావేశం

**వినుకొండ,ఫిబ్రవరి8,ప్రభాతవార్త:** మండలంలోని విఠంరాజుపల్లి గ్రామం వద్ద పాలశీతలీకరణ కేంద్రం వద్ద ఏపీ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం వేతన కార్యదర్శుల సమావేశం జరిగింది. ఎండ్లూరి సుబ్బారావు అధ్యక్షత వహించారు. సంఘం డెయిరీ డైరెక్టర్ గడిపూడి ఆంజనేయులు మాట్లాడుతూ డెయిరీ ఛైర్మన్ ధూళిపాల నరేంద్రకుమార్‌కు 55వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వినుకొండ పాల శీతలీకరణ కేంద్రం మేనేజర్ మాట్లాడుతూ డివిసి అభయ మరణ సహాయ నిధి రిటైర్మెంట్ పథకంలో ప్రతి ఒక్కరు చేయాలని కోరారు. డివిసి అభయ మరణ సహాయ నిధి కింద రూ. 146,5000-00, రిటైర్మెంట్ పథకం కింద వయసు సర్వీసు ప్రతిపాదన పది వేలు ఇచ్చే ఏర్పాటు చేయుచున్న ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌కు జిల్లా యూనియర్ వర్కర్ల తరుపున ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో బ్రాంచి యూనియర్ కార్యదర్శి పసుపులేని సుబ్బారావు, ఫీల్డ్ కో ఆర్డినేటర్ జి. రామకోటయ్య, గడిపూడి ఆంజనేయులు, మేనేజర్ నాగ ప్రభు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణయ్య, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



# చిత్రకారుడు వజ్రగిరి జస్టిస్‌కు అభినందనలు

**వినుకొండ,ఫిబ్రవరి8,ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన చిత్రకారుడు వజ్రగిరి జస్టిస్ మూడు అంతర్జాతీయ అవార్డులు అందుకున్నారు. చిత్రకళా పోటీలు 2020,2021,2022 ఏడాదులకు గాను వరుసగా మూడు అమరావతి చిత్రకళారత్న గోల్డెన్ లోటస్ అవార్డులు పొందారు. ఈ మేరకు పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు ఆయన్ను కలిసి అభినందించారు.



# రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెదేపా అధికారంలోకి రావాలి

**.జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ**

**ఈపూరు,ఫిబ్రవరి8,ప్రభాతవార్త:** రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని తెదేపా జిల్లా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు అన్నారు. మండలంలోని కొండలరాయునిపాలెం గ్రామంలో తెదేపా ఆధ్వర్యంలో ఇదే ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం చేపట్టారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జీ.వీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు నిత్యవసర ధరలు అందుబాటులో లేకుండా చేసిందన్నారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా మద్యం, ఇసుక, రేషన్ మాఫియా నడుస్తుందని విమర్శించారు. పేదలకు అవసరమైన నిత్యవసర ధరలు అదుపు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. స్థానిక ఎమ్మెల్యే బొల్లా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానంటూ దోపిడి చేశారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించనుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు జగ్గారావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిరప సాగు రైతులకు అవగాహన

**నూజెండ్ల, ఫిబ్రవరి8, ప్రభాతవార్త:** మండలంలోని తలార్లపల్లి ఓబనపాలెం గ్రామాల వద్ద మిరపరైతుల క్షేత్ర ప్రదర్శన కార్యక్రమం సూర్య కంపెనీ మిరప వరద్ సీడ్స్ అండ్ అగ్రిటెక్ కంపెనీ ఆద్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా కంపెనీ జోనల్ అధికారి కరుణాకర్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం లో దాదాపు 500 ఎకరాల వరద్ సీడ్స్ అండ్ అగ్రిటెక్ మిరప పంటను రైతుల ద్వారా సాగు చేయించగా అధిక దిగుబడులు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సేల్స్ ఆఫీసర్, రవి, వినుకొండకు చెందిన విత్తన డిస్ట్రిబ్యూటర్ నక్కా బ్రాహ్మారెడ్డి, విజయలక్ష్మి సీడ్స్ ఏజెన్సీ తదితరులు పాల్గొన్నారు.



# దళితుడిపై దాడి దుర్మార్గం

**వినుకొండ,ఫిబ్రవరి8,ప్రభాతవార్త:** బొల్లాపల్లి మండలం పేరూరుపాడు గ్రామానికి చెందిన దళిత యువకుడు ఎర్ర కోటయ్యపై అదే గ్రామం వైసిపికి చెందిన లక్కిరెడ్డి నరసింహారెడ్డి కుటుంబం దాడి చేసి గాయపర్చడం దుర్మార్గమని ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు అన్నారు. సొసైటీ చేపల చెరువు కాపలాదారుడుగా ఉంటున్న ఎర్రకోటయ్యపై చెరువు వెళుతుండగా నడకదారి లేదంటూ ఉద్దేశ్యపూర్వకంగా దాడి చేశారన్నారు. దీనికి బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి టీడీపీ అండగా ఉంటుందన్నారు.



# రొంపిచర్లలో అద్దంకమ్మ, పోలేరమ్మ ఆలయాల పున: ప్రతిష్ఠ మహోత్సవాలు

**రొంపిచర్ల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** రొంపిచర్లలో ఈ నెల 10వతేదీన అద్దంకమ్మ, పోలేరమ్మ ఆలయాల పున: ప్రతిష్ఠ మహోత్సవం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు బుధవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలయాల ఆవరణలో వేదపండితుల మంత్రోఛ్ఛారణల నడుమ పున: ప్రతిష్ఠా మహోత్సవాలు జరగనున్నాయి. గ్రామానికి చెందిన పలువురు దంపతులు పీటలపై కూర్చున్నారు. ప్రతిష్ఠా మహోత్సవ ప్రయోజనాలను వేద పండితులు గ్రామస్తులకు తెలియజేశారు. కార్యక్రమంలో హోమాలు, పూజలు నిర్వహించారు.

# పేద విద్యార్థులకు విదేశీ విద్యను ప్రభుత్వం దూరం చేసింది

**: డాక్టర్ అరవింద్‌బాబు**

**నరసరావుపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** పేద విద్యార్థులకు విదేశీ విద్యను ప్రభుత్వం దూరం చేసిందని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ పేద విద్యార్థులకు విదేశీ విద్యను ప్రభుత్వం దూరం చేసిందన్నారు. దీనిపై తమ పార్టీ తరపున స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపామన్నారు. సంపన్న వర్గాలతో సమానంగా బలహీన వర్గాల్లోనూ ప్రతిభావంతులు ఉన్నారని తెలిపారు. వారందరికీ విదేశాల్లో చదువుకునే హక్కు కల్పించడమే లక్ష్యంగా తెలుగుదేశం ప్రభుత్వం గతంలో ఈ పథకాన్ని అమలు చేసిందన్నారు. అయితే గడిచిన ఐదేళ్ళలో బిసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల్లో 4923 మంది విదేశాల్లో చదువుకునేందుకు రూ.10 లక్షల చొప్పున రూ.364 కోట్లు అందించామన్నారు. తర్వాత ఈ మొత్తాన్ని రూ.15 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. టిడిపి హయాంలోనే అమెరికా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, సింగపూర్, కెనడా, జర్మనీ, న్యూజిలాండ్, రష్యా, ఫ్రాన్స్, డెన్మార్క్, ఫిలిప్పీన్స్, కజకిస్తాన్, చైనా వంటి 15 దేశాల్లో పీజీ, పిహెచ్‌డి, ఎంబిబిఎస్ వంటి కోర్సులతో ఆర్థికసహాయం అందించామన్నారు. అయితే సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఈ పథకాలను నిలిపివేశారన్నారు. ప్రభుత్వ సహాయంతో విదేశాల్లో చదువుకునేందుకు వెళ్ళినవారికి చివరి విడత నగదు అందించలేదన్నారు. బిసి, కాపు, మైనార్టీ విద్యార్థులకు ఎన్టీఆర్ విదేశీ విద్య పేరుతో పథకాన్ని అమలు చేస్తే ఆ పేర్లు తొలగించారని తెలిపాని డాక్టర్ అరవింద్‌బాబు తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు ఆయన వెంట ఉన్నారు.



# ట్రినిటి డయాగ్నోస్టిక్ సెంటర్‌లో అత్యాధునిక యంత్రం ఆవిష్కరణ

**నరసరావుపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** ట్రినిటి డయాగ్నోస్టిక్ అండ్ ఇమేజింగ్ సెంటర్‌లో అత్యాధునిక వైద్య పరీక్షలను నిర్వహించే కెమిస్ట్రీ ఎనలైజర్ వైద్య యంత్ర పరికరాన్ని గురువారం ఆవిష్కరిస్తున్నట్లు శ్రీదత్త హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్ బుధవారం తెలియజేశారు. వైద్యశాలలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లోనే మొట్టమొదటిగా ఈ యంత్ర పరికరాన్ని అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు. ఈ పరికరంతో షుగర్ పరీక్ష మూడు నెలల సగటును తెలియజేస్తుందని, మూడు నిమిషాల వ్యవధిలో స్పష్టమైన ఫలితం వస్తుందన్నారు. గంటకు 600 పరీక్షలకు పైగా అధిక సామర్ధ్యంతో పని చేస్తుందన్నారు. మైక్రో సెన్సార్ టెక్నాలజీతో పని చేస్తుందన్నారు. ఎలక్ట్రో లైట్స్ పరీక్షా సమయం 2 నిమిషాల సమయంలో వస్తుందని తెలిపారు. అన్ని రకాల రక్త పరీక్షలు అత్యంత ఖచ్చితత్వంతో కేవలం 10 నిమిషాల నుండి 15 నిమిషాల వ్యవధిలో చేయడం జరుగుతుందన్నారు. ఈ యంత్ర పరికరాన్ని జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ప్రారంభిస్తారన్నారు. ఆయనతో పాటు పట్టణ ప్రముఖులు కపలవాయి విజయ్‌కుమార్, డాక్టర్ గార్లపాటి జ్ఞానేశ్వరి, డాక్టర్ సి.హెచ్.కృష్ణమోహన్, డాక్టర్ వై.నిఖిలేష్ పాల్గొంటారన్నారు.

# రాష్ట్రంలో పల్నాడు జిల్లా సుకన్య పథకంలో ప్రథమస్థానంలో ఉండాలి

**: ఎమ్మెల్యే గోపిరెడ్డి**

**నరసరావుపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** పోస్టల్‌శాఖ ప్రవేశపెట్టిన సుకన్య సమృద్ధి యోజన పథకం అమలులో రాష్ట్రంలోనే పల్నాడు జిల్లా ప్రథమస్థానంలో ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం తన కార్యాలయంలో పోస్టల్ సూపరింటెండెంట్, వారి సిబ్బంది ఎమ్మెల్యే గోపిరెడ్డిని కలిసి పథకం వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రూ.250లతో ఎకౌంట్ ఓపెన్ చేసి 18 సంవత్సరాల వరకు పొదుపు చేసుకుంటే ఆ డబ్బులకు ప్రభుత్వం చక్ర వడ్డీ కలిపి చిన్నారులకు అందిస్తుందన్నారు. పోస్టల్‌శాఖ ఎస్పీగా ఉన్న పి.వెంకటస్వామి ప్రతి గ్రామానికి, పట్టణానికి వెళ్ళి పథకం ఉద్దేశాన్ని, ప్రయోజనాలను తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కొంత నగదును పోస్టల్‌శాఖ సూపరింటెండెంట్‌కు అందించి ఆ మొత్తంతో దళిత బాలికలకు ఎకౌంట్లు ఓపెన్ చేసి వారిని భాగస్వాములను చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోస్టల్‌శాఖ సిబ్బంది శ్రీనివాసులు, ప్రసన్నాంజనేయరాజు, వెంకటేశ్వరరెడ్డి, పంగులూరి విజయ్‌కుమార్ పాల్గొన్నారు.



# ఇసుక అవినీతిని అరికట్టాలంటూ కలెక్టర్‌కు బిజెపి వినతిపత్రం

**నరసరావుపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలో ఇసుక అవినీతిని అరికట్టాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టర్‌కు వారు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు ఎ.సుధాకర్‌బాబు, రంగిశెట్టి రామకృష్ణ, హనుమంతరావు, ఇత్తడి కిరణ్ తదితరులు మాట్లాడారు. కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో, పెదకూరపాడు నియోజకవర్గంలో ఇసుక అవినీతి జరుగుతుందన్నారు. ఇసుక దోపిడిపై స్థానిక అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఇసుక అవినీతి దందాను అరికట్టాలన్నారు. ప్రతి రోజు లక్షల రూపాయల విలువ చేసే ఇసుక హైదరాబాద్‌కు తరలి వెళ్తుందన్నారు. స్థానికంగా ఉండే ప్రజలు ట్రాక్టర్ ఇసుక కూడా కొనుగోలు చేసే పరిస్థితి లేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను నాలుగు రెట్లుకు పైగా అదనంగా అమ్ముకుంటున్నారని ఈ సందర్భంగా బిజెపి నాయకులు కలెక్టర్‌కు వివరించారు.



# ఎస్ఎస్ఎన్ కళాశాల ఎన్‌సిసి క్యాడెట్‌కు సత్కారం

**నరసరావుపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** ఎస్ఎస్ఎన్ కళాశాలకు చెందిన ఎన్‌సిసి క్యాడెట్ కుందుర్తి కిషోర్ రిపబ్లిక్ డే వేడుకలలో ప్రాతినిధ్యం వహించడం పట్ల కళాశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. బుధవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు



**విద్యార్థి అభినందన కార్యక్రమంలో కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు సుబ్బారాయగుప్తా, మేజర్ బిఎస్ఆర్‌కె రాజు**

సుబ్బారాయగుప్తాలు కిషోర్‌ను సత్కరించారు. కార్యక్రమానికి కెప్టెన్ బిఎస్ఆర్‌కె రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు సుబ్బారాయగుప్తాలు మాట్లాడుతూ ఢిల్లీలో ఎర్రకోట వద్ద జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోడీకి గౌరవ వందనాన్ని సమర్పించిన తమ విద్యార్థి కళాశాలకు గర్వకారణం అన్నారు. ఎస్ఎస్ఎన్ కళాశాల ఎన్‌సిసి విభాగానికి రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఎంతో ఘన చరిత్ర కలిగిన ఎస్ఎస్ఎన్ కళాశాలలో ఎన్‌సిసి విభాగం సాధించిన విజయాలు గొప్పగా ఉన్నాయన్నారు. మేజర్ బిఎస్ఆర్‌కె రాజు ఆధ్వర్యంలో ఎన్‌సిసి క్యాడెట్స్ మంచి శిక్షణ పొంది ముందుకు వెళ్తున్నారని, అదే విధంగా కజికిస్తాన్ దేశానికి కూడా ఎన్‌సిసి క్యాడెట్స్ వెళ్ళారని ఈ సందర్భంగా కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు సుబ్బారాయగుప్తాలు గుర్తు చేశారు. మేజర్ బిఎస్ఆర్‌కె రాజు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో 17 మంది ఎన్‌సిసి క్యాడెట్స్ తమ కళాశాల నుండి పాల్గొనడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. కిషోర్‌ను అభినందించిన వారిలో ప్రిన్సిపాల్ మల్లయ్య, కమిటీ సభ్యులు బత్తుల మురళి, పవన్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో రూ.100 కోట్ల అభివృద్ధి పనులు

## - 18వ వార్డులో రూ.3 కోట్ల 70 లక్షలతో పనులు

**నరసరావుపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** పట్టణంలో గడిచిన మూడున్నర ఏళ్ళ కాలంలో రూ.100 కోట్లతో అభివృద్ధి పనులు నిర్వహించామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. అదే విధంగా నియోజకవర్గంలో రూ.600 కోట్లతో పనులు జరిగాయన్నారు. దీంతో పాటు ఒక్క 18వ వార్డులోనే రూ.3 కోట్ల 70 లక్షల సంక్షేమ పథకాలు అందించామన్నారు. బుధవారం స్థానిక 18వ వార్డులో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం హామీలు రూ.20 లక్షలతో పూర్తి చేసిన సందర్భంగా వార్డు ప్రజలతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హాజరై వార్డు ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఇచ్చిన మాట ప్రకారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన సమస్యలను సచివాలయ నిధులు రూ.20 లక్షలతో పూర్తి చేయడం జరిగిందన్నారు. డ్రైన్లు, కల్వర్టులు పూర్తి చేశామన్నారు. బ్యాంక్‌లు, కళాశాలలు, హాస్పటల్స్ ఎక్కువ సంఖ్యలో ఉండి నిత్యం రద్దీగా ఉండే వార్డులో ఈ పనులు పూర్తి చేయడం ఎంతో సంతోషమన్నారు. వర్షపునీరు మురుగునీటిలో కలిసి రోడ్డుపైకి వచ్చే సమస్యలకు పూర్తిగా చెక్ పెట్టడం జరిగిందన్నారు. అదే విధంగా 90 శాతానికి పైగా యూజీడీ కనెక్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు. నూటికి నూరు శాతం పనులను పూర్తి చేశామన్నారు. టిడిపి నాయకులు, ఎల్లో మీడియా ప్రచారం చేస్తున్నట్లు రాష్ట్రం అప్పుల్లో మునిగిపోలేదన్నారు. సంక్షేమం కోసమే ప్రజల మేలు కోసమే కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. టిడిపి నాయకులు లోకేష్‌కు వర్ధంతికి, జయంతిని తేడా తెలియదన్నారు. జీవోలను జియో అని చదవడం విడ్డూరమన్నారు. పనిముట్లను పందిముట్లు అంటూ ఆయన మాట్లాడే భాష ఎవరికీ అర్థం కావడం లేదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఇ.శ్రీనివాసరావు, డి.ఈ.శ్రీనివాసరావు, పార్టీ నాయకులు నాగార్జునరెడ్డి, అంజిరెడ్డి, జమ్ముల రాధాకృష్ణ, డాక్టర్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సాయం చేసిన ఎమ్మెల్యేకు వందనం

## - ఎమ్మెల్యే నంబూరు శంకరరావు దంపతులను కలిసిన వైద్య విద్యార్థిని మధుశ్రీ కుటుంబసభ్యులు

**క్రోసూరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** ఆర్థిక ఇబ్బందులు తెలుసుకొని సొంత డబ్బులతో హాస్టల ఫీజు కట్టిన పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావుకి వైద్య విద్యార్థిని మధుశ్రీ బుధవారం కృతజ్ఞతలు తెలిపింది. గుంటూరులోని ఎమ్మెల్యే నివాసానికి తల్లిదండ్రులు మక్కెన శ్రీనివాసరావు, శివపార్వతిలతో కలిసి వెళ్ళిన మధుశ్రీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు దంపతులను కలిశారు. తన చదువుకు ఆటంకం కలిగిందని తెలియజేయగానే మంచి మనస్సుతో స్పందించి హాస్టల్ ఫీజు రూ.4 లక్షలు సొంత డబ్బులు కట్టి తన చదువుకు అడ్డు తొలగించిన ఎమ్మెల్యే దంపతులకు మధుశ్రీ కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. క్రోసూరుకు చెందిన వైద్య విద్యార్థిని మధుశ్రీ రాజమండ్రిలోని జిఎస్ఎల్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ చదువుతోంది. తన తండ్రికి పక్షవాతం రావడంతో హాస్టల్ ఫీజు కట్టలేకపోయానని చెప్పారు. కాలేజీ నుంచి ఇంటికి పంపించడంలో దిక్కుతోచని స్థితిలో ఉండిపోయానన్నారు. అదే సమయంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే తమ ఇంటికి వచ్చారని తన కష్టం తెలుసుకొని వెంటనే కాలేజీ వారితో మాట్లాడి హాస్టల్ ఫీజు రూ.4 లక్షలు చెల్లించారన్నారు. తాను ఇప్పుడు కాలేజీకి వెళ్తున్నానని, కృతజ్ఞతలు తెలిపేందుకు ఎమ్మెల్యే శంకరరావును కలిసినట్లు చెప్పారు. వైద్య విద్యార్థిని మధుశ్రీని శాలువా కప్పి సన్మానించిన ఎమ్మెల్యే దంపతులు చదువు పూర్తి చేసి భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలని సూచించారు.



# జిల్లా అదనపు కోర్టుపర్పాటులో సహాయ సహకారాలు అందించాలి

**తాడేపల్లి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** మంగళగిరి-తాడేపల్లి నగరంలో నూతనంగా జిల్లా అదనపు కోర్టు ఏర్పాటు చేయబోతున సందర్భంలో బుధవారం స్థానిక బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి ని కలిశారు. స్థానిక శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి పెదకోనేరు పూడికతీత పనుల్లో శివలింగాలు బయటపడిన నేపథ్యంలో కోనేరు సందర్శించిన ఎమ్మెల్యే ఆర్కేను బార్ అసోసియేషన్ న్యాయవాదులు కలసి నగరంలో జిల్లా అదనపు కోర్టు ఏర్పాటులో తమవంతు సహాయ సహకారం అందించాలని కోరారు. సుమారు 20మంది న్యాయవాదులు ఎమ్మెల్యేని కలిశారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు దొడ్డక బ్రహ్మానందరావు, తోట నరసింహారావు, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రేటూరి కిషోర్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ క్రోసూరు చంద్రశేఖర్, న్యాయవాదులు బొర్రా మధు, శీలం చైతన్య, జొన్నాదుల లెనిన్, మాచిరాజు గోవర్ధనరావు, కూర్మాల దుర్గాప్రసాద్, తలశీల మధుసూదనరావు, కొడాలి శేఖర్, చిలకా శ్రీధర్ తదితరులు ఎమ్మెల్యేని కలసిన వారిలో ఉన్నారు.



# అలరించిన శ్రీ త్యాగరాయ స్వరభారతి సంగీత కదంబ కార్యక్రమం

**గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :**
స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలోని అన్నమయ్య కళావేదికగా బుధవారం శ్రీ త్యాగరాయ స్వరభారతి సంగీత కళాశాల అధ్యక్షులు కొమండూరి వెంకట అనంత శయనం



ఆధ్వర్యంలో పద్మశ్రీ పురస్కార గ్రహీత బ్రహ్మశ్రీ కోట సచ్చిదానంద శాస్త్రి భాగవతులు కు ఘనంగా సన్మానం సభా కార్యక్రమం జరిగింది. సభాధ్యక్షులుగా బ్రహ్మశ్రీ దూళిపాళ్ళ శివరామకృష్ణ భాగవతార్, ముఖ్యఅతిథిగా ఆలయ పాలకమండలి అధ్యక్షులు చిట్టిపోతు మస్తానయ్య, ఆత్మీయ అతిథిగా విశ్రాంత ఎలక్ట్రికల్ ఇంజనీర్ దెందుకూరి శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు. కంప్యూటర్ నెట్‌వర్స్ అడ్మినిస్ట్రేటర్ సెయింట్ జోసెఫ్ హాస్పటల్, విద్యాసంస్థలు కోలా నరసింహారావు అతిథులు తొలుత జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ముఖ్యఅతిథి చిట్టిపోతు మస్తానయ్య మాట్లాడుతూ హరికథా రంగంలో బ్రహ్మశ్రీ కోట సచ్చిదానంద శాస్త్రి భాగవతులు చేసిన కృషి చిరస్మరణీయం అని, వారి కృషికి గుర్తింపుగా పద్మశ్రీ పురస్కారం లభించడం అభినందనీయమన్నారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో దెందుకూరి లలితా రాజ్యలక్ష్మి, బొందిలి దేవీ రఘు వీరాబాయి, బి.సాయి అనుజ్ఞ, ఏ.శ్రీవాణి, బి.లోహిత, మాస్టర్ అడుసుమల్లి భార్గవ కార్తిక్‌ల గానం వీనులవిందుగా సాగింది. అనంతరం శ్రీమాన్ కొమండూరి వెంకట అనంతశయనం, మాస్టర్ కె.వెంకట రుషికౌశిక్ అయ్యంగార్, కె.జయేంద్ర మహర్షి కౌశిక్, బొందిలి రఘువీరాబాయి, మాస్టర్ గోకరాజుల వీణపై కీర్తనలను పలికించి అలరించారు. వీరికి కీబోర్డు పై కోలా హోషితశ్రీయ, మృదంగంపై రాయప్రోలు సుధాకర్, తబలపై బాలాజీ చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు.

# కాసరనేని శతజయంతి వేడుకలు

**గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** ప్రముఖ వైద్యులు కాసరనేని సదాశివరావు శతజయంతి వేడుకలు ఈనెల 10నుంచి మూడు రోజులపాటు బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు కెఆర్‌కె ఈవెంట్స్ అధినేత సదాశివరావు కళాసమితి నిర్వాహకులు కాట్రగడ్డ రామకృష్ణప్రసాద్ తెలిపారు. 10న పేదవిద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్పులు బహుకరణ, సాయంత్రం గంగోత్రి పెదకాకాని వారి అస్తికలు నాటిక ప్రదర్శన, 11 సాయంత్రం సభాకార్యక్రమం అనంతరం శ్రీకృష్ణరాయభారం పడకసీను, గుంటూరు డాక్టర్లచే హాస్యవల్లరి కార్యక్రమం, 12 ఉదయం మెడికల్ క్యాంప్, సాయంత్రం కొత్తతరం కొడుకులు నాటిక ప్రదర్శన ఉంటాయన్నారు.

# తహసిల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ

**చిలకలూరిపేట, ఫిబ్రవరి8, ప్రభాతవార్త:**
తహసిల్దార్ కార్యాలయాన్ని బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ శ్యాంప్రసాద్ ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా గ్రామ వార్డు సచివాలయాలకు సంబందించి ధరఖాస్తుల డాష్ బోర్డును పరిశీలించారు. నవరత్నాలు, పేదలందరికి ఇళ్ళు, 90రోజులలో ఇంటినివేశన స్థలం మంజూరు చేయుటకు వచ్చిన ధరఖాసు_లను ఆయన పరిశీలించారు. మండలంలోని మురికిపూడి, రాజాపేట, పోతవరం, బొప్పూడి గ్రామాలనందు జగనన్న శాశ్వతభూహక్కు, భూరక్ష పథకంలో భాగంగా జరుగుతున్న రీసర్వే గురించి, నేషనల్ హైవే నెంబర్ 167-ఎ గురించి, జరుగుతున్న రీసర్వేపనుల పురోగతిని ఆయన సమీక్షించారు. అనంతరం గ్రామ సర్వేయర్లకు స్టేషనరి, ఫస్ట్‌ఎయిడ్ కిట్లను జెసి, తహసిల్దార్ జి సుజాతలు అందచేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరక్టర్ సర్వే, చిలకలూరిపేట డిటి రవికుమార్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు జిలాని, రామానాయుడు, కార్యాలయ సిబ్బంది, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.



# జాతీయస్థాయి చౌక్‌బాల్ పోటీలలో వేదపాఠశాలకు తృతీయస్థానం

**చిలకలూరిపేట, ఫిబ్రవరి8, ప్రభాతవార్త:**
తెలంగాణా రాష్ట్రంలో ఈనెల 4,5తేదీలలో జరిగిన దక్షణాది రాష్ట్రాల చౌక్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు రంగారెడ్డి జిల్లా కొత్తూరులో జరిగాయి. ఈపోటీలలో బాలుర విభాగంలో ఆంధ్రప్రదేశ్ జట్టు తృతీయస్థానం సాధించింది. ఈ జట్టులో పట్టణంలోని వేదపాఠశాలకు చెందిన విద్యార్ధులు బాలవీరేశ్వరరావు, మోహనకృష్ణలు పాల్గొని అత్యంత ప్రతిభను కనపరిచి జట్టుకు తృతీయస్థానం సాధించేందుకు కృషి చేశారు. కాగా బుధవారం పాఠశాలలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆ విద్యార్ధులకు వేదపాఠశాల డైరక్టర్ శ్రీగిరి పెర్సిస్వరూప అభినందిస్తూ విద్యతోపాటు క్రీడలలో రాణించుట ఎంతో సంతోషదాయకమాన్నారు. మీరు విద్యనభ్యసిస్తున్న పాఠశాలకు గౌరవాన్ని అందిస్తూ, మీ తల్లిదండ్రులు గర్వపడేలా మరెన్నో పోటీలలో పాల్గొని విజయకేతనం ఎగురవేయాలని ఆకాంక్షించారు. పాఠశాల అకడమిక్ డైరక్టర్ డాక్టర్ సత్యదీప్తి విద్యార్ధులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్య 3వనేత్రం లాంటిదని, అలాగే క్రీడలు ఆరోగ్యదాయని, క్రీడాస్ఫూర్తితో పోటీలలోపాల్గొనటం ఒక భాగంఅయితే వాటిలో విజయం సాధించటం అనేది పట్టుదలకు, ఆత్మస్థైర్యాన్ని కలుగచేస్తుందని తెలిపారు. ముమ్మందు ఇంకెన్నో విజయశిఖరాలు అదిరోహించాలని విద్యార్ధులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డి వాణి, వైస్ ప్రిన్సిపల్ షేక్ గౌస్, ఉపాధ్యాయబృందం, వ్యాయామ ఉపాధ్యాయులు మనోహర్‌లు విద్యార్ధులను అభినందించారు. అదేవిధంగా వ్యాయామ ఉపాధ్యాయుడు మనోహర్‌ను డైరక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.



# బాపూజీ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం

**చిలకలూరిపేటటౌన్, ఫిబ్రవరి8, ప్రభాతవార్త:** చిలకలూరిపేట మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గంజి చెంచుకుమారి, మాజీ కౌన్సిలర్ గంజి పోలయ్యల మనుమరాలు కీరి ప్రమీల పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని చీరాలరోడ్‌లో ఉన్న బాపూజి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు ఆరాధ్యుల రామకృష్ణ, మురికిపూడి ప్రసాద్‌లు పాల్గొన్నారు.



# గణపవరంలో ఘనంగా వీరాంజనేయస్వామి దేవాలయ మొదటి వార్షికోత్సవం

**నాదెండ్ల, ఫిబ్రవరి8, ప్రభాతవార్త:** గణపవరం-కావూరు డొంకరోడ్డులో కొలువై ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానం మొదటి వార్షికోత్సవాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలం, పట్టణానికి చెందిన వందలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాల గైకొన్నారు. వార్షికోత్సవం సందర్భంగా శ్రీ ఆంజనేయ, సువర్చలాదేవి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేకపూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. బక్తులు, దాతల సహకారంతో మహ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



# దేవాలయాలలో ప్రత్యేక పూజలు

**యడ్లపాడు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని బోయపాలెం గ్రామంలోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయం మరియు ముస్లీమ్ కాలనీలో ఉన్న పీర్ల చావడి వద్ద వైద్య అరోగ్య శాఖా మాత్యులు విడదల రజని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ కోదండ రామస్వామి దేవాలయ నిర్వాహకులు వద్దేపల్లి నరసింహారావు అలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసారు. అదేవిధంగా ముస్లీమ్ పెద్దలు మంత్రికి పీర్లచావడిలో పీర్లకు దూపం సమర్పించి ప్రత్యేక పూజనిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జగనన్న భూ హక్కు భూ రక్ష పథకంపై అధికారులతో సమీక్ష

**యడ్లపాడు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :**
యడ్లపాడు తహశీల్దార్ కార్యాలయాన్ని పల్నాడు జిల్లా సంయుక్త కలెక్టర్ శ్యాంప్రసాద్ బుధవారం



సందర్శించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలలో నిర్వహించుతున్న జగనన్న భూ హక్కు భూ రక్ష పథకంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకు పూర్తి అయిన గ్రామాల వివరాలు పూర్తి కావల్సిన వంకాయలపాడు, తిమ్మాపురం, కొండవీడు గ్రామాలలో సర్వే పూర్తిచేయాలని, అదేవిధంగా పూర్తిస్థాయిలో పరిశీలించిన తదుపరి భూ హక్కు దారుల వివరాలను నమోదుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎన్ నాగమల్లేశ్వరరావు, సర్వేయర్ రాంబాబు, సర్వే డిఐ పార్థసారధి, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణంలో కోడెల మొబైల్ అన్న క్యాంటీన్

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** పట్టణంలో కోడెల మొబైల్ అన్న క్యాంటీన్ బుధవారం ఏర్పాటు చేశారు. డాక్టర్ కోడెల శివరామ్ మాట్లాడుతూ ఛారిటబుల్ ట్రస్ట్, ఇస్కాన్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న మొబైల్ అన్న క్యాంటీన్‌ను వినియోగించుకోవాలన్నారు. అన్న క్యాంటీన్ పేదల ఆకలి తీరుస్తుందన్నారు. ఎన్టీఆర్ ఆశయసాధన, నారా చంద్రబాబునాయుడు సంకల్పం కోసం పేదలు ఉండే ప్రాంతాలలో ఉచిత భోజనాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పేదలు యువ నాయకులు డాక్టర్ కోడెల శివరామ్ చేస్తున్న సేవలను అభినందించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పనులను వినియోగించుకోవాలి

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** పేద వ్యవసాయ కూలీలు ఉపాధిహామీ పనులను వినియోగించుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్ గుజ్జర్లపూడి వీరయ్య తెలిపారు. బుధవారం కంకణాలపల్లిలో దళిత బహుజన రీసోర్స్ సెంటర్‌లో అవగాహన సదస్సును నిర్వహించారు. కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప అధ్యక్షత వహించారు. వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా ఉపాధిహామీ పథకాన్ని అమలు చేస్తున్నాయన్నారు. ఉపాధిహామీ పనులను ఉపయోగించుకొని ఎక్కువ ఆదాయం పొందాలన్నారు. అదే విధంగా రైతులు ప్రభుత్వం అందిస్తున్న చేయూతను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# వృద్ధురాలిని కాపాడిన పోలీసులు

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** ఆత్మహత్యకు పాల్పడబోతున్న వృద్ధురాలిని ముప్పాళ్ళ పోలీస్‌స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ మక్కెన మాధవరావు కాపాడారు. చాగంటివారిపాలెం గ్రామానికి చెందిన 70 సంవత్సరాల వయస్సు ఉన్న వృద్ధురాలు ధర్మరాజుల సుబ్బులు గత కొడుకులు పట్టించుకోవడం లేదని, సరిగా చూసుకోవడం లేదని, ఈ వయస్సులోనూ కూలీ పనులకు పంపుతున్నారని తెలిపింది. ఈ కారణంతోనే పెదనందిపాడు కెనాల్‌లో దూకి ఆత్మహత్యాయత్నం చేసింది. ఈ సమాచారం తెలుసుకున్న హెడ్ కానిస్టేబుల్ మాధవరావు వెంటనే స్పందించి కాలువలో వెతికి తూటికాడలో ఇరుక్కుపోయిన సుబ్బులును కాపాడారు. సుబ్బులును స్టేషన్‌కు తీసుకువచ్చి ఆమె కుమారులను పిలిపించారు. వారికి కౌన్సిలింగ్ ఇచ్చి ఇంటికి పంపారు. పోలీసులను స్థానికులు అభినందించారు.



# సమర్థవంతంగా వైఎస్సార్ ఆరోగ్యశ్రీ సేవలు

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** సమర్థవంతంగా ప్రభుత్వ హాస్పటల్‌లో వైఎస్సార్ ఆరోగ్యశ్రీ సేవలు అన్ని విభాగాలలో అందిస్తున్నామని సూపరింటెండెంట్ వెంకట్రావు బుధవారం తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ గతంలో ఆరోగ్యశ్రీ సేవలు గర్భిణీ స్త్రీలకు మాత్రమే ఉండేవన్నారు. ప్రస్తుతం గైనిక్, ఆర్థోపెడిక్, ఆప్తమాలజీ, ఇ.ఎన్.టి, జనరల్ సర్జరీ వంటి విభాగాలలో అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స అనంతరం రోగి ఖాతాలో ఆసరా పథకం ద్వారా నేరుగా వారి ఖాతాలలో ప్రభుత్వం నగదు జమ చేస్తుందన్నారు. కార్యక్రమంలో హాస్పటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ కాలేజ్ నిర్మాణ పనుల పరిశీలన

**క్రోసూరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** నిర్మాణం పూర్తి చేసుకొని త్వరలో ప్రారంభం కానున్న క్రోసూరు పాలిటెక్నిక్ కాలేజ్‌ని బుధవారం పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. పనులు నాణ్యతలో ఎక్కడా రాజీ పడకుండా చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం కానున్న పాలిటెక్నిక్ కాలేజ్‌ని నూతన హంగులతో సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. కాలేజ్‌లో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను మారుతున్న కాలానికి అనుగుణంగా నిర్మించడం జరుగుతుందని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట పలువురు అధికారులు, వైకాపా నాయకులు ఉన్నారు.



# పేదలకు భోజన ప్యాకెట్ల పంపిణీ

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** బిజెపిశాఖ ఆధ్వర్యంలో స్థానిక తాడువాయి రాములు భవన్ వద్ద భరతమాత అన్నప్రసాద వితరణ పథకం ద్వారా నిరుపేదలకు భోజన ప్యాకెట్లను మంగళవారం పంపిణీ చేశారు. పట్టణానికి చెందిన జ్యూయలరీ వ్యాపారి, ఆర్యవైశ్య సంఘ రాష్ట్ర నాయకులు, సత్తెనపల్లి అగ్రికల్చర్ మార్కెటింగ్ యార్డు మాజీ సభ్యులు దేవతి సుబ్బారావు వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి ఆర్థిక సహాయంతో భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవతి సుబ్బారావు ఆర్యవైశ్య సంఘం నాయకులు కొత్త రామకృష్ణ చేతుల మీదుగా పేదలకు భోజన ప్యాకెట్లను అందించారు. బిజెపి పట్టణ అధ్యక్షులు దివ్వెల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనాటి దాత దేవతి సుబ్బారావు దంపతులకు రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కట్టా శంకరరావు, గడ్డం శివ శంకరరావు, ధర్మలాపాటి వెంకటేశ్వర్లు, ఛందోలు వెంకట మల్లికార్జునరావు, ఎద్దులదొడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# హలో బహుజన ఛలో నరసరావుపేట : ఆర్కే యాదవ్

**పెదకూరపాడు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** బహుజన రాజ్యాధికారం సాధించటమే లక్ష్యంగా దళిత బహుజనుల నాయకత్వాన్ని బలోపేతం చేసుకుంటూ శ్రీకాకుళం నుండి అన్నమయ్య జిల్లా వరకు బహుజన రాజ్యాధికార చైతన్యయాత్ర చేసుకుంటూ ఫిబ్రవరి 9వతేదీన పల్నాడు జిల్లా నరసరావుపేటలోని హార్డ్ మహిళా కళాశాలలో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని నియోజకవర్గ బిఎస్పీ పార్టీ ఇన్‌ఛార్జి ఆలా రామకృష్ణ యాదవ్ కోరారు. 9వతేదీన సాయంత్రం 4 గంటలకు సభ జరుగుతుందతని, బిఎస్పీ నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి యాత్రను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం యాత్రకు సంబంధించిన కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు.



# యుటిఎఫ్ కార్యవర్గ ఎన్నిక

**అచ్చంపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం అచ్చంపేట మండలశాఖ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా టి.శౌరిరెడ్డి, అధ్యక్షులుగా కె.ప్రకాశవరావు, సహాధ్యక్షులుగా వి.సత్యనారాయణ, కె.లలిత, ప్రధాన కార్యదర్శిగా ఎ.వెంకటేశ్వరరావు, కోశాధికారిగా కె.నాగరాజు, కార్యదర్శులుగా షేక్.పెద్ద హుస్సేన్, పి.భార్గవ్, పి.వెంకటరావు, కె.భాషా, జి.బాలశౌరిరెడ్డి, కె.రాజేంద్ర, వి.వి.లక్ష్మి, బద్రునాయక్, జిల్లా కౌన్సిలర్‌గా ఎం.శ్రీనివాసరావు, సి.హెచ్.శ్రీనివాస రావు, షేక్.ఖాజావలి, పి.సుజాత ఎంపికయ్యారు. జిల్లా అధ్యక్షులు ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాజశేఖర్ పాల్గొనగా ఎన్నికల అధికారులుగా శేషగిరి, పరిశీలకులుగా బి.నరసింహారెడ్డి పాల్గొన్నారు.



## జమ్ముకాశ్మీర్ ఆక్రమణల తొలగింపుపై

# మాజీ సిఎం నిరసన



## అదుపులోకి తీసుకున్న ఢిల్లీ పోలీసులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** ఆక్రమణల తొలగింపుడ్రైవ్ చేపట్టిన అధికారుల చర్యలకు నిరసనగా జమ్ముకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ చేపట్టిన నిరసన చేపట్టడంతో పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఆక్రమణల తొలగింపుపై ఆమె తీవ్ర నిరసన వ్యక్తంచేసారు. ఇందుకు నిరసనగా దేశరాజధాని న్యూఢిల్లీలో చేపట్టిన ప్రదర్శనలో ఆమె పాల్గొని తన అభిప్రాయాలు వెలిబుచ్చారు. అయితే అనుమతులేకుండా ప్రదర్శనలు నిర్వహించడం, లోక్‌సభ సమావేశాలు జరుగుతుండటంతో ఢిల్లీపోలీసులు వెంటనేనిరసనకారులపై చర్యలుచేపట్టారు.మాజీ సిఎం ముఫ్తీని కూడా వెంటనే అదుపులోకి తీసుకున్నారు. కాశ్మీర్‌లో పనిచేసే రాజకీయ పార్టీలతోపాటు పిడిపి కూడా ఈ నిరసనల్లో పాల్గొంది. జమ్ముకాశ్మీర్ అధికారులు ఏకపక్షంగా ఆక్రమణలు తొలగిస్తున్నారని, దీనివల్ల అనేకమంది నిరాశ్రయులవుతున్నారని ఆరోపించారు. ఇది కాశ్మీర్‌ప్రజలపై జరుగుతున్న దాడిగా ఆమె పేర్కొన్నారు. కాశ్మీర్‌లోని అన్ని జిల్లాలకు భూమిని తవ్వే యంత్రాలను పంపించారని దీనివల్ల ఒకేసారి అత్యధికంగా ఇళ్లను కూల్చివేసేందుకు ప్రభుత్వం ఉపక్రమించిందని నాయకులు ఆరోపించారు. ఆక్రమణల తొలగింపుపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదలచేయాలని డిమాండ్‌చేసారు. ఈ సందర్భంగా ముఫ్తీ కుమార్తె ఇల్తిజా ముఫ్తీ మాట్లాడుతూ తన తల్లి మెహబూబాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తన తల్లికి వైద్య చికిత్సలు అవసరం ఉందని వెంటనే ఆమెను విడిచి పెట్టాలని డిమాండ్‌చేసారు. ఆమె మద్దతు దారులు కూడా ఇందుకు సంబంధించి ఆక్రమణల తొలగింపుపై నిరసన ప్రదర్శనలుచేసి వెంటనే ఢిల్లీపోలీసులు రంగప్రవేశంచేసి ఆమెను అదుపులోకి తీసుకున్నట్లు ఆమె వెల్లడించారు. మెహబూబాపై ఢిల్లీపోలీసుల చర్యలను జమ్ముకాశ్మీర్‌నేతలు తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగాన్ని తన గుప్పిట్లోకి తీసుకుంటున్నదని, ఆయుధంతోనే అన్నింటికీ సమాధానం అన్నట్లుగా బిజెపి వ్యవహరిస్తోందని మెహబూబా మీడియాతో మాట్లాడుతూ విమర్శించారు. ఇపుడు ఇక్కడి వాతావరణం కంటే పాలస్తీనా ఎంతో మెరుగని కనీసం ప్రజలు అక్కడ మాట్లాడే స్వేచ్ఛతో ఉన్నారన్నారు. అఫ్ఘనిస్తాన్‌కంటే అధ్వాన్నంగా కాశ్మీర్ తయారవుతోందని బుల్‌డోజర్లను వినియోగించి ప్రజల ఇళ్లను కూల్చివేస్తున్నారన్నారు. నిరుపేదలు, సామాన్య మధ్య తరగతిప్రజల ఇళ్లను కూల్చివేయడంవల్ల అధికారులకు వచ్చే ప్రయోజనం ఏమిటని ఆమె ప్రశ్నించారు. జమ్ముకాశ్మీర్ చట్టాలను ఎవరైతే దుర్వినియోగం చేసి అతిక్రమించారో వారిపైనే చర్యలు తీసుకుంటున్నామని, నిజమైన అర్హులైన వారికి ఎలాంటి అన్యాయం జరగడంలేదని లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సిన్హా పేర్కొన్నారు.

# బ్లూ జాకెట్‌తో గ్రీన్ మెసేజ్ ఇచ్చిన



# ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా బుధవారం రాజ్యసభకు వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నీలం రంగు జాకెట్‌లో కనిపించారు. సాధారణంగా మోదీ ఆలాంటి వస్త్రధారణలో కల్పిస్తారు కదా అనుకోకండి. ఈ జాకెట్ నిజంగానే ప్రత్యేకమైనది. ప్లాస్టిక్ బాటిళ్లను రీసైకిల్ చేసి దీన్ని తయారు చేశారు. బెంగళూరు వేదికగా జరుగుతున్న ఇండియా ఎనర్జీ వీక్ 2023' ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం పాల్గొన్న విషయం విదితమే. ఆ కార్యక్రమంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ప్రదర్శించిన అరుదైన బహుమతిని అందజేసింది. సెట్ బాటిళ్లను రీసైకిల్ చేసి తయారు చేసిన నీలం రంగు జాకెట్‌ను మోదీకి కానుకగా ఇచ్చింది. ఆ జాకెట్‌ను ప్రధాని ధరించి బుధవారం పార్లమెంట్‌కు వచ్చారు. వాతావరణ మార్పులపై పోరాటాన్ని ప్రజా ఉద్యమంలా మార్చేందుకు ప్రధాని మోదీ ఎల్లప్పుడూ ముందుంటారన్నది తెలిసిందే. ఆ మధ్య మహాబలిపురంలో స్వయంగా బీచ్‌ను శుభ్రం చేసిన ప్రధాని పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు పిలుపునిచ్చారు. ఇక తాజా బ్లూ జాకెట్‌తో హరిత సందేశమిచ్చారు. హరిత వృద్ధిని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న మోదీ ప్రభుత్వం ఇటీవల రూ.19,700 కోట్లతో నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్‌ను ప్రారంభించింది. కర్బన ఉద్గారాలను తగ్గించి హరిత ఇంధనంతో వృద్ధి సాధించడమే దీని ప్రధాన ఉద్దేశం. ఇక ఇటీవల ప్రకటించిన కేంద్ర బడ్జెట్‌లోనూ తమ ఏడు ప్రాధాన్యాంశాల్లో హరిత వృద్ధిని ఒకటిగా చేర్చిన ప్రభుత్వం ఇంధన పరివర్తన కోసం రూ.35వేల కోట్లు కేటాయించింది. ఇక ప్రధాని మోదీ బుధవారం పార్లమెంట్‌లో ప్రసంగించనున్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చకు ప్రధాని బుధవారం లోక్‌సభలో సమాధానమివ్వనున్నారు.

## ఇందిర హయాంను తిరిగితెస్తున్న మోడీ పాలన

## పార్లమెంటులో మజ్లిస్ ఎంపి అసదుద్దీన్ ఒవైసీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** దేశంలో నరంఏంద్రమోడీ ప్రభుత్వం రానురాను ఇందిరాగాంధీ హయాం పాలనను గుర్తుచేస్తోందని ఇందిర హయాంను మళ్లీ ప్రవేశపెడుతోందని మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు, ఎంపి అసదుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు. న్యాయమూర్తుల నియామకాలతోపాటు రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్న వారు కూడా రాజ్యాంగ ప్రాథమిక మూలాలపై మాట్లాడటాన్ని ఒవైసీ తూర్పారబట్టారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో పాల్గొంటూ మాట్లాడిన ఒవైసీ మైనార్టీలకు మోడీ ప్రభుత్వం ప్రత్యేకించి చేసిందేమీ లేదని ఆరోపించారు. అలాగే భారత్ చైనా సరిహద్దు ప్రాంత వాతావరణంపై ఆయన ఆందోలన వ్యక్తంచేసారు. రాజ్యాంగపదవుల్లో ఉన్నవారు కూడా ఇపుడు రాజ్యాంగం మౌలిక స్వరూపాలపై వ్యాఖ్యలుచేస్తున్నారని, న్యాయశాఖమంత్రి కొల్లిజియంపై వ్యాఖ్యలుచేసారని, జాతీయ న్యాయనియామకాల కమిషన్ బిల్లు ప్రవేశపెట్టినపుడు ఎంపిగా తానొక్కడిని మాత్రమే అభ్యంతరం చెప్పానని, రాజ్యాంగ మౌలికసూత్రాలకు వ్యతిరేకంగా ఉందని ఆనాడే చెప్పానన్నారు. ఇందిరాగాంధీనుంచి ప్రస్తుత పాలకులు పాఠం నేర్చుకోవాలని, ఆనాడు ఇందిర కూడా ఇదేవిధంగా న్యాయవ్యవస్థకూడా తనను అనుసరించాల్సిందేనన్నట్లు వ్యవహరించారని, ఇపుడు ప్రధానిమోడీ కూడా న్యాయవ్యవస్థ తనకు విధేయతగా ఉండాలని కోరుకుంటున్నారన్నారు. ఇపుడున్న పాలకులు కూడా ఆనాటి ఇందిర గాంధీ కాలాన్నే మళ్లీ అమలుకు తెస్తున్నారని విమర్శించారు. సుప్రీంకోర్టు హైకోర్టుల్లో న్యాయమూర్తుల నియామకాలపరంగా న్యావ్యవస్థ, కార్య నిర్వాహక వ్యవస్థలు రెండూ కూడా అంతర్యుద్ధంలో కొనసాగుతున్నాయని, మాటల యుద్ధంజరుగుతోందని ఒవైసీ ఆందోలన వ్యక్తంచేసారు. మోడీప్రభుత్వంమైనార్టీలసంక్షేమానికి ఏమీ చేయకపోగా మైనార్టీల బడ్జెట్‌ను 40శాతం తగ్గించిందని దుయ్యబట్టారు. జనాభాలో 19శాతంవరకూ మైనార్టీలున్నారని, రాష్ట్రపతిప్రసంగంలో కనీసం వారిగురించి ప్రస్తావన లేదన్నారు. బిల్కిస్ బానో కేసును ప్రస్తావించిన ఒవైసీ 20 ఏళ్లుగా ఆమె పోరాడుతున్నా ఆమెకు న్యాయం జరగలేదని ఎందుకంటే ఆమెపేరు బిల్కిస్ బానో కాబట్టేనని అన్నారు. ఇక భారత్‌చైనా సరిహద్దు ఉద్రిక్తతలపై మజ్లిస్ ఎంపి మాట్లాడుతూ ప్రభుత్వం చైనాకు భయపడుతోందని వెల్లడించారు. ప్రధాని చైనాపేరునుప్రస్తావించగలరా. 65 పెట్రోలింగ్ పాయింట్లలో ఇపుడు 26 పెట్రోలింగ్ పాయింట్లు భారత్ కోల్పోయిందని గుర్తుచేసారు. చైనా అంటే మీకు భయం పట్టుకుందని, సైనికదళాల ఉపసంహరణ జరుగుతోందని, ఉద్రిక్తతలను ఎప్పుడు తగ్గిస్తారని, సైనికదళాలను ఎప్పుడు మోహరించగలరని ప్రశ్నించారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 96, మృతి ఒకరు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,83,639

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి8:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 96 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,83,639 కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,51, 108మంది కోలుకోగా 1785 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,746కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,226కి చేరగా,79,88,724 మంది వరకు కోలుకున్నారు. 1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,946కి చేరింది. అందులో 67,57,153మంది కోలుకున్నారు. 71,578మంది మరణించారు. కర్ణాటకలో పాజిటీవ్ సంఖ్య 40,73. 077 చేరింది.

# జడ్జిలుగా మారిన రాజకీయ నేతలు

## నేతలుగా మారిన జడ్జీలు!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** మద్రాసు హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా జస్టిస్ లక్ష్మణ చంద్ర విక్టోరియా గౌరిని నియమించడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. గతంలో ఆమె బిజెపిలో ఉండటమే ఇందుకు కారణం. ఓ పార్టీలో నేతగా ఉన్న వ్యక్తిని జడ్జిగా నియమించడంపై వ్యతిరేకత వస్తోంది. అయితే ఇలా జరగడం మొదటిసారి కాదు. గతంలోనూ ఇలాంటి సందర్భాలు ఉన్నాయి. సిజెఐలుగా పనిచేసిన వాళ్లు కూడా ఎంపిలుగా ఎన్నికైన సందర్భాలు ఉన్నాయి. ఎమ్మెల్యేలుగా ఉన్న వాళ్లు హైకోర్టు జడ్జిలుగా బాధ్యతలు చేపట్టిన ఘటనలు ఉన్నాయి. రాజకీయాలు లేని చట్టం గుడ్డిది. చట్టం లేని రాజకీయాలు చెవిటివి అని ప్రముఖ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విఆర్ కృష్ణ అయ్యర్ అప్పట్లో చెప్పారు. ఆయన రాజకీయవేత్తగా మారిన న్యాయమూర్తి. తర్వాత న్యాయమూర్తిగా మారిన రాజకీయ నాయకుడు. సిపిఐ సభ్యునిగా మద్రాస్, కేరళ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. 1965 వరకు క్రియాశీల రాజకీయ నాయకుడిగా ఉన్నారు. 1968లో హైకోర్టు జడ్జి అయ్యారు. తర్వాత రాజకీయ మద్దతుతో అయిదేళ్లకే సుప్రీంకోర్టు జడ్జిగాను పనిచేశారు. జస్టిస్ బహరుల్ ఇస్లాం కూడా ఇలానే. 1962, 1968లో రాజ్యసభకు ఎన్నికయ్యారు. 1972లో ఎంపి పదవికి రాజీనామా చేశారు. గౌహతి హైకోర్టు జడ్జిగా బాధ్యతలు చేపట్టారు. మార్చి 1980లో రిటైర్ అయ్యాక మళ్లీ పాలిటిక్స్‌లోకి వచ్చారు. కానీ 9 నెలల తర్వాత ఆయన్ను సుప్రీంకోర్టు జడ్జిగా ఇందిరాగాంధీ ప్రభుత్వం నియమించింది. 1983లో కాంగ్రెస్ బీహార్ సిఎం జగన్నాథ్ మిశ్రాకు అనుకూలంగా తీర్పు ఇచ్చి మళ్లీ రాజీనామా చేశారు. అనంతరం రాజ్యసభకు నామినేట్ అయ్యారు. కెఎస్ హెగ్డే కాంగ్రెస్ నుంచి 1952, 1954లో రెండుసార్లు రాజ్యసభకు ఎన్నికయ్యారు. 1957లో ఎంపి పదవికి రాజీనామా చేసి మైసూరు హైకోర్టు జడ్జి అయ్యారు. తర్వాత 1967లో సుప్రీంకోర్టు జడ్జి అయ్యారు. ఆయనను, మరో ఇద్దరు సీనియర్ జడ్జిలను కాదని ఎఎన్‌రాయ్‌ను అప్పటి ఇందిరాగాంధీ ప్రభుత్వం ప్రధాన న్యాయమూర్తిగా నియమించడంతో 1973లో ఆ ముగ్గురూ రాజీనామా చేశారు. ఆ తర్వాత 1977లో హెగ్డే జనతాపార్టీ నుంచి ఎంపిగా పోటీ చేసి గెలిచారు. నాడు లోక్‌సభ స్పీకర్‌గానూ ఎన్నికయ్యారు. జస్టిస్ అఫ్తాబ్ అలం కాంగ్రెస్ ఉండేవారు. హైకోర్టు జడ్జిగా నియమితులయ్యాక పార్టీకి రాజీనామా చేశారు. జస్టిస్ ఎఫ్ఐ రెబెల్లో 1996లో జనతా పార్టీ నుంచి గోవా ఎమ్మెల్యేగా పనిచేశారు. ఆ సమయంలోనే బాంబే హైకోర్టు జడ్జిగా నియమితులయ్యారు.

2010, 11లో అలహాబాదు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయ్యారు. జమ్మూకాశ్మీర్ హైకోర్టు జడ్జి హస్తయిన్ మసూది తన పదవీ విరమణ తర్వాత నేషనల్ కాన్ఫరెన్స్ అభ్యర్థిగా అనంత్ నాగ్ లోక్‌సభ సీటు నుంచి పోటీచేశారు. జస్టిస్ ఎమ్ తిప్పే, జస్టిస్ విజయ్‌బహుగుణ, జస్టిస్ ఎం. రామగోయిస్, జస్టిస్ రాజేందర్ సచర్ తదితరులు హైకోర్టు జడ్జిలుగా రిటైర్ అయ్యాక రాజకీయాల్లోకి వచ్చారు. సుప్రీంకోర్టు సిజెఐలుగా పదవీ విరమణ పొందిన తర్వాత జస్టిస్ రంగనాథ్‌మిశ్రా, రంజన్‌గగోయ్ రాజ్యసభకు నామినేట్ అయ్యారు.


## కేంద్ర బడ్జెట్‌పై మోడీ, నిర్మలమ్మలకు సత్కారం

## నిరుపేదల బడ్జెట్ ప్రవేశపెట్టారని బిజెపి పార్లమెంటరీపార్టీ ప్రశంసలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** సామాన్య మధ్యతరగతి వర్గాలకు మేలుచేసే బడ్జెట్‌నుప్రవేశపెట్టారని భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ప్రధానిమోడీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లకు అభినందన కార్యక్రమం నిర్వహించింది. 23:24 బడ్జెట్ నిరుపేదల బడ్జెట్ అని సమ్మిళితమైన బడ్జెట్ అని బిజెపి వెల్లడించింది. పార్టీ చీఫ్ జెపి నడ్డా ఆధ్వర్యంలోప్రధాని మోడీని ప్రత్యేకించి రూపొందించిన గజమాలతో సత్కరించారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్‌జోషి సీతారామన్‌ను అభినందిస్తూ సమ్మిళితమైన సమతులత్యత కలిగిన బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని అభినందించారు. బిజెపి పార్లమెంటరీ పార్టీ ఈ ప్రత్యేక సత్కారసభను నిర్వహించింది. సమాజంలోని ప్రతి ఒక్క విభాగాన్ని పరిగణనలోనికి తీసుకుని ప్రత్యేకించి అణగారిన వర్గాలు, నిరుపేదలకు మేలుచేసే బడ్జెట్‌ను రూపొందించారని ప్రధాని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పార్టీ ఎంపిలు కూడా తమతమ నియోజకవర్గాల్లో బడ్జెట్‌పై ప్రజలకు అవగాహన కల్పించే ప్రచారంచేయాలని సూచించారు. ఎప్పుడు బడ్జెట్‌ప్రవేశపెట్టినా కొందరు ప్రతికూలంగా మాట్లాడతారని,ఈ ఏడాది బడ్జెట్‌ను బిజెపి సిద్ధాంతాలను వ్యతిరేకించేవారు కూడా ప్రశంసించారని మోడీ అన్నారు. ఎన్నికలకోసమే రూపొందించిన బడ్జెట్ అన్న విపక్షాల విమర్శలనుప్రధాని కొట్టివేసారు. తొమ్మిది రాష్ట్రాల్లో ఈ ఏడాది



అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయని, వచ్చే ఏడాదే పార్లమెంటు ఎన్నికలు జరగనుండటంతో ఓటు బ్యాంకుకోసమే ఈ బడ్జెట్ తెచ్చారన్న ప్రధాన విపక్షాల విమర్శలను మోడీ ఖండించారు. ప్రజలతో మన పార్టీ ఎంపిలు నేరుగా ముఖాముఃః నిర్వహించినట్లయితే ప్రభుత్వంపై వ్యతిరేకత అనేదే కనిపించదని అన్నారు. అందరూ తమతమ నియోజకవర్గాలలో పర్యటించి ప్రజలతో నేరుగా ముఖాముఃః నిర్వహించాలనిసూచించారు. అలాగే నియోజకవర్గాల్లో ఎంపి క్రీడా పోటీలనునిర్వహించాలని కూడా మోడీ సూచించారని మంత్రి ప్రహ్లాద్‌జోషి ఈసందర్భంగా వెల్లడించారు.



## రాజ్యసభలో విపక్ష సభ్యుల వాకౌట్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** ఆదాని వ్యవహారంపై సంయుక్తపార్లమెంటరీ కమిటీ విచారణ లేదా సుప్రీంకోర్టు న్యాయమూర్తిచేత విచారణజరిపించాలంటూ పట్టుబడుతున్న విపక్షాల్లో కొన్ని బుధవారం రాజ్యసభలో బాయ్‌కాట్‌చేసాయి. ఆమ్ ఆద్మీపార్టీ, శివసేన థాకరే వర్గం, భారత రాష్ట్రసమితికి చెందిన ఎంపిలు వాకౌట్‌చేసారు. ఎంపిలు ఇచ్చిన వాయిదా నోటీసులను రాజ్యసభ ఛైర్మన్ అనుమతించకపోవడంతో సభ్యులు వాకౌంట్‌చేసారు. సభ ప్రారంభం కాగానే రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్‌ధంకర్ మాట్లాడుతూ బిఆర్‌ఎస్‌సభ్యులు కేశవరావు, ఆప్ సభ్యుడు సంజయ్‌సింగ్,శివసేనసభ్యులు సంజయ్‌రౌత్, ప్రియాంక చతుర్వేదిలనుంచి రూల్ 267 కింద నోటీసులు అందాయని వాటిని అనమతించడంలేదని ప్రకటించారు. దీనిపై కేశవరావు వెంటనే లేచి నిలుచుని తన అభ్యంతరానిన తెలిపారు. ఆదాని అంశాన్ని సభలో లెవనెత్తే ప్రయత్నంచేసిన ఆప్ ఎంపి సంజయ్‌సింగ్ నోటీసును కూడా తిరస్కరించడంపై ఆయన అభ్యంతరం వ్యక్తంచేసారు. దీనితో బిఆర్‌ఎస్, సే, ఆప్ సభ్యులు సభనుంచి వాకౌట్‌చేసారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ ప్రారంభించిన సభలో జీరో అవర్, ప్రశ్నోత్తరాల సమయాన్ని రద్దుచేసారు. విరామంబ్రేక్‌లేకుండానేసభను కొనసాగించారు.నలుగురు సభ్యులు ఇచ్చిననోటీసులను క్షుణ్ణంగాపరిశీలించానని ఈ నోటీసులు ఒక క్రమంలో లేవని అందువల్లనే వాటిని అనుమతించలేనని ఛైర్మన్ చెప్పారు. ముందురోజుసభలో మీరుచేసిన వ్యాఖ్యలు ఉద్రేకపూరితమైన మీ బాడీలాంగ్వేజ్ దురదృష్టకరమైన సంఘటన అని కేశవరావుపేర్కొన్నారు. ఛైర్మన్‌ధంకర్ మాట్లాడుతూ మనం ప్రజలకు తప్పుడు సంకేతాలు పంపిస్తున్నామని, ఇది ప్రజాస్వామ్యంలో ఎంతో ప్రమాదకరమని, ఆ ఆవేశం సహించలేనిదన్నారు. ప్రతిరోజు ఉదయం సభా కార్యకలాపాలుఒక ఆర్డర్‌లో రావడంలేదని, ఇదొక వ్యూహంగా నడుస్తోందని ఛైర్మన్ వెల్లడించారు. ఆప్ బిఆర్‌ఎస్ సభ్యులు సభలో లేచి నిలుచుని ప్రధాని సభకు రావాలని, జవాబు ఇవ్వాలి, జెపిసి లేదా దర్యాప్తునకు ఆదేశించాలంటూ నినాదాలుచేసారు. ఆ తర్వాత ఈ పార్టీలసభ్యులందరూ పార్లమెంటులోని గాంధీ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఆదాని వ్యవహారంపైనే ఉభయసభలు కొనసాగడంతో సభను వాయిదా వేయకతప్పలేదు.


## ప్రపంచదేశాల్లో 67.66 కోట్లకు పెరిగిన కరోనా కేసులు

## 67.74 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, ఫిబ్రవరి 8:** ప్రపంచదేశాల్లో కరోనాకేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. బుధవారం నాటికి మొత్తం 67.66 కోట్లమందికి కరోనాసోకి 67.74 లక్షలమంది చనిపోయారు. మరో 41,149 మంది పరిస్థితి విషమించింది. రికవరీలు 64.92 కోట్లవరకూ నమోదుకాగామరో 2.07 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోఫ్ దేశాల్లో మొత్తం కరోనా సోకి వారిలో 24.51 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.09 లక్షలమంది చనిపోయారు. మరో 6459 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 24.08 కోట్లకుపైగా నమోదుకాగా మరో 22.73 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 12.37 కోట్లకుపైగా నమోదుకాగా 16.01 లక్షలమంది చనిపోయారు. మరో 8090 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.87 కోట్లకుపైగా నమోదుకాగా మరో 33.68 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుత ోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.33 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.32 లక్షలమందిచనిపోయారు. మరో 15,752 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.78 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.77 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 13.48 లక్షలమందిచనిపోయారు. మరో 10,233 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.59 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,63,513 మందిపరిస్థితి పూర్తి ఆందోళనకరంగా ఉన్నట్లు తేలింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా కేసులున్నాయి. వారిలో 2,58,534 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,57,737 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.39 కోట్లమందికి కరోనాసోకి 25,471 మందిచనిపోయారు.

## గోల్‌కీపర్ కన్నుమూత

**టర్కీ, ఫిబ్రవరి 8:** టర్కీ, సిరియా దేశాల్లో సంభవించిన భూకంపం ధాటికి వేలాది మంది మృత్యువాత పడ్డారు. సోమవారం సంభవించిన భూప్రకంపనల్లో వందలాది భవనాలు కుప్పకూలగా, వాటి శిథిలాల కింద వేలాది మంది చిక్కుకుపోయారు. ఇప్పటికి రెస్క్యూ బృందం శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటకు తీస్తున్నారు. ప్రస్తుతం భూకంపం సంభవించిన ప్రాంతంలో ఎక్కడ చూసినా ఆర్తనాదాలు, రోదనలే. ఇదిలా ఉండగా, టర్కీకి చెందిన 28యేళ్ల ఫుట్‌బాలర్ గోల్‌కీపర్ అహ్మత్ ఎయుప్ తుర్క్‌స్లాన్ మృత్యువాత పడ్డాడు. శిథిలాల కింద చిక్కుకున్న ఎయుప్ కన్నుమూసినట్లు యేని మాలత్యాస్పోర్ ఫుట్‌బాల్ క్లబ్ తన ట్విట్టర్‌లో ధృవీకరించింది. మాకు ఇది విషాదకర వార్త. గోల్ కీపర్ ఎయుప్ తుర్క్‌స్లాన్ మృత్యువాత పడ్డాడు. శిథిలాల కింద చిక్కుకున్న అతన్ని రక్షించలేకపోయాం. అతని



ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాం అంటూ ట్వీట్ చేసింది. 2011లో కెరీర్ ప్రారంభించిన ఎయుప్ తుర్క్‌స్లాన్ అన్ని క్లబ్‌లకు కలిపి 80 మ్యాచ్‌ల్లో గోల్‌కీపర్‌గా వ్యవహరించాడు. ఇక ఘనాకు చెందిన మరో ఫుట్‌బాలర్ క్రిస్టియన్ అట్సూ మాత్రం ప్రాణాలతో బయటపడినట్లు టర్కిష్ ఫుట్‌బాల్ సూపర్ లీగ్ క్లబ్ పేర్కొంది.

## హజ్ యాత్ర చేస్తూ పాకిస్థాన్‌కు చేరిన



## భారతీయుడికి ఘన స్వాగతం

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 8:** పవిత్ర మక్కా దర్శనానికి కాలినడకన హజ్ యాత్ర చేస్తున్న షిహాబ్ చొత్తుర్ అనే భారతీయుడు సౌదీ అరేబియా మార్గంలో పాకిస్థాన్‌లోకి ప్రవేశించాడు. ఈ యాత్ర కోసం అతను పాకిస్థాన్ వీసా కోసం దరఖాస్తు చేసుకున్నాడు. మొదట తిరస్కరించిన పాక్ అధికారులు అక్కడి సుప్రీంకోర్టు జోక్యంతో వీసా మంజూరు చేశారు. తన యాత్రను పూర్తి చేయాలనే సంకల్పంతో 29 ఏళ్ల షిహాబ్ వాఘా సరిహద్దు గుండా పాక్ చేరుకున్నాడు. షిహాబ్ తరఫున పాక్ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసిన సర్వర్ తాజ్ భగత్ సింగ్ మెమోరియల్ ఫౌండేషన్ పాకిస్థాన్ ఛైర్మన్ ఇంతియాజ్ రషీద్ ఖురేషీ అతనికి స్వాగతం పలికారు. మక్కాకు తన ప్రయాణాన్ని కొనసాగించేందుకు వీసా లభించినందుకు షిహాబ్ చాలా సంతోషంగా ఉన్నారని ఖురేషి తెలిపారు. కేరళకు చెందిన షిహాబ్‌చాలా సంతోషంగా ఉన్నారని ఖురేషీ తెలిపారు. కేరళకు చెందిన షిహాబ్ గత ఏడాది అక్టోబర్‌లో తన స్వరాష్ట్రం నుంచి వాఘా సరిహద్దు వరకు కాలినడకన 3,000 కిలోమీటర్ల ప్రయాణం ప్రారంభించాడు. వీసా లేనందున అక్కడ పాకిస్తాన్ ఇమ్మిగ్రేషన్ అధికారులు అతన్ని అడ్డుకున్నారు. తాను కాలినడకన హజ్ యాత్ర చేస్తున్నానని వారికి చెప్పాడు. ఇప్పటికే 3 వేల కిలోమీటర్లు ప్రయాణించానని మానవతా దృక్పథంతో దేశంలోకి ప్రవేశించడానికి అనుమతించాలని షిహాబ్ ఇమ్మిగ్రేషన్ అధికారులను వేడుకున్నాడు. ఇరాన్ మీదుగా సౌదీ అరేబియా చేరుకోవడానికి రవాణా వీసా కావాలని కోరాడు. అతని తరఫున కొందరు కోర్టును ఆశ్రయించడంతో వీసా మంజూరైంది.

## రేపిస్టుకి 36 యావజ్జీవాలు విధించిన లండన్ కోర్టు!

**లండన్, ఫిబ్రవరి 8:** అత్యాచారం కేసుల్లో ఓ వ్యక్తికి న్యాయ మూర్తి ఏకంగా 36 యావజ్జీవ కారాగార శిక్షలు విధించడం సంచలనమైంది. ఈ సంఘటన లండన్‌లో చోటు చేసుకుంది. ఈ శిక్ష వేసిన న్యాయ మూర్తి భారత సంతతి వ్యక్తి కావడం గమనార్హం. మాజీ పోలీసు అధికారి అయిన డేవిడ్ కారిక్ (48) మహిళలపై అత్యాచారం కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. 2003 నుంచి 2020 వరకు 12 మంది మహిళలపై అత్యాచారం లేసి, వారిని హింసించాడు. అతను మొత్తంగా 48 అత్యాచారాలు సహా 71 లైంగిక నేరాలకు పాల్ప డినట్లు రుజువైంది.

ఈ నేరాలన్నీ నిరూపితం అవడంతో లండన్‌లోని సౌత్ వార్క్ క్రౌన్ కోర్టు న్యాయమూర్తి పరమ్ జిత్ కౌర్ ఈ కేసుల్లో అతనికి శిక్ష ఖరారు చేశారు. దోషికి ఏకంగా 36 యావ జ్జీవ కారాగార శిక్షలు విధిస్తూ తీర్పునిచ్చారు. పైగా, అన్ని శిక్షలు ఏకకాలంలో అనుభవించాలని స్పష్టం చేశారు. 30 ఏళ్ల జైలు జీవితం గడిపిన తర్వాతే పెరోల్‌కు అనుమతి ఉంటుందన్నారు.

## పవర్‌బాల్ లాటరీలో 6250 కోట్ల బహుమతి!

**కాలిఫోర్నియా, ఫిబ్రవరి 8:** ఒక్క లాటరీ టికెట్ సామాన్యుడి జీవితాన్ని తారుమారుచేస్తుందనడానికి అమెరికాలోనిర్వహించిన పవర్‌బాల్ లాటరీ ప్రత్యక్ష ఉదాహరణ. ఈ లాటరీలో 6250 కోట్ల రూపాయలు గెలుచుకుని ఒక వ్యక్తి విజేతగా నిలిచాడు. వాషింగ్టన్ రాష్ట్రానికి చెందిన ఒక వ్యక్తికి 754.6 మిలియన్ డాలర్ల అంటే 6250 కోట్ల రూపాయలు సొమ్మును సొంతంచేసుకన్నాడు. పవర్‌బాల్ లాటరీ గేమ్‌లో ఈమొత్తం గెలిచాడు. ఆతడు కొనుగోలుచేసిన టికెట్లలో ఒకదానిమొత్తం ఆరునంబర్లుతో



సరిపోలాయని దీనిమొత్తం విలువ 754.6 మిలియన్‌లు ఉంటుందని లాటరీ నిర్వాహకులే ప్రకటించారు. విజేత ఎవరన్నది మాత్రం కంపెనీ వెల్లడించలేదు. ఈ మొత్తాన్ని విజేతకు విడతలవారీగా అందిస్తారు. తొలుత కొంత చెల్లించి మిగిలినమొత్తం 29 ఏళ్లపాటు దశలవారీగాచెల్లిస్తారు. ఏడాదికి ఐదుశాతం వడ్డీకూడా కలుపుతారు. అందుకు అంగీకరించకపోతే 754.6 మిలియన్ డాలర్లను కాస్తాయ407.2 మిలియన్ డాలర్లకు తగ్గించి విజేత చేతికి ఒకేసారి అందిస్తారు. అమెరికా లాటరీ చరిత్రలో ఇది తొమ్మిదో అతిపెద్ద లాటరీ అని నిర్వాహకులు తెలిపారు.

ఇదే లాటరీలో టెక్సాస్‌కు చెందిన వ్యక్తికి రెండుమిలియన్ డాలర్లు, మిచిగాన్ న్యూయార్క్‌లకు చెందిన మరో ఐదుగురికి మిలియనన డాలర్లచొప్పున లాటరీ వచ్చింది. ప్రస్తుతం ఇది 34వ లాటరీకాగా నవంబరునుంచి ది పెరుగుతూ వస్తోందని పవర్‌బాల్ వెల్లడించింది. లాటరీ టికెట్‌దర రెండు డాల్లు గేమ్ ఆడేవారు తెలుపు బంతులకోసం ఒకటినుంచి 69 వరకూ ఐదు సంఖ్యలను ఎంచుకుంటారు. జాక్‌పాట్ గెలవాలంటే మొత్తం ఐదు తెలుపుబంతులు, ఎరుపుంగు పవర్‌బాల్‌ల సంఖ్యతోసరిపోలాలి.

గ్రాండ్‌ప్రైజ్‌కాకుండా సరిపోయే బాల్స్ ఆధారంగా నాన్‌జాక్‌పాట్‌లోను పవర్‌బాల్ బహుమతిని గెలుచుకోవచ్చు. నాలుగు డార్లనుంచి మిలియన్ డాలర్లవరకూ ఈ బహుమతులుంటాయి. గత ఏడాది నవంబరు ఏడున అత్యధికంగా 2.04 బిలియన్ డాలర్లు బహుమతిని కాలిఫోర్నియా వ్యక్తం గెలిచాడు. ఇప్పటివరకూ పవర్‌బాల్ లాటరీలో ఇదే అత్యధిక మొత్తం.

# చేనేతల జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు కృషి:

## ఆప్కో ఛైర్మన్ గంజి చిరంజీవి

**మంగళగిరి, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆశయసాధనకు అనుగుణంగా రాష్ట్రంలోచేనేతల జీవనప్రమాణాలు పెంపొందించేందుకు కృషిచేస్తానని ఆప్కో ఛైర్మన్ గంజి చిరంజీవి స్పష్టంచేశారు. మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని ఎర్రబాలెం వద్ద గల ఆప్కో డిఎంఓ కార్యాలయం, ఆప్కో గోదామును బుధవారం సాయంత్రం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గోదాములోని వస్త్ర నిల్వలను పరిశీలించారు. వస్త్రాల నాణ్యతను స్వయంగా పరిశీలించి, ఎళ్ళ తరబడి చీరలు, ఇతర వస్త్రాలు ఎందుకు నిల్ల ఉన్నాయని అధికారులను ప్రశ్నించారు. విలువైన చేనేత వస్త్రాలను జాగ్రత్తగా భద్రపరచాలని, గోదామును పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం లివరీ గోదామును పరిశీలించి స్టాకు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిరంజీవి విలేకర్లతో మాట్లాడుతూ చేనేత కళాకారులు నేసిన వస్త్రాలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించి, కార్మికులకు నిరంతర ఉపాధి అందించడమే లక్ష్యంగా ఆప్కో ఆవిర్భవించిందన్నారు. సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తన సుదీర్ఘ పాదయాత్రలో చేనేత కార్మికుల జీవన స్థితిగతులను స్వయంగా చూచి చలించిపోయి చేనేతకు పూర్వవైభవం తీసుకురావాలనే తలంపుతో నేత కార్మికుల సంక్షేమానికి పాటుపడుతునా న్నరని చెప్పారు. దేశంలో ఏప్రభుత్వము చేయని విధంగా నవరత్నాల పథకంలో మిగతా వర్గాల కంటే ఎక్కువగా చేనేత కార్మికులకు అత్యధికంగా నేతన్ననేస్తం పేరిట ప్రతి సంవత్సరం రూ. 24వేలు చొప్పున ఆర్థికసాయం అందిస్తున్నారని తెలిపారు. సీఎం ఆశయాలకు అనుగుణంగా ఆప్కో ద్వారా చేనేత కార్మికులకు నిరంతర ఉపాధి కల్పించడంతోపాటు వారి జీవన స్థితిగతులను మెరుగు పరిచేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తానన్నారు. ప్రైవేటు వ్యాపారులకు ధీటుగా ఆపో z షోరూంలను అభివృద్ధిచేసి, వినియోగదారులకు నాణ్యమైన, మన్నికతో కూడిన వస్త్రాలను అం దించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆధునికతను అంది పుచ్చుకుంటూ మగ్గంపై నూతన డిజైన్లు ఆవిష్కరించే విధంగా చేనేత కార్మికులకు అవగాహన కల్పిస్తామన్నారు. నేత కళాకారులకు నిరంతర ఉపాది కల్పించేందుకు భారతీయ సంస్కృతిలో భాగమైన చేనేత వస్త్రా లను ప్రతిఒక్కరూ ధరించాలని ఛైర్మన్ చిరంజీవి విజ్ఞప్తిచేశారు. కార్య క్రమంలో ఆప్కో డిఎంఓ ఉమాశంకరరావు, లివరీ మార్కెటింగ్ ఆఫీసర్ నాగేశ్వరరావు, గోదాము ఇన్‌చార్జీ దామర్ల వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.





# జిఓ నం1 లోకేష్ పాదయాత్రకు అడ్డుకాదు!

## - త్రికోణ రాజకీయ సమరంలో వైఎస్సార్సీదే గెలుపు

## -వైసిపి సోషల్ జస్టిస్ అడ్వైజర్ జూపూడి ప్రభాకర్‌రావు

**తిరుపతి ప్రెస్‌క్లబ్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** యువగళం' పేరుతో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న పాదయాత్రకు జీఓ నెం:1 ఏ రకంగానూ అడ్డుకాదని వైసిపి పార్టీకి చెందిన సోషల్ జస్టిస్ అడ్వైజర్ జూపూడి ప్రభాకర్‌రావు అన్నారు. బుధవారం సాయంత్రం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాదయాత్ర ఎవరైనా చేసుకోవచ్చు. కానీ.. జీఓ నెం:1 ప్రకారం బహిరంగ సభలు పెట్టకూడదు. ఈ నియమం ప్రతిపక్షాలకే కాదు తమ అధికార పార్టీకైనా వర్తిస్తుందని స్పష్టం చేశారు. ఎస్సీలకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగింది మాత్రం వైసిపి ప్రభుత్వంలోనేనన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో తాను ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఉన్న సమయంలో కొంతమేర ఎస్సీలకు లబ్ది చేరూరిందని, అయితే ఒక్కో ప్రభుత్వంలో పాలసీలు ఒకలా ఉంటాయి. అంతేకానీ గత ప్రభుత్వ పాలసీలు ఈ ప్రభుత్వం కొనసాగించాలనే నియమం ఎక్కడా లేదన్నారు. ఎస్సీలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగటానికి సబ్ ప్లాన్‌ను 10 సం॥లు పొడిగించిన ఘనత సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు.

గత టిడిపి పాలనలో ఎస్సీలకు జరిగిన లబ్ధి నామమాత్రమేనని, వైసిపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ఎస్సీలకు వివిధ రూపాల్లో 18 వేల కోట్ల రూ॥ల లబ్ధి చేకూర్చడం జరిగిందన్నారు. రాష్ట్రంలో త్రికోణ రాజకీయ సమరం జరుగుతోందన్నారు. ఇప్పుడు లోకేష్ యువగళం పేరుతో పాదయాత్ర చేస్తున్నారని, త్వరలో పవన్ వారాహి'తో మరో యాత్ర చేయబోతున్నారని, ఆ తరువాత చంద్రబాబునాయుడు మరో కార్యక్రమంతో ముందుకు రాబోతున్నారన్నారు. ఎవరెన్ని విన్యాసాలు చేసినా జగన్ అనే సింహం సింగిల్‌గానే వస్తుందన్నారు. 2024 ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపిలు కలిసి వచ్చినా అంతిమంగా గెలిచి అధికారం చేపట్టబోయేది మాత్రం వైసిపినేనని జోస్యం చెప్పారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ నాయకులు ఎంవిఎస్. మణి, తలారి రాజేంద్ర, ఎస్వీయూ పాలకమండలి సభ్యుడు మల్లారపు మధు, కుమార్, శ్రీనివాసులు, హరి, రాజశేఖర్, నవీన్, ముని, బాల, ప్రమీల, హేమ, తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ ఎడిటర్ ఎబికె ప్రసాద్‌కు రాజారామ్‌మోహన్‌రాయ్ పురస్కారం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి8:** జర్నలిజం రంగంలో అత్యుత్తమమైన సేవలు అందించినందుకు ప్రతిష్ఠాత్మకమైన రాజా రామ మోహన్‌రాయ్ అవార్డుకు డాక్టర్ ఏబికె ప్రసాద్‌ను ఎంపిక చేసినట్లు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఏబికెగా ప్రసిద్ధి చెందిన డాక్టర్ అన్నే భవానీ కోటేశ్వర ప్రసాద్ పాత్రికేయ రంగంలో 75 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం కలిగియున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వెలువడిన ప్రధాన పత్రికలకు సంపాదకులుగా పనిచేసిన అరుదైన గౌరవం వీరికి దక్కింది. 2004-09 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార భాష సంఘం అధ్యక్షులుగా కూడా ఏబికె పనిచేశారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్‌పర్సన్ జస్టిస్ రంజనా ప్రకాశ్ దేశాయ్ నేతృత్వంలోని కమిటీ ఈ అవా ర్డును ప్రకటించింది. ఫిబ్రవరి 28న డిప్యూటీ స్పీకర్ హాల్, కాన్‌స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా, రఫీ మార్గ్, ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డు ప్రధానోత్సవం జరుగుతుంది.

# పర్యాటక శాఖ అభివృద్ధిపై మంత్రి రోజా సమీక్ష

**సచివాలయం. ఫిబ్రవరి 8. ప్రభాతవార్త.** రాష్ట్ర పర్యాటక శాఖ అభివృద్ధిపై ఆ శాఖ అధికారులతో రాష్ట్ర పరా ్యటక శాఖ మంత్రి ఆర్కే రోజా బుధవారం సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న ప్రాజెక్టు వివరాల స్దితిగతులతో పాటు రాష్ట్రంలో వివిధ అనువైన పర్యాటక అభివృద్ధి స్దలాలపై అధికారులతో చరి ్చంచారు. ప్రస్తుతం జరుగుతున్న పర్యాటక అభివృద్ది ప్రాజెక్టుల టెండర్స్ స్దితిగతులను సమీక్షించారు. ప్రజా ప్రతినిదులు ఇచ్చిన ప్రతిపాదనలను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. దర్శనీయ ప్రదేశాల పర్యాటక అభివృద్దిపై సమీక్షించి దానికి సంబంధించి సమస్య పరిష్కార మార్గాలను సూచించారు. పరా ్యటక అభివృద్ది ప్రాజెక్టుల టెండర్స్ స్దితిగతులను సమీక్షించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పధకం కింద రాష్టం నుండి పంపిన ప్రతిపాదన వివరాలు, అమోదించిన ప్రాజెక్టుల వివరాలపై చర్చించారు. కేంద్ర ప్రభుత్వం దగ్గర నిలిచిన ప్రాజెక్టులను వెంటనే సంబంధించిన అధికారులతో చరి ్చంచి ఆమోదించేలా చూడాలని సూచించారు. రాష్టంలో పర్యాటక అభివృద్ధికి అందర ం కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో పర్యాటక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రజత భార్గవ, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కన్నబాబు, పర్యాటక అభివృద్ధి అథారిటి డిపూ ్యటీ సిఈఓ రాముడు, పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ గోవిందరావు, భవాని ఐలా ండ్ అభివృద్ధి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బలరాం రెడ్డి మరియు పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ జనరల్ మేనేజర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# సంక్షోభంలో వ్యవసాయ రంగం

## రియల్ ఎస్టేట్ వ్యాపారానికి సహకార రంగ స్థలాలు - రైతుకు ఉరితాడు కానున్న వ్యవసాయ మీటర్లు - కృష్ణాపురంలో రైతులతో నారా లోకేష్

**చిత్తూరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో వ్యవసాయ రంగం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుందని జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధ్వజమెత్తారు. యువగళం పాదయాత్రలో భాగంగా బుధవారం నారా లోకేష్ చిత్తూరు రూరల్ మండలంలో రైతులతో ముఖా ముః కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారా లోకేష్ రైతులతో మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో చిత్తూరులోని రెండు సహకార సంస్థలు మూతపడ్డాయని ఆరోపించారు. సిఎంగా చంద్రబాబునాయుడు వున్న సమయంలో చిత్తూరు చక్కెర ఫ్యాక్టరీలో చెరకు క్రషింగ్ జరిగేదని అయితే ఇప్పుడు మూసివేశారన్నారు. అలాగే చిత్తూరు డైరీ సైతం ఇదే పరిస్థితి ఎదుర్కొంటుందన్నారు. చిత్తూరు జిల్లాలో పాడి, చెరకు రైతుల సంక్షేమం కోసం తెలుగుదేశం ప్రభుత్వం వారి లబ్ది కోసం పలు పథకాలను అమలు చేసిందన్నారు. ప్రస్తుతం మూత పడిన సహకార సంస్థల స్థలాలు విలువైనవి కావడంతో ఆ స్థలాలను సిఎం వైఎస్ జగన్ బినామీలు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి కోట్లు దండుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. చిత్తూరు సహకార చక్కెర ఫ్యాక్టరీలో బైప్రొడక్ట్స్ ఉత్పత్తి చేస్తే లాభాల బాట పడుతుందన్నారు.



ప్రపంచంలో ఏ దేశంలోనైనా వ్యవసాయం లాభసాటి కాదనే విషయం తెలుసు అన్నారు. వ్యవసాయ రంగంపై ప్రభుత్వాలు ఇచ్చే సబ్సిడీలతోనే రైతులకు కొంత లబ్ది జరుగుతుందన్నారు. అయితే ఇక్కడ సిఎం వైఎస్ జగన్ రైతులకు సబ్సీడీలను ఇవ్వకుండా మోసం చేస్తున్నా రన్నారు. అలాగే వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించి రైతులు ఉరి వేసుకొనేలా సిఎం వైఎస్ జగన్ చేస్తున్నాడని ఆరోపించారు. గతంలో ఒక గ్యాస్ సిలెండర్ 250 రూపాయలు వుండేదని ప్రస్తుతం ఒక సిలెండర్ ధర 1,150 రూపాయలకు చేరిందన్నారు. సబ్సిడీలను రద్దు చేస్తే రేపు వ్యవసాయ మీటర్ల పరిస్థితి సైతం ఇలాగే వుంటుందని ఆయన ధ్వజమెత్తారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జిల్లాకు సాగు, మంచినీరు సరఫరా చేయడానికి పలు ప్రాజెక్టులు మంజూరు చేయడం జరిగిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం మంజూరు చేసిన హంద్రీ-నీవా ప్రాజెక్టు పనులు చేపట్టడం లేదని ఆయన ఆరోపించారు. ఈ ప్రభుత్వానికి వ్యవసాయం, రైతులు అంటే గిట్టదన్నారు. చంద్రబాబునాయుడు వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించి రైతుకు న్యాయం చేశారన్నారు. రైతుకు సబ్సిడీ ఇచ్చే పథకాలకు ప్రస్తుత ప్రభుత్వం పంగనామాలు పెట్టిందన్నారు. డ్రిప్ ఇరిగేషన్‌ను ఈ ప్రభుత్వం చంపేసిందని, రైతులకు సబ్సిడీలో పరికరాలు అందించడం లేదని ధ్వజమెత్తారు. సిఎం వైఎస్ జగన్ పాదయాత్రలో రైతుల కష్టాలను తెలుసుకొని పరిష్కరించకపోగా ప్రస్తుతం రైతుకు కొత్త కష్టాలు తెచ్చిపెడుతున్నారని ఆరోపించారు. సిఎం వైఎస్ జగన్ పాదయాత్రలో ప్రతి పంటకు గిట్టుబాటు ధర, ప్రతి నియోజకవర్గంలో భూసార పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేస్తామని చెప్పారని అయితే ఇప్పటి వరకు ఏ ఒక్క హామీ అమలు చేయలేదన్నారు. రైతు ఆత్మహత్యలో రాష్ట్రం దేశంలో మూడవ స్థానంలో వుందన్నారు. సిఎం వైఎస్ జగన్ అనుసరిస్తున్న వ్యవసాయ వ్యతిరేక విధానాలతోనే రైతులు ఆత్మహత్య చేసుకొంటున్నారన్నారు. పంటకు గిట్టుబాటు ధర లభించనపుడు ప్రభుత్వం కొంత, ఫ్యాక్టరీలు కొంత ఇచ్చి రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. అయితే ప్రస్తుతం ఇటు ప్రభుత్వం, అటు ప్రైవేటు ఫ్యాక్టరీలు ఏ ఒక్కటి రైతులను పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ బిఎన్. రాజసింహులు, జిల్లా పార్టీ అధ్యక్షుడు పులివర్తినాని, మాజీ మేయర్ కఠారి హేమలత, జిల్లా దేశం ఉపాధ్యక్షుడు కాజూరు బాలాజీ, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రప్రకాష్, జిల్లా దేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రానున్నది హస్తం పాలనే - వైఎస్సార్సీ పని అయిపోయింది

## - ఆరు సూత్రాలతో అభివృద్ధి - గెలుపు గుర్రాలకే టిక్కెట్లు: కాంగ్రెస్ పార్టీ మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి

**ముదిగుబ్బ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ మీడియాఛైర్మన్ తులసిరెడ్డి ధీమా వ్యక ్తం చేశారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ నిషార్‌అహమ్మద్ స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి పార్టీ పని అయిపోయిందని, రానున్న రోజుల్లో జగన్ జైలుకు పోవడం ఖాయమని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు జగన్ ప్రభుత్వం పట్ల తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారన్నారు. జగన్ సర్కార్‌లో రాష్ట్రం అవినీతి, అరాచక, మద్యం, గంజాయి, జూదం, డ్రగ్ ఆంధ్రప్రదేశ్‌గా మారిపోయిందన్నారు. ల్యాండ్, శ్యాండ్, వైన్, బియ్యం, ఎర్రచందనం మాఫియాలు రాష్ట్రంలో రాజ్యమేలుతున్నాయన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం వచ్చే రోజులు దగ్గరున్నాయన్నారు. వైకాపా నాయకులు, కార్యకర్తలు అతిత్వరలోనే కాంగ్రెస్ పార్టీలోకి తిరిగి రావాలని వైసిపిలోని నాయకులు స్వగృహ ప్రవేశం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు సూత్రాల కార్యక్రమం అమలు చేసి దేశాభివృద్ధికి పాటుపడతామన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తప్పా గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందవన్న విషయం ప్రజలకు తెలుసన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిరుపేద కుటుంబాలకు నెలకు 6 వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామన్నారు. సంజీవని లాంటి ప్రత్యేకహోదా అమలుతో పాటు రాయలసీమకు ఉత్తరాంధ్రకు ప్రత్యేక తరహా



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తులసిరెడ్డి

అభివృద్ధి ప్యాకేజి అమలు చేస్తామన్నారు. వివేకా హత్య కేసులో సూత్ర, పాత్రదారులు ఎవరున్నారన్న విషయం ప్రజలందరికి తెలుసన్నారు. ఈ రోజు వివేకా సిబిఐ కేసును మన రాష్ట్రం నుండి పొరుగు రాష్ట్రానికి తరలించడం వైసిపి ప్రభుత్వానికి చెంప పెట్టులాంటిదన్నారు.

రాబోవు ఎన్నికల్లో గెలుపు గుర్రాలకే టికెట్లు కేటాయిస్తామని పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు ఆయన బదులిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఇన్‌చార్జ్ అశ్వర్థ, ముదిగుబ్బ మండల కన్వీనర్ నిషార్‌అహమ్మద్, నాయకులు శ్రీహరిప్రసాద్, రామకృష్ణ, అమర్‌నాథ్‌రెడ్డి, ప్రభాకర్, శివయ్య, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# 'హత్య'తో ఉలిక్కిపడ్డ 'డోన్'

## దారుణహత్యకు గురైన కొచ్చెర్వు లద్దగిరి శ్రీను

### స్కూటర్‌పై వెళుతుండగా దారి కాచి హత్య - చిగురమాను సమీపంలో దారుణ ఘటన - పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ

**డోన్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** ాదాపు కొన్ని నెలల తరబడి రక్తపు మరకల మాటలుకూడా వినపడని డోన్ మండలం బుదవారం మధ్యాహ్నం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. డోన్-ప్యాపిలి మండలాల సరిహద్దు ప్రాంతంలోని చిగురమాను-బావిపల్లి గ్రామాలమధ్యన దారుణ హత్య జరిగిందన్న వార్త డోన్, ప్యాపిలి ప్రాంతాల్లో క్షణాల్లో దావానలంలా వ్యాపించింది. రెండు మండలాల్లోనూ లద్దగిరి శ్రీనుగా పేరుగాంచిన డోన్ మండలం కొచ్చెర్వు గ్రామానికి చెందిన శ్రీనివాసులు (50) దారుణహత్యకు గురయ్యారు. స్కూటర్‌పై వెల్తున్న శ్రీనివాసులును ప్రత్యరు ్థలు దారికాచి వెంబడించి పిడి బాకులతో పొడిచి అత్యంత దారుణంగా హత్యచేసారు. కత్తులు, పిడిబాకులతో పొడవడంతో తీవ్రంగా గాయపడ్డ శ్రీను స్కూటర్‌కు ఆనుకునే రోడ్డుపైనే ప్రాణాలను వదిలారు. కొచ్చెర్వు శ్రీనును హత్యచేసారన్న విషయం తెలిసిన వెంటనే సమీప గ్రామాల ప్రజలు ఘటనా స్థలానికి పెద్దఎత్తున తరలివచ్చారు. కొచ్చెర్వు నుంచి కుటుంబసభ్యులు, పోలీసులు సైతం తరలివచ్చి డోన్ ప్రభుత్వ వైద్యశాలకు పోస్ట్ మార్టం నిమిత్తం తీసుకవచ్చారు. లద్దగిరి శ్రీను గత మూడు దశాబ్దాలుగా మైనింగ్ వ్యాపారం ఈ ప్రాంతంలో చేస్తుంటారు. మొదటినుంచికూడా హతుడు శ్రీను కోట్ల కుటుంబానికి అత్యంత సన్నిహితంగా ఉండేవాడు. హుటాహుటీన వచ్చిన కోట్ల సుజాతమ్మ: తమ కుటుంబానికి గత కొన్నేళ్లుగా సన్నిహితంగా ఉన్న శ్రీను హత్యకు గురయ్యాడన్న విషయం తెలిసిన వెంటనే మాజీ ఎంఎల్ఏ కోట్ల సుజాతమ్మ హుటాహుటీన డోన్‌వచ్చారు. వైద్యశాలలోని శ్రీను మృతదేహాన్ని పరిశీలించి



కుటుంబసభ్యులను పరామర్శించి భార్య, కుమారుడికి ధైర్యం చెప్పారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ ఎవరికైనా ఏదైనా కక్షలు, మనస్పర్ధలు ఉంటే సామరస్య పూర్వకంగా మాట్లాడుకుని పరిష్కరించుకోవాలే తప్ప చంపుకోవడం అన్నది అనాగరికమన్నారు. డోన్ ప్రాంతం కక్షలు వీడి ప్రశాంతంగా ఉందని మళ్ళీ కక్షల, కుంపటిని రాజేయాలనుకోవడం మంచి పద్దతి కాదన్నారు. పోలీసులు తొందరలోనే హంతకులెవరో తేల్చి శిక్ష పడేట్టు చూడాలని ఆమె డిమాండ్‌చేసారు. సుజాతమ్మ వెంట డోన్ టిడిపి ఇన్‌చార్జి దర్మారం సుబ్బారెడ్డి, ఓబులాపురం శేషిరెడ్డి, ఓంప్రకాష్, ఖాజా తదితరులు ఉన్నారు. ఫిర్యాదులే ప్రాణం తీసాయా? ఇదిలావుండగా మైనింగ వ్యాపారం చేసే శ్రీనుకు ఇతర మైనింగ్ వ్యాపారులతోనూ, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతోనూ మనస్పర్థలు ఉండేదన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతూన్నాయి. ఇందుకు గల కారణం ఈ ప్రాంతంలోని మైనింగ్ వ్యాపారులపైనే కాకుండా ఇతర ప్రభుత్వ శాఖల అధికారులపైకూడా తరచుగా హతుడు శ్రీను ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసేవాడని తెలుస్తోంది. దీంతో పోలీసులు ఈ కోణంలో ధర్యాప్తు చేస్తున్నారు.

ఎవరిపైన అయినా ఫిర్యాదు చేయడంతో వారు తీవ్రంగా శ్రీనువల్ల నష్టపోయి ఈ దారుణానికి ఏమైనా ఒడిగట్టారా అన్న కోణంలో కూడా పోలీసులు ధర్యాప్తు చేస్తున్నారు.

ఏది ఏమైనా హత్య అన్న పదం వినపడకుండా ఉన్న డోన్ ప్రాంతంలో ఈ దారుణహత్య ఘటన ప్రజలందరికి ఒక్కసారిగా ఉలిక్కిపడేట్టు చేసింది.

# ఫలించిన యూనియన్ మౌన పోరాట దీక్ష

## - రైల్వే కార్మికులకు వరించిన పదోన్నతులు

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త** గత కొంత కాలంగా అర్హత ఉండి కూడా ఎలాంటి పదోన్నతులకు నోచుకోకుండా అణిచివేతకు గురవుతున్న వివిధ విభాగాల్లో పనిచేస్తున్న రైల్వే క ఆర ఇమకులకు దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ బాసటగా నిలిచి కార్మికుల పక్షాన పోరాడి అర్హులైన రైల్వే కార్మికులకు పదోన్నతులు కల్పించడం చారిత్రాత్మకం. గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని సి అండ్ డబ్ల్యూ, విద్యుత్ జనరల్ సర్వీస్ క్యాడర్‌లలో పనిచేస్తున్న సీనియర్‌టెక్నీషియన్, టెక్నీషియన్-1, టెక్నీషియన్-3 నుంచి టెక్నీషియన్-2గా పదోన్నతులు నిబంధనల మేరకు రావాల్సి ఉండగా, వాణిజ్య విభాగంలో సాధారణ బదిలీలు సకాలంలో నిర్వహించకుండా రైల్వే యాజమాన్యం అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరి, జాప్యానికి నిరసనగా మజ్దూర్ యూనియన్‌ప్రతినిధి బృందం అనేక పర్యాయాలు డిఆర్‌ఎం రమణారెడ్డి దృష్టికి తీసుకెళ్లిన ఫలితం శూన్యం. దీంతో విధిలేని పరిస్థితుల్లో మజ్దూర్ యూనియన్ డివిజనల్‌క్యాదర్శి విజయ్‌కుమార్ మంగళవారం తమ న్యాయమైన డిమాండ్లను ప్ల కార్డుపై వాటి సాధన నిమిత్తం డిఆర్‌ఎం ఛాంబర్ ఎదుట మౌన పోరాట దీక్షను చేపట్టారు. కార్మిక సమస్యలపై చర్చించేందుకు తన ప్రతినిధిగా సహాయ కార్యదర్శి మస్తాన్‌వలిని వెంట తీసుకెళ్లి కార్మికులకు న్యాయం జరిగే వరకు తన మౌన పోరాట దీక్ష విరమించే ప్రసక్తే లేదని ఖరాఖండిగా చెప్పే దీక్షను కొనసాగించారు.

దీంతో ఉదయం, మధ్యాహ్నం రెండు దఫాలుగా జరిగిన చర్చల ఫలితంగా సి అండ్ డబ్ల్యూ విభాగంలో 81 మందికి టెక్నీషియన్-3 నుంచి టెక్నీషియన్-2గాను,

అలాగే విద్యుత్ జనరల్ సర్వీస్ విభాగంలో సైతం మరో 17 మందికి టెక్నీషియన్-3 నుంచి టెక్నీషియన్-2గా పదోన్నతి కల్పించి మొత్తం 96 మంది కార్మికులకు పదోన్నతులకు సంబంధించిన ఆఫీస్ ఆర్డర్ (ఓఓ)లను బుధవారం జారీ చేయించి కార్మికులకు పదోన్నతులు కల్పింపజేశారు.

# సిఎంకు రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం విన్నపాలు

విజయవాడ, జనవరి 8, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం విన్నపాలు విన్నవించుకొన్నది. అందలి సారాంశం ఏమనగా చాలా మంది ఉద్యోగులకు ఇప్పటికి జీతాలు పడక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, ముఖ్యంగా రెండున్నర సంవత ్సరాల నుండి 15వేల జీతంతో కుటుంబం గడపలేక విఆర్వోలు చాలా ఆందోళన చెందుతున్నామని తెలిపారు. ప్రొబెషన్ డిక్లేర్ చేస్తే 30వేల జీతం వస్తుందని ఆశపడుతున్న వారందరికి అధికారులు సహకరించడంలేదని విన్నవించుకున్నారు. సిఎం స్వయముగా పరిశీలించి, పరిస్థితి చేయిజారక మునుపే గ్రేడ్-2 విఆర్వోల ప్రొబేషన్ డిక్లేర్ చేసి, పేస్కేల్ అమలు అయ్యే చూస్తానన్నారు.

# అన్నదమ్ముల గొడవ కేసు విషయంలో లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన కొండపి ఎస్సై

**కొండపి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** అన్నదమ్ములు గొడవపడిన కేసు విషయంలో కొండపి ఎస్సై కే.రామకృష్ణ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. గుంటూరు, ప్రకాశం జిల్లా ఇంఛార్జీ ఏసీబీ డీఎస్పీ టీవీవీ ప్రతాప్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కొండపి పంచాయతీలోని కట్టవారిపాలెం గ్రామానికి చెందిన అంగలకుర్తి వెంకటేశ్వర్లు అనే వ్యక్తి అన్నదమ్ముల భూ వివాదంలో ఓ మహిళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఆ కేసు విషయంలో బెయిల్ ఇప్పించేందుకు మరియు కొండపికి చెందిన యనమద్దెన మల్లిఖార్జున ఫిర్యాదు మేరకు ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయకుండా ఆపివేసేందుకు గాను వెంకటేశ్వర్లు నుంచి రూ.20వేలు లంచం అడిగాడని ఆయన తెలిపారు. ఆ మేరకు వెంకటేశ్వర్లు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా ఏసీబీ అధికారులు అందించిన రూ.20వేల నగదును కొండపి పోలీసు స్టేషన్‌లో కానిస్టేబుల్ కోటేశ్వరరావుకు ఇవ్వగా అతను రూ.20వేలు తీసుకుని ఎస్సై రామకృష్ణకు అందజేశారు. అక్కడే కాపు కాసి ఉన్న ఏసీబీ అధికారి తన సిబ్బందితో వలపన్ని పట్టుకున్నారు. ఎస్సై వద్ద ఉన్న రూ.20వేలు నగదు స్వాధీనం చేసుకుని కానిస్టేబుల్‌ను, ఎస్సైను అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయమై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి గురువారం నెల్లూరు కోర్టుకు హాజరుపరచనున్నట్లు తెలియజేశారు. ఈ సంఘటనలో ఏసీబీ సీఐలు టీవీవీ శ్రీనివాసరావు, శేషు, అపర్ణ, మరో ఇద్దరు సీఐలు, ఎస్సై ప్రసాద్, షరీఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర యూనివర్సిటీల అధ్యాపకుల సమావేశానికి సన్నాహాలు

**- నూటా అధ్యక్షుడు డా॥ బట్టు నాగరాజు**

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఫిబ్రవరి8, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఉన్న అన్ని యూనివర్సిటీల నుంచి అధ్యాపకులను ఆహ్వానించి రాష్ట్ర యూనివర్సిటీ అధ్యాపకుల సమావేశాన్ని ఏర్పాటుచేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు నాగార్జున యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డా॥బట్టు నాగరాజు అన్నారు. బుధవారం వర్సిటీలోని నూటా సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కొత్తగా ఎన్నికైన నూటా కార్యవర్గం పాత కార్యవర్గం నుంచి బాధ్యతలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు డా॥ నాగరాజు మాట్లాడుతూ



ప్రస్తుతం యూనివర్సిటీలో పనిచేస్తున్న అధ్యాపకుల పదవీ విరమణ వయస్సు పెంపు, ఓపిఎస్, ఇతర అంశాలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి సమస్యలు పరిష్కరించేందుకు అధ్యాపకులంతా సహకారం అందించాలని కోరారు. రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి మాట్లాడుతూ నూటా లక్ష్య సాధనలో అధికారుల సహకారం పూర్తిగా సహకారం అందిస్తుందన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య కరుణ మాట్లాడుతూ అధ్యాపకుల సమస్యల పరిష్కారంలో తనవంతు పాత్రపోషిస్తానన్నారు. మాజీ అధ్యక్షుడు సింహాచలం మాట్లాడుతూ వర్సిటీలో ఉన్న అధ్యాపకుల సమస్యలను వీసి ఆచార్య రాజశేఖర్ దాదాపు పరిష్కరించారని పేర్కొన్నారు. అనంతరం పలు తీర్మాణాలను ప్రవేశపెట్టారు. అందులో పీజీ ప్రవేశ పరీక్షలను వికేంద్రీకరించాలనే అభ్యర్థన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడం, యూనివర్సిటీల్లో ఉన్న అధ్యాపక ఖాళీలను భర్తీ, నూటా పాలకవర్గం గడువు రెండేళ్ళుగా పెంచడంపై తీర్మానాలను ఆమోదించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గ సభ్యులు అందరికి ధన్యవాదాలు తెలిపారు.

# సంక్షేమ పథకాలను సద్వినియోగ పర్చుకోండి

**: మంత్రి విడదల రజని**

**యడ్లపాడు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :**
రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగ పర్చుకోవాలని వైద్య ఆరోగ్య శాఖా మాత్యులు విడదల రజని పేర్కొన్నారు. మండల పరిధిలోని బోయపాలెం గ్రామంలో రెండవ రోజు బుధవారం సాయంత్రం గడప గడపకు



మన ప్రభుత్వం కార్యక్రమంలో అమె పాల్గొని గడచిన మూడున్నర సంవత్సరాల కాలంలో ప్రభుత్వం అందజేస్తున్న వివిధ సం క్షేమ పథకాలను వివరిస్తూ ఇంటింటికి తిరిగారు. ఇప్పటి వరకు లబ్ధిపొందిన వారు వారి వివరాలను కరపత్రాల ద్వారా వారికి అందజేస్తూ పదకాలపై అవగాహన కలుగజేసారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను పొందాలని, వాటిని సద్వినియోగ పర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పిడతల ఝాన్సీసాగర్, మార్కెట్ యార్డు చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, గ్రామ సర్పంచ్ వడ్డేపల్లి నరసింహారావు, ఇతర మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# - రేవంత్ రెడ్డిపై డిజిపికి బిఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిర్యాదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి8:** తెలంగాణ పీసీసీ అధ్య క్షుడు,పార్లమెంట్ సభ్యుడు రేవంత్‌రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవా లని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.బుధవారం ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, టి.రవీం దర్‌రావు, ఎల్.రమణ,తాతా మధు, శంభిపూర్ రాజు, దండె విఠల్ కలిసి డిజిపి కార్యా లయానికి వెళ్లి డిజిపిని కలిశారు. రేవంత్‌రెడ్డి మంగళవారం పాదయాత్రలో ముఖ్యమంత్రి పరిపలానా కార్యాలయం,నివాసాన్ని గ్రైనైడ్స్ పెట్టి పేల్చివేయా ల్సిందిగా కోరడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. చట్ట సభ ల్లో సభ్యుడిగాఉండి అధికారభవనాలను కూల్చివేయాల్సిందిగా కోరడమంటే, ఖచ్చితంగా ఇది చట్టవ్యతిరేక చర్యగా భావించాలని కోరారు. రేవంత్ ప్రసంగాన్ని పరిశీలించి చట్టపరమైన చర్యలనువెంటనే తీసుకోవాలని డీజీపిని కోరారు.

# పోలీసు నియామక మండలి మరో కీలక నిర్ణయం

## ఒక సెంటీమీటర్ అంతకంటే తక్కువ ఎత్తు కలిగిన అభ్యర్థులకు మరో అవకాశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** పోలీసునియామక మండలి మరో కీలక నిర్ణయ తీసుకుంది. ఇప్పటికే అర్హత పరీక్షలో తప్పుడు ప్రశ్నల కారణంగా ఉతీ్ర్ణత సాధించలేక పోయిన వారికి మార్కులు కలిపి వారికి మరోసారి దేహ దారుడ్య, క్రీడాంశాల పోటీలు నిర్వహించేందుకు నిర్ణయించడం తెలిసిందే. కాగా తాజాగా అభ్యర్థుల ఎత్తు కొలతలో డిజిటల్ పద్ధతి వల్ల తాము అర్హత కోల్పోయామని పలువురు హైకోర్టును ఆశ్రయించగా ఒక సెంటీమీటర్ అంత కంటే తక్కువ ఎత్తు కారణంగా పిఎంటి, పిఈటీ పరీక్షల్లో అర్హత సాధిం చలేకపోయిన అభ్యర్థులకు మరో అవకాశం ఇచ్చారు. వీరికి అంబర్‌పేట్‌లోని సిపిఎల్ గ్రౌండ్స్‌తోపాటు కొండాపూర్‌లోని టిఎస్ఎస్‌పి ఎనిమిదవ బె టాలి యన్‌లో మరోసారి ఎత్తు కొలతలు పోలీసు నియామక మండలి స్వీయ పర్య వేక్షణలో నిర్వహించనున్నారు. ఇందుకోసం గతంలో అర్హత సాధించలేక పోయిన అభ్యర్థులు ఫిబ్రవరి 10వ తేదీ ఉదయం ఎనిమిది గంటల నుంచి 12వ తేదీ ఫిబ్రవరి రాత్రి ఎనిమిది గంటల వరకు పోలీసు నియామక మం డలి వెబ్‌సైట్‌లో లాగిన్ చేసేందుకు అవకాశం కల్పించారు. ఇలా లాగిన్ అయిన అభ్యర్థులు దరఖాస్తులు పూర్తి చేసిన తరువాత అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకునే వీలు కల్పించారు. ఈ విషయం లో ఎలాంటి వ్యక్తిగత దరఖాస్తులను అనుమతించేది లేదని నియామక మండలి బుధవారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది.

# సిటీ కొత్వాల్ సహా నలుగురిపై హైకోర్టులో పిటిషన్

**హైదరాబాద్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** సిటీ కొత్వాల్ ఆనంద్‌పై హైకోర్టులో బుధవారం నాడు కంటెప్ట్ ఆఫ్ కోర్టు పిటిషన్ దాఖలయ్యింది. ఆనంద్‌తో పాటు సైఫాబాద్ పోలీసులపై కూడా ఈ పిటిషన్ దాఖలయ్యింది. ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. వారం రోజుల క్రితం అసెంబ్లీ ముట్టడి లో భాగంగా తనను అక్రమంగా అరె స్టు చేశారని, తనకు నిబంధనల ప్రకారం 41 సిఆర్‌పిసి నోటీసు ఇవ్వకుండా నిర్బంధించారని వెంకట్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అరెస్టుకు ముందు నోటీసు ఇవ్వాలని సుప్రీం కోర్టు నిబంధనలు వున్నా పోలీసులు దీనికి భిన్నం గా వ్యవహరించారని ఆయన ఆరోపించారు. ఇందుకుగానూ సిటీ కొత్వాల్ ఆనంద్‌తో పాటు సైఫాబాద్ ఎసిపి, ఇన్స్పెక్టర్‌తో పాటు ఎస్ఐపై చర్యలు తీసు కోవాలని ఆయన తన పిటిషన్‌లో కోరారు. కాగా వెంకట్ పిటిషన్‌ను హైకోర్టు విచారణకు స్వీకరించింది.

# రేవంత్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి

**ములుగు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజలు పరిపాలన భవనమైన ప్రగతి భవన్ ను నక్సలైట్లు కూల్చివేయాలని బహిరంగంగా మాట్లాడిన టీపీసీసీ ప్రసిడెంట్ రేవంత్ రెడ్డి బేషరతుగా తెలంగాణ ప్రజలు క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారిపై బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పాదయాత్ర ఎవరైనా చేసుకోవచ్చునని, అయితే అసత్యపు మాటలతో చౌకబారు విమర్శలు చేస్తే, ప్రజల మనోభావాలను దెబ్బతీస్తే సహించేది లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, జడ్పీటీసీ సకినాల భవాని, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు పల్ల బుచ్చయ్య, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మల్క రమేష్, పట్టణ అధ్యక్షులు చెన్న విజయ్, వివిధ మండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు, పీఏసీఎస్ చైర్మన్‌లు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ భవన నిర్మాణ పనులు పూర్తి కావడానికి నిధులు కేటాయించండి

**గుంటూరు విద్య, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** స్థానిక ఆంధ్రక్రైస్తవ కళాశాల ఎదురుగా ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ భవనం నిరుపయోగంగా ఉన్నకారణంగా పూర్తిచేసి అంబేడ్కర్ భవనాన్ని ప్రారంభం చేయాలని కోరుతూ దళిత ప్రజాసంఘాల నాయకులు బుధవారం తూర్పు ఎమ్మెల్యే మహ్మద్



ముస్తాఫాను కలసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా భీమ్‌భారత్ రాష్ట్ర అధ్యక్షుడు పాగళ్ళ ప్రకాష్ మాట్లాడుతూ గత కొంతకాలంగా అంబేడ్కర్ భవనం నిరుపయోగంగా ఉన్న కారణంగా సభలు,సమావేశాలకు ఇబ్బందులు పడుతున్నామని జిల్లాలోని దళిత బహుజన ప్రజలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం పెద్దలతో మాట్లాడి పనులు ప్రారంభించే విధంగా చూస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో భీమ్ సేన్ సేవా దళ్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లపు నీలాంబరం,దళిత బహుజన పరివర్తన సంఘం జొన్నలగడ్డ శ్రీకాంత్,నాయీబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ నరసింహారావు,భీమ్ భారత్ రాష్ట్ర నాయకులు దొడ్డ రాజేంద్రప్రసాద్,భీమ్ భారత్ జిల్లా మహిళా నాయకులు రావినూతల కమలకుమారి,ఎస్‌కె బాజీ,యరగుట్ల సుజాతరావు,మాలమహానాడు రాష్ట్ర నాయకులు బండ్లమూడి స్టాలిన్ అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల వీరాస్వామి,నాయీబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు,గోవింద్,తదితరులు పాల్గొన్నారు.

# తొలితరం స్త్రీ ఆత్మగౌరవ గృహిణి రమాబాయి అంబేడ్కర్

**గుంటూరు విద్య, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :**
కుటుంబ గౌరవం కోసం నిరంతరం తన భర్తకు అండగా నిలిచిన మహా ఆదర్శమూర్తురాలు మన రమాబాయి అంబేడ్కర్ తన భర్త జ్ఞానసంపదను అనేక సందర్భాల్లో బ్రహ్మణీయ ఆధిపత్య ఆణచివేత నుండి తన భర్తను రక్షించేందుకు రమాబాయి అంబేడ్కర్ అనేక త్యాగాలకు సిద్ధపడిన మహాత్యాగశీలి అని భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ తెలిపారు.స్థానిక అరండల్‌పేటలోని భీమ్ భారత్ కార్యాలయంలో రమాబాయి అంబేడ్కర్ 125వ జయంతి కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి భీమ్ భారత్ జిల్లా మహిళా నాయకురాలు ఎస్‌కె బాజీ అధ్యక్షత వహించగా పాగళ్ళప్రకాష్ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ రమాబాయి 1898లో ఏప్రిల్ 7న మహారాష్ట్రలోని దాబోల్ గ్రామంలో జన్మించి చిన్నతనంలోనే తల్లిదం డ్రులను కోల్పోయి బింధువులతో కలసి ముంబాయి వచ్చారు.మాతా రమాబాయికి 1906లో వివాహం జరిగింది.అంబేడ్కర్ చదువు ఉద్యమాలతో బిజిగా ఉండడంతో కుటుంబ భారం అంతా రమాబాయినే చూసుకోవాల్సి వచ్చింది.అంబేడకర్ ఉద్యమానికి వెన్నుదన్నుగా జీవితాంతం ఎన్నో విషయాలు చవిచూసిన రమాబాయి 4గురు పిల్లలకు జన్మనిచ్చి 2సంవత్సరాల వ్యవధిలోనే తన ముగ్గురు పిల్లలను కోల్పోయి ఆ బాధతో అనారోగ్యపాలైనా కానీ అంబేడ్కర్‌కు కుటుంబ విషయాలు తన ఆరోగ్య విషయాలు తనలోనే దాచుకొన్న మహా ఇల్లాలు రమాబాయి జయంతిని జరుపుకోవడం ప్రతి మహిళా ఆదర్శంగా తీసుకొవాలని పాగళ్ళ ప్రకాష్ పిలుపునిచ్చారు.తొలుత రమాబాయి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు.నివాళులరి ్పంచిన వారిలో ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు అంకం శ్యామ్,భీమ్ భారత్ రాష్ట్ర నాయకులు జెల్లీ మోహన్,దొడ్డ రాజేంద్రప్రసాద్,యర్రగుట్ల సుజాతరావు,భీమ్ భారత్ జిల్లా మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా పాలనలో పేద విద్యార్థులకు తీరని అన్యాయం

**పెదకాకాని, ఫిబ్రవరి8, ప్రభాతవార్త:**
వై.సి.పి.పాలనలో దళిత,బడుగు,బలహీనవర్గలకు చెందిన పేదవిద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతుందానిరాష్ట్ర ఎసిసెల్ ప్రధానకార్యదర్శిసుశీలరావుతెలిపారుపేద విద్యార్థులకు జగన్‌రెడ్డి విదేశీవిద్య అన్యాయంగా దూరం చేయడాన్ని నిరసిస్తూ బుధవారం పెదకాకాని సెంటర్‌లో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేసిన్నారు.అనంతరము స్థానికతహసీహల్దార్ కార్యలయం వద్ద నిరసన తెలియజేసి,డిప్యూటీ తహసీల్ధార్ దినేష్‌నాయడుకు వినతిపత్రం ఇవ్వటం జరిగింది.ఈసందర్భంగా సుశీలరావు మాట్లాడుతూ మూడున్నసంవత్సరాలు



తర్వాతకూడా జగన్ ప్రభుత్వం విదేశివిద్యా పథకం కేవలం 213మందికే ఇచ్చిదాని,గతప్రభుత్వలో విదేశివిద్యాపథకం క్రింద ఒకసంవత్సరానికి 350మందిన పంపినారాని తెలిపారు,ఈసంఖ్యలను చూస్తుటే జగన్‌రెడ్డి పేదవిద్యార్థులను తీరని అన్యాయం చేస్తున్నాడాని తెలిపారు.ఈకార్యక్రమంలో పొన్నూరునియోజకవర్గ ఎసిసెల్ అధికారప్రతినిధి ఆత్మకూరు వెంకటేశ్వరావు,మండలపార్టీప్రధానకార్యదర్శి తాళ్లశ్రీనివాసరావు,మండలెసిసెల్ అధ్యక్షుడు కూచిపూడి రాజేష్,ఆలపాటి వెంకటేశ్వరావు,దర్శి వెంకటేశ్వరావు,జయరామిరెడ్డి,లింగంగుంటసాల్మన్‌రాజు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభచాటిన మైక్రోబయాలజీ విద్యార్థిని

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఫిబ్రవరి8, ప్రభాతవార్త:**
మైక్రోబయాలజీ సొసైటీ ఆఫ్ ఇండియా సంస్థ దేశవ్యాప్తంగా నిర్వహించే ఉత్తమ విద్యార్థుల కేటగిరిలో ఏఎన్‌యు విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. 2021-22లో ఒవరాల్ కేటగిరిలో ఏఎన్‌యుకు చెందిన మైక్రోబయాలజీ రెండవ సంవత్సరం చదువుతున్న జి.రూపారాణి, అనుబంద కళాశాల గుంటూరు మహిళా కళాశాలకు చెందిన ఇ.ప్రశాంతిలు తమ ప్రతిభతో మైక్రోబయాలజీ సొసైటీ ఆఫ్ ఇండియానుంచి ప్రశంసలు పొందారు. ఈ క్రమంలో సంస్థ నుంచి ఇరువురికి సర్టిఫికెట్‌లను పంపారు. ఇరువురు విద్యార్థినులను వీసి ఆచార్య పి.రాజశేఖర్ అభినందించారు. మైక్రోబయాలజీ



సొసైటీ ఆఫ్ ఇండియా సౌత్‌జోన్ నిర్వాహకులుగా మైక్రోబయాలజీ విభాగాధిపతి ఆచార్య అమృతవల్లి వ్యవహరించడం గమనార్హం.

సీఎంకు ధన్యవాదాలు

వర్సిటీలో పనిచేస్తున్న అధ్యాపకేతర సిబ్బంది పదవీ విరమణ వయస్సు 62ఏళ్ళకు పెంచాలని బుధవారం జరిగిన ఏపి మంత్రివర్గ సమావేశంలో నిర్ణయంతీసుకోవడం హర్షణీయమని యూనివర్సిటీల అధ్యాపకేతర సంఘం అధ్యక్షుడు వై.వెంకటప్పారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# మద్యం తాగించి బాలికపై అత్యాచారం

## నిందితులను రిమాండ్‌కు తరలించిన పోలీసులు

**హైదరాబాద్ (చాంద్రాయణగుట్ట), 8 ఫిబ్రవరి, ప్రభాతవార్త;** బాలికకు మద్యం తాగించిన యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఘటన ఛత్రి నాక పోలీస్టేషన్ పరిధిలో ఆలస్యంపై వెలుగు చూసింది. నిందితులను పోలీ సులు అదుపులోకి తీసుకొని రిమాండుకు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పాతబస్తీకి చెందిన ఓ బాలిక(15) ఈ నెల 4వ తేదీన మందులు కొనుగోలు చేయడానికి మెడికల్ దుకాణానికి వెళ్లింది. అక్కడే ఉన్న ఓ యువతి తక్కువ ధరకు మందులు ఇప్పిస్తానంటూ ఆ బాలికను పోలీస్టేషన్ సమీపంలో ఉన్న కందికల్‌గేట్ బోయిగూడలోని ఓ ఇంటికి తీసుకువెళ్ళింది. అప్పటికే అక్కడ ముగ్గురు యువకులు గంజాయి సేవించి మత్తులో ఊగుతు న్నారు. అక్కడ బాలికకు హుక్కా పీల్పించారు. తరువాత కూల్‌డ్రింగ్‌లో మద్యం కలిపి తాగించారు. బాలికతో అసభ్యంగా ప్రవర్తించడంతో కేకలు వేసింది. బాలిక మత్తులోకి జారుకోగానే ఆ ముగ్గురు యువకులు అత్యాచా రానికి పాల్పడ్డారు. తప్పించుకొని ఇంటికి వచ్చిన బాలిక తన తల్లికి విషయం చెప్పటంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. అత్యాచారం చేసి గుంటూరుకు పారిపోయిన నిందితులను అదుపులోకి తీసుకొని వారికి సహకరించిన మరో ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండుకు తరలించినట్టు పోలీసులు తెలిపారు.

# జగనన్న ఇళ్ళనిర్మాణం మరింత వేగవంతం కావాలి

**--కమీషనర్ కీర్తి చేకూరి**

**గుంటూరు నగరపాలక సంస్థ, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :**
జగనన్న కాలనీల్లో ఉగాది నాటికి గృహప్రవేశాలు జరిగేలా ఇళ్ళ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని హౌసింగ్,నగరపాలకసంస్థ ఇంజనీరింగ్ అధికారులను నగర కమీషనర్ కీరి్త చేకూరి ఆదేశించారు.బుధవారం నగరపాలక సంస్థ కాన్ఫరెన్స్ హాల్లో ఇంజనీరింగ్,హౌసింగ్ డిపార్ట్‌మెంట్ అధికారులతో,కాంట్రాక్టర్లతో జగనన్న కాలనీల్లో ఇళ్ళ నిర్మాణ పనులపై సమీక్షా సమావేశం



నిర్వహించారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఉగాది నాటికి ప్రతి లేఅవుట్‌లో గృహప్రవేశాలు జరిగేలా యాక్షన్‌ప్లాన్ సిద్దం చేయాలన్నారు.ఇళ్ళ నిర్మాణ కాంట్రాక్ట్ పొందిన కాంట్రాక్టర్‌లకు అందించే ఇనుము పంపిణీలో లోపాలు జరుగుతున్నాయని తమ దృష్టికి వచ్చిందని,విచారణ చేసి సంబంధిత హౌసింగ్ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎండి కి లేఖరాస్తామని స్పష్టంచేశారు.లే అవుట్‌ల వారీగా ఎప్పటికప్పుడు పనుల పురోగతిపై నివేదిక ఇవ్వాలని,ఏ సమస్య ఎదురైన అధికారుల సమన్వయంతో పరిష్కరించి పనులు వేగవంతానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్షిస్తూ 15ఫైనాన్ కమిషన్ నిధులతో చేపట్టిన పనులకు వెంటనే సిఎఫ్ఎంఎస్‌లో బిల్లులు అప్‌లోడ్ చేయాలని,స్వచ్ఛ సర్వేక్షణ్ 2023లో భాగంగా టాయ్‌లెట్ 2.1మేరకు నగరంలోని నగరపాలక సంస్థ పబ్లిక్ టాయ్‌లెట్స్ మరమ్మత్తులు వెంటనే పూర్తి చేయాలని ఏఈలను ఆదేశించారు.సమావేశంలో డిప్యూటీ కమీషనర్లు శ్రీనివాసరావు,వెంకటకృష్ణయ్య,హౌసింగ్ పిడి సాయినాథ్‌కుమార్,ఈఈ శంకరరావు,నగరపాలక సంస్థ ఎస్ఈ భాస్కర్,డీఈఈలు,ఏఈలు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన మస్తానయ్య ఉరుసు

**గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** మస్తానయ్య ఉరుసు మహోత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. భక్తులు అధికసంఖ్యలోపాల్గొని మస్తానయ్య దర్గాకు పూజలు సమర్పించారు.జిల్లా సంయుక్త కలెక్టర్ రాజకుమారి,రెవెన్యూ అధికారి చంద్రశేఖర్,ఆర్డీఓ ప్రభాకర్‌రెడ్డి,ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి,ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్‌రావులతోపాటు పలువురు అధికారులు,నేతలు,మస్తానయ్య దర్గావద్ద చాదర్లు సమర్పించారు.బాబా సమాధిపై గంధ మహోత్సవం అనంతరం ఊరేగింపు జరిగింది.ధర్మకర్త రావిరామ్మోహనరావు,దూండేశ్వరీ దంపతులు తమ బృందంతో భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లుచేశారు.భక్తులకు అన్న సంతర్పణ జరిగింది.







# వైభవంగా శ్రీ శారదా పరమేశ్వరీ అమ్మవారి 57వ ప్రతిష్ఠా మహోత్సవాలు

**గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** స్థానిక సంపత్‌నగర్‌లోని శ్రీ శారదా పరమేశ్వరీ అమ్మవారి ప్రతిష్ఠా మహోత్సవాల్లో బుధవారం ఉదయం 9గంటల నుండి దేవీ ఖడ్గమాల,కలువ పుష్పాలతో లలితా సహస్రనామ హోమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శ్రీ భారతీ సంగీత నిలయం వ్యవస్థాపకులు ప్రముఖ వీణా విద్వాంసులు,వీణాగాన ప్రపూర్ణ,అంపెరాయని భారతీదేవి వారి శిష్యబృందం పంచవీణలతో అమ్మవారిని వీణా నాదార్చనతో సేవించారు.శ్రీత్యాగరాజ స్వామి కృతులు,అన్నమయ్య సంకీర్తనలు,అనేక వాగ్గేయకార సంకీర్తనలతో ప్రేక్షకులను అలరించారు.వీరికి మృదంగం పై సూర్య చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు.ఆలయ కమిటీ కళాకారులను ఘనంగా సత్కరించారు.

# భారత ఆర్థిక వ్యవస్థ స్థితికి అనుగుణంగా లేని కేంద్ర బడ్జెట్

**గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :**
2023-24 ఆర్థిక సంవత్సర బడ్జెట్ స్వరూప స్వభావాలు భారత ఆర్థిక వ్యవస్థ ప్రస్తుత సందర్భానికి ఉపయుక్తంగా లేవని,ప్రమాదకర పరిస్థితుల్లో కూడా ధైర్యంగా ఉన్నట్లు కన్పించేందుకు చేసే ప్రయత్నంగా కన్పించిందని అవగాహన సంస్థ నిర్వహించిన కేంద్ర బడ్జెట్ విశ్లేషణ సభలో రాజ్యసభ మాజీసభ్యులు డాక్టర్ యలమంచిలి శివాజీ మాట్లాడుతూ అన్నారు.విశ్లేషణ సభకు అర్థశాస్త్ర శాఖోపన్యాసకులు సిహెచ్ సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. సభలో ఆర్థికరంగ నిపుణులు,మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ యలమంచిలి శివాజీ మాట్లాడుతూ




బడ్జెట్‌లో వివరించబడిన మూడు ప్రధానాంశాలు ప్రభుత్వ,మూలధన వ్యయాలు,సంక్షేమ వ్యయాలు,కొత్తపన్నువిధానం,పలు సందేహాలకు తావిస్తున్నాయన్నారు.గ్రామీణాభివృద్ధి రంగానికి కేటాయింపులు తగ్గించారని విద్య,వైద్యరంగాలకు కేటాయింపుల్లో నామమాత్రపు పెరుగుదల చూపించారన్నారు.విదేశీ బ్యాంకుల్లో దొంగచాటుగా ప్రవేశించిన డబ్బును తిరిగి దేశంలోనికి తెచ్చి దేశప్రజలకు,కుటుంబానికి ఒక్కంటికి రూ.15లక్షలు పంచుతానన్న కేంద్రం దేశంలోని ఒక్కో పౌరుడికి రెండు లక్షల అప్పుచొప్పున అప్పజెప్పనున్నారన్నారు.ఈవిశ్లేషణలో ఆర్థికవేత్త డాక్టర్ సుధాకర్,ప్రముఖ ఆడిటర్ ఎం.భాస్కరరెడ్డి,రైతురంగ నిపుణులు సూరయ్యచౌదరి,న్యాయవాది ఎ.హరి ప్రసంగించారు.

# ఆదానీ వ్యవహారంపై నిజానిజాలు తేల్చాలి

**గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :**
ఆదానీ సంస్థ తనషేర్లలో అవకతవకలకు పాల్పడుతుందని ఖాతాల్లో మోసాలుచేస్తుందని గతవారం అమెరికాకి చెందిన పెట్టుబడుల పరిశోధనా సంస్థ హిండెన్‌బర్గ్ రిసెర్చ్ ఇచ్చిన నివేదిక మార్కెట్ వర్గాలతోపాటు,రాజకీయాల్లో పార్లమెంట్‌తో సహా తీవ్రదుమారం లేపుతుందని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది.హిండెన్‌బర్గ్ సంస్థ నివేదిక,ఆదానీ కంపెనీల షేర్ల భారీపతనం అంశాలు పార్లమెంట్‌ను కుదిపేస్తున్నాయని ఈ అంశాలపై చర్చ జరపాల్సిందేనన్న విపక్షాలు పట్టుబట్టడంతో నాలుగురోజులనుండి పార్లమెంట్ స్తంభించిపోయిందని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది.కోట్లాదిమంది కష్టపడి సంపాదించిన డబ్బు ఆదానీ కంపెనీల్లోకి వెళ్ళిందని ప్రభుత్వ బాధ్యత తీసుకొని విచారణ జరిపించాలని దేశప్రజలకు సమాధానం చెప్పాలని అవగాహన సంస్థ డిమాండ్‌చేస్తుంది.

# చరిత్ర విభాగంలో జాతీయ సదస్సు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఫిబ్రవరి8, ప్రభాతవార్త:**
వర్సిటీలోని చరిత్ర,పురావస్తు శాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు సదస్సు డైరెక్టర్ ఆచార్య ఎస్.మురళీమోహన్ తెలిపారు. ఈ మేరకు బుధవారం సదస్సు బ్రోచర్‌ను వీసి ఆచార్య పి.రాజశేఖర్ ఆవిష్కరించారు. మార్చి 11, 12తేదీల్లో " రీసెంట్ ట్రెండ్స్ ఇన్ ద ప్రీహిస్టారిక్ రీసెర్చ్ ఇన్ ఇండియా " అనే అంశంపై సదస్సు జరుగుతుందని మురళీమోహన్ తెలిపారు. ఈసందర్భంలో విభాగం అధ్యాపకులు డా॥ఇ.వి.పద్మజ, డా॥ వెంకటేష్ ప్రసాద్, డా॥ముక్కంటి, డా॥రమ్మీబేగం తదితరులు పాల్గొన్నారు.





## నాగ్‌పూర్‌పిచ్‌ను పరిశీలించిన ఆసీస్ హెడ్‌కోచ్

**నాగ్‌పూర్:** భారత్‌ఆస్ట్రేలియాలమధ్య జరిగే తొలి టెస్టుమ్యాచ్‌కి నాగ్‌పూర్ ఆతిథ్యం ఇస్తోంది. గురువారం ఉదయం 9.30 గంటలకు మ్యాచ్‌ప్రారంభం అవుతుండగా ఇప్పటికే రెండుజట్ల ఆటగాళ్లు అక్కడికి చేరుకుని నెట్‌లోప్రాక్టీస్‌చేస్తున్నారు. మ్యాచ్‌కి ముందు నాగ్‌పూర్‌పిచ్ ఆస్ట్రేలియా హెడ్‌కోచ్ ఆండ్రూ మెక్‌డొనాల్డ్‌తోకలిసి వైస్ కెప్టెన్ స్టీవ్‌స్మిత్ పరిశీలిస్తూ కనిపించాడు. నాగ్‌పూర్ పిచ్ స్పిన్‌కి అనుకూలం అయితే క్యూరేటర్ మాటల్ని బట్టిచూస్తుంటే పిచ్‌డ్రైగా ఉండి తొలిరోజునుంచే బంతి తిరిగే సూచనలున్నాయి. అలాఅయితే భారత స్పినర్లు రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్‌లను ఎదుర్కోనడం ఆసీస్ బ్యాటర్లకు సవాలే. ముఖ్యంగా ఆసీస్‌పై మెరుగైన రికార్డు ఉన్న అశ్విన్‌కు వికెట్ల పండగేనని చెప్పాలి. అశ్విన్‌ను ఎదుర్కోనేందుకు నెట్స్‌లో ప్రత్యేకించి ఆసీస్ టాప్ ఆర్డర్ బ్యాటర్లుప్రాక్టీస్‌చేస్తున్నారు. అశ్విన్‌బౌలింగ్ తరహాలోనే ఉన్న బరోడా బాబు మహేష్ పితియాని నెట్స్‌కు పిలిపించుకుని మరీ ఆతని బౌలింగ్‌లో ఆసీస్‌బ్యాటర్లు ప్రాక్టీస్‌చేసారు. మహేష్ ప్రాక్టీస్ సెషన్‌లో ఆరుసార్లు స్టీవ్‌స్మిత్‌ని ఔట్‌చేసాడట. అశ్విన్ బౌలింగ్ ఎదుర్కోనేందుకు మేం సిద్దమేనంటున్న బ్యాటర్లు లోలోపల కంగారుగానే ఉంది. ఆసీస్‌పై టెస్టుల్లో అశ్విన్ ఇప్పటికే 89 వికెట్లు తీసాడు. కేవలం 18 టెస్టుల్లోనే ఈ రికార్డుసాధించాడు. దీనితో అశ్విన్‌తోనే ఆసీస్‌కు ఎక్కువప్రమాదం ఉందని ఆ దేశ మాజీక్రికెటర్లు చెపుతున్నారు.

## పిచ్‌పైకాదు ఆటపై దృష్టిపెట్టాలి

### ఆసీస్ ఆరోపణలకు కెప్టెన్ కౌంటర్ అటాక్




**నాగ్‌పూర్:** బోర్డర్ గావస్కర్ ట్రోఫీ ప్రారంభానికి ఒక్కరోజుముందు తొలతిటెస్టు జరిగే నాగ్‌పూర్‌పిచ్‌పై ఆస్ట్రేలియా మాజీలు అక్కడి మీడియాలుచేస్తున్న ఆరోపణలను భారత్‌కెప్టెన్ తీవ్రంగాఖండించారు. పిచ్‌ను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని భారత్‌పై అక్కసు వెళ్లగక్కిన ఆరోపణలపై రోహిత్ స్పందిస్తూ ఆటపై దృష్టిపెట్టాలని, పిచ్‌పై కాదని కౌంటర్ అటాక్ చేసాడు. మీడియాతో రోహిత్‌మాట్లాడుతూ ఆటపై దృష్టిపెట్టండి పిచ్‌పై కాదు. ఇక్కడ ఆడే 22 మంది ఆటగాళ్లు నాణ్యమైన ఆటగాళ్లే అంటూ జవాబిచ్చాడు. ఇక పిచ్‌గురించి మాట్లాడు తూ ఇది స్పిన్నర్లకు సహకరిస్తుందని ఈపరిస్థితుల్లోస్ట్రైక్ రొటేట్‌చేయడం ఎంతోముఖ్యమన్నాడు. ప్రణాళికతో ఆడాల్సి ఉంటుందని, ఒక్కొక్కరికి ఒక్కో పద్ధతి ఉంటుందని, కొందరు స్వీప్‌షాట్లు ఆడటానికి ఇష్టపడతారని, కొందరు బౌలర్‌పైనుంచి కొట్టేప్రయత్నంచేస్తారని స్ట్రైక్‌రొటేట్‌చేయడం అవసరమని కొన్నిసార్లు ఎదురుదాడి చేయాలని రోహిత్ వెల్లడించాడు. సిరీస్‌పై మాట్లాడుతూ ఇదొక ఛాలెంజింగ్ సిరీస్ అని ఈసిరీస్ గెలవాలనుకుంటున్నామని సన్నద్ధతే కీలకమని మనం బాగా సిద్ధమైతే అందుకు తగిన ఫలితాలు రాబట్టుకోగలమని హిట్‌మాన్ కెప్టెన్ అన్నాడు.

### టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు

# టీమిండియా రిహార్సల్స్



## నేడు నాగ్‌పూర్‌లో ఆసీస్ వర్సెస్ భారత్ తొలి టి20

**నాగ్‌పూర్:** ప్రపంచ టెస్టుఛాంపియన్‌షిప్ వేటలో ఉన్న టీమిండియాకు అసలు సిసలు పరీక్ష ప్రారంభం అవుతోంది. ఫైనల్ చేరాలంటే తప్పకుండా నెగ్గాల్సిన సిరీస్‌లో పటిష్టమైన ఆస్ట్రేలియాతో తలపడుతోంది. గురువారంనుంచి నాగ్‌పూర్‌వేదికగా జరిగే తొలి టెస్టులో జట్టు పేయర్లు నాగ్‌పూర్‌లోనే ప్రాక్టీస్‌ను ఇరుజట్లు ముమ్మరంచేసాయి. సొంత అభిమానులమధ్య మరోసారి ఆధిపత్యం చాటిచెప్పాలని టీమిండియా పట్టుదలతో ఉంది. ఇదే సమయంలో ఈసారి టీమిండియాకు గట్టిపోటీ ఇచ్చే లక్ష్యంతో ఆసీస్ ఉంది. మన పిచ్‌లలో ఉండే సహజసిద్దమైన స్పిన్‌కు రెడీ అయినట్లు టీం వెల్లడించింది. ఇక ఆస్ట్రేలియాతో జరిగే తొలిటెస్టు తుదిజట్టు ఎంపికపై టీమిండియా ఎటూ తేల్చుకోలేకుండా ఉంది. ఎవరిని ఆడించాలి ఎవరిని బెంచ్‌కి పరిమితంచేయాలో పాలుపోవడంలేదు. కోచ్‌ద్రావిడ్, కెప్టెన్ రోహిత్‌లు తికమక పడుతున్నట్లు అంచనా. ఇక ముగ్గురు స్పిన్నర్లు ఇద్ద పేసర్ల ఫార్ములాతో బరిలోకి రావాలా లేక ముగ్గురు స్పిన్నర్లు, ముగ్గురుపేసర్లతో బరిలోకి దిగాలా అన్నది సందిగ్ధంగా ఉంది. మొదటి దానికే టీమ్‌మేనేజ్‌మెంట్ ఓటువేస్తున్నట్లు కనిపిస్తోంది.

పిచ్‌స్పిన్‌కావడంతో ఇద్దరుపేసర్లతో బరిలోకి దిగే అవకాశంలేకపోలేదు. దాంతో తొలిటెస్టులో సూర్యకుమార్‌యాదవ్, ఇషాన్‌కిషన్, అక్షర్‌పటేల్‌లు బెంచ్‌కేపరిమితం కావాల్సి ఉంటుంది. రిషబ్‌పంత్ లేనందున వికెట్‌కీపర్ శ్రీకర్‌భరత్ అరంగేట్రంచేయవచ్చని అంచనా. టి20 ఫార్మాట్‌లో దంచి కొట్టి ఆల్‌ఫార్మాట్‌ప్లేయర్‌గామారిన సూర్యకుమార్ యాదవ్ టెస్టుల్లో అరంగేట్రంచేసేందుకు మరికొన్ని రోజులు ఆగాల్సిందే. ఓపెనర్లుగా గిల్ రోహిత్‌లు బరిలోకి వస్తారని, రాహుల్ ఐదోస్థానంలో బ్యాటింగ్‌కు రావచ్చని అంచనాలున్నాయి. నాగ్‌పూర్‌లోని విదర్భ క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో జరుగుతుంది. భారత్ స్వదేశంలో 2017 బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీని గెలిచింది. తుదిజట్టు అంచనాగా రోహిత్‌శర్మ, శుభమన్‌గిల్, ఛతేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లీ, కెఎల్‌రాహుల్; రవీంద్రజడేజా, కెఎస్‌భరత్, ఆర్ అశ్విన్; కుల్దీప్‌యాదవ్, మహ్మద్ షమీ, మహ్మద్‌సిరాజ్‌లు ఉంటారు.

### లండన్ ఓవల్ గ్రౌండ్‌లో ప్రపంచ

# టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్స్

### జూన్ ఏడునుంచి 11వరకూ టైటిల్‌ఫైట్

**దుబాయ్:** ఐసిసి ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ 2021:23 ఎడిషన్‌కు సంబంధించి తుది ముహూర్తం ఖరారయింది. ఇంగ్లండ్‌లోని ఓవల్ మైదానం వేదికగా వచ్చే జూన్ ఏడునుంచి 11వరకూ ఈ టైటిల్‌ఫైట్ నిర్వహిస్తామని ఐసిసి బుధవారం ప్రకటించింది. జూన్ 12ను రిజర్వుడేగా కేటాయించింది. ఆస్ట్రేలియా ఈ పోటీల్లో ఇప్పటికే ఫైనల్‌చేరగా మరో బెర్త్‌కోసం టీమిండియా, శ్రీలంక దక్షిణాఫ్రికాలు పోటీపడుతున్నాయి. రెండేళ్లపాటు తొమ్మిదిజట్లమధ్య జరిగిన ఈ ఛాంపియన్‌షిప్‌లో మొత్తం 24 టెస్టుల్లో 61 మ్యాచ్‌లు జరగనున్నాయి. భారత్ ఆస్ట్రేలియా మధ్య గురువారంనుంచి ప్రారంభం కాబోతున్న నాలుగు టెస్టుల సిరీస్ ఇరుజట్లకు ఈ ఛాంపియన్‌షిప్‌లో చివరిది. న్యూజిలాండ్‌తో శ్రీలంక, వెస్టిండీస్‌తో దక్షిణాఫ్రికా రెండు టెస్టుల సిరీస్ ఆడాల్సి ఉంది. ఈ ఛాంపియన్‌షిప్ పాయింట్లపట్టికలో ఆస్ట్రేలియా జట్టు 136 పాయింట్లతో టాప్‌లో ఉంది. 14 మ్యాచ్‌లు ఆడిన భారత్ 8మ్యాచ్‌ల్లో గెలిచి 99 పాయింట్లతో రెండోస్తానంలో ఉంది. పది మ్యాచ్‌లు ఆడి ఐదు విజయాలతో 64 పాయింట్లతో శ్రీలంక మూడోస్థానంలో ఉంది. దక్షిణాఫ్రికా కూడా 13 మ్యాచ్‌లు ఆడి ఆరువిజయాలతో 74 పాయింట్లతో నాలుగోస్థానంలో ఉంది. కానీ ఆసీస్‌మాత్రం 15 మ్యాచ్‌లు ఆడి పది విజయాలుసాధించింది. కరోనా టైమ్‌నుంచి జట్ల ర్యాంకింగ్‌లను పాయింట్ల ఆధారంగా కాకుండా మ్యాచ్‌ల గెలుపుశాతం ఆధారంగా నిర్ణయించారు. ఆసీస్‌కు 75.56శాతం, భారత్ 58.93శాతం, శ్రీలంక 53.33శాతం, దక్షిణాఫ్రికా 48.72శాతం చొప్పున టాప్ నాలుగుస్థానాల్లో ఉన్నాయి. ఆస్ట్రేలియాతోప్రారంభం అవుతున్న నాలుగు టెస్టుల సిరీస్‌ను గెలిస్తేనే భారత్‌కు ఫైనల్ బెర్త్ దక్కుతుంది. కనీసం రెండు మ్యాచ్‌ల్లో గెలిచినా ఫైనల్ బెర్త్ ఆశలుంటాయి. ఓడితే మాత్రం బెర్త్‌చేజారిపోతుంది. ఈ సిరీస్‌కి భారత్ ఆతిథ్యం ఇస్తోంది. డబ్ల్యుటిసి తొలి ఎడిషన్‌లో అసాధారణప్రదర్శనతో ఫైనల్స్‌కుచేరిన టీమిండియా కీలక ఫైనల్‌లోమాత్రం న్యూజిలాండ్‌చేతిలో ఓటమి పాలయింది. వర్షం అంతరాయంతో ఆరురోజులుపాటుజరిగిన ఈమ్యాచ్‌లో టీమిండియా అవకాశాలు దెబ్బతిననఆనయి. ఇక ఐపిఎల్ 2023 సీజన్‌తర్వాత తాజా ఎడిషన్ ఫైనల్‌జరగనుండటం టీమిండియాకకు ప్రతికూలం కావచ్చని నిపుణుల అంచనా.




## రాహుల్‌కంటే గిల్ బెటర్!

### ఓపెనర్లపై నెటిజన్లలోపోటీ

**న్యూఢిల్లీ:** భారత టెస్టుజట్టులో ఓపెనింగ్ స్థానం కోసం పోటీ పెరిగింది. కెప్టెన్ రోహిత్‌వర్మ ఓపెనర్‌గా రావడం లాంఛనమే అయితే ఆతనికి జోడీ ఎవరు అనేది ఇపుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. ఆసీస్‌తో నాగ్‌పూర్ వేదికగా గురువారంనుంచి తొలిటెస్టుమ్యాచ్‌ప్రారంభం అవుతోంది. ఇప్పటివరకూ కెఎల్‌రాహుల్, శుభమన్‌గిల్‌లలో ఎవరు ఓపెనర్ అన్నది నిర్ధారణ కాలేదు. కెప్టెన్‌కూడా స్పష్టత ఇవ్వడంలేదు. గిల్‌పరంగాచూస్తే కొన్నిరోజులుగా సూపర్‌ఫామ్‌లో ఉన్నాడు. సెంచరీ, డబుల్‌సెంచరీతో ఓపెనింగ్‌స్థానంకోసం మూడు ఫార్మాట్లలోను గట్టిపోటీనిస్తున్నాడు. కెఎల్ రాహుల్ మాత్రం అంత టచ్‌లో లేనట్లు కనిపిస్తోంది. గ తేడాది గాయం నుంచి కోలుకుని జట్టులోకి రీ ఎంట్రీ ఇచ్చిన తర్వాత కనీసం ఒక్కసిరీస్ లోకూడా చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు. దాంతో కెఎల్‌రాహుల్‌తో పోలిస్తే శుభమన్‌గిల్‌కే నెటిజన్లనుంచి ఎక్కువమద్దతు లభించింది. మాజీ హెడ్‌కోచ్‌రవిశాస్త్రికూడా నెటిజన్లకే మద్దతిచ్చాడు. రాహుల్ ప్రస్తుతం భారత టెస్టుజట్టుకు వైస్‌కెప్టెన్‌గా ఉన్నాడు. అయితే వైస్ అయినంతమాత్రాను తుదిజట్టులో ఆటోమేటిక్‌ఛాయిస్‌గా ఎంపికచేయాల్సిన అవసరం లేదని రవిశాస్త్రి అన్నాడు. ఫుట్‌వర్క్, షాట్ సెలక్షన్ పరంగా ప్రస్తుతం రాహుల్‌కంటే గిల్‌మెరుగ్గా ఉన్నాడని కితాబిచ్చిన రవిశాస్త్రి తుదిజట్టు ఎంపికనిర్ణయం మాత్రంపూర్తిగా జట్టు మేనేజ్‌మెంట్‌దేనని తేల్చేసాడు.

## నాగ్‌పూర్ పిచ్‌పై కోచ్‌ద్రావిడ్ అసంతృప్తి



**నాగ్‌పూర్:** భారత్ ఆసీస్‌జట్లమధ్యజరిగే బోర్డర్ గావస్కర్‌ట్రోఫీలో చర్చలన్నీ పిచ్‌పైనే జరుగుతున్నాయి. భారత్ తమకు అనుకూలంగా ఉండే స్పిన్ వికెట్లను తయారుచేసిందని ఆసీస్‌మీడియాతోపాటు ఆజట్టు ఆటగాళ్ల చేసిన ఆరోపణలతో టీమిండియా హెడ్‌కోచ్ నాగ్‌పూర్‌పిచ్‌పై అసంతృప్తి వ్యక్తంచేసాడు. పిచ్‌లు తమకు అననుకూలంగా ఉండేవిధంగా సిద్ధంచేసుకుంటున్నదన్న ఆసీస్ ఆరోపణలను పట్టించుకోని భారత్ టర్నర్ వికెట్‌ను సిద్ధంచేయాలని క్యూరేటర్‌ను కోరింది. నాగ్‌పూర్ టెస్ట్‌కోసం సిద్ధంచేసిన పిచ్‌పై ద్రవిడ్ అసంతృప్తి వ్యక్తంచేసాడు. మ్యాచ్‌ప్రారంభానికి 72 గంటలముందు పిచ్‌ను మార్చాలని క్యూరేటర్‌ను ద్రవిడ్‌కోరినట్లు తేలింది. రెండుమూడురోజులుగా భారత్‌జట్టు తొలిటెస్టుజరగనున్న విసిఎ స్టేడియం సెంటర్ వికెట్‌పై ప్రాక్టీస్‌చేసింది. హటాత్తుగా ద్రవిడ్‌మ్యాచ్ ప్రారంభానికిమూడురోజులముందు పిచ్‌మార్చాలని కోరడంతో అధికారులు, క్యూరేటర్లు రాత్రిపగలు కొత్తపిచ్‌ను సిద్ధంచేసేందుకు ప్రయత్నించారు. పిచ్‌ను మార్చితే సైట్‌స్ర్కీన్స్‌ను కూడా అందుకు తగ్గట్లు సర్దుబాటుచేయాలి. స్పిన్‌ఫ్రెండ్లీ పిచ్‌లపై ఆడేందుకు టీమిండియాను హెడ్‌కోచ్ సిద్ధంచేయడమే ఈమార్పుకు కారణం.

# వాణిజ్యం

# ఆర్‌బిఐ మరోసారి రెపో రేట్ల పెంపు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** యూనియన్ బడ్జెట్ తర్వాత రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కొత్త యేడాది తన తొలి మానిటరీ పాలసీ సమావేశాన్ని నిర్వహిస్తోంది. బుధవారం నిర్వహిస్తున్న సమీక్షా సమావేశంలో కీలక వడ్డీరేటు అయిన రెపోరేటును 25 పాయింట్ల మేర పెంచుతూ నిర్ణయం తీసుకుంది. మూడు రోజుల పాటు జరిగిన ఎంపిసి సమావేశాల్లో చివరి రోజున గవర్నర్ శక్తికాంత దాస్ రేట్ల ప్రకటన చేశారు. రిటైల్ ద్రవ్యోల్బణం మోడరేషన్ సంకేతాలను చూపడం, రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా 6శాతం ఎగువ టాలరెన్స్ స్థాయి కంటే తక్కువగా ఉండడం, ఏప్రిల్ నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం కావడం లాంటి కారణాల వల్ల సెంట్రల్ బ్యాంకు ఈ సారి రేట్ల పెంపులో దూకుడు తగ్గించింది. గతంలో మాదిరిగా కొనసాగితే జిడిపి వృద్ధి మందగిస్తుందని నిపుణులు అంచనా వేసిన తరుణంలో కీలక వడ్డీరేట్ల పెంపులో ఆర్‌బిఐ జాగ్రత్తగా ముందుకు సాగుతున్నట్లు చెప్పుకోవచ్చు. ద్రవ్యోల్బణం ఉంటుంద



కారణంగా రిజర్వ్‌బ్యాంకు 2022 మే నుంచి రెపోరేటు పెంపును కొనసాగిస్తోంది. అప్పట్లో మొదటిసారి 40బేసిస్‌పాయింట్లను పెంచింది. ఆ తర్వాత మూడు సార్లు జూన్ నుంచి అక్టోబర్ మధ్య నిర్వహించిన ఎంపిసి సమావేశాల్లో 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేటును ఆర్‌బిఐ పెంచింది. చివరిగా డిసెంబర్‌లో నిర్వహించిన ద్రవ్యపరపతి సమావేశంలో రిజర్వ్ బ్యాంకు వడ్డీరేట్ల పెంపులో దూకుడును కొంత తగ్గించి 35 బేసిస్ పాయింట్లకు పరిమితంచేసింది. దీంతో ప్రస్తుతం రెపొ రేటు 6.25 శాతానికి చేరుకుంది. రిజర్వ్ బ్యాంకు తన వడ్డీరేట్లను పెంచడం వల్ల గృహ రుణాలు, కారు లోన్స్, పర్సనల్ లోన్స్ వంటివి కొంతమేర ఖరీదు కానున్నాయి. ఇది రుణగ్రహీతలకు కొంత భారాన్ని కలిగిస్తున్నప్పటికీ పొదుపరులకు మాత్రం మంచి వడ్డీ ఆదాయం లభిస్తోంది. వడ్డీరేట్ల పెరుగుదల కారణంగా బ్యాంకు డిపాజిట్లపై రేట్లు మరింత ఆకర్షణీయంగా మారాయి.

## అదానీకి మహారాష్ట్ర ప్రాజెక్టు అప్పగింత


**ముంబై, ఫిబ్రవరి 8:** హిండెన్‌బెర్గ్ ఆరోపణలతో ఒక్కసారిగా అందరూ ఉన్న ఏకాకిగా మారారు దిగ్గజ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ. దేశీయంగానే కాకుండా అంతర్జాతీయంగా అనేక సంస్థలు ఆందోళన వ్యక్తం చేశాయి. కానీ ఇది జరిగి దాదాపు రెండు వారాలు గడుస్తున్న తర్వాత పరిస్థితులు పూర్తిగా మారినట్లు తెలుస్తోంది. మహారాష్ట్ర ప్రభుత్వం తన తాజా నిర్ణయంతో అదానీకి అండగా నిలుస్తోంది. అతిపెద్ద మురికివాడగా ఉన్న ధారావీని రీడెవలప్‌మెంట్ ప్రాజెక్టును అధికారికంగా అదానీ గ్రూప్‌కు అప్పగించడానికి సన్నాహాలు చేస్తోంది ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం. ప్రాజెక్టును అదానీ గ్రూప్‌కు అప్పగించడానికి



ప్రభుత్వ తీర్మానాన్ని జారీచేయనున్నట్లు డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టును దక్కించుకునేందుకు గతంలో అదానీ గ్రూప్ బిడ్ దాఖలు చేసిన విషయం విదితమే. అంచనా వేసిన రూ.23 వేల కోట్ల ప్రాజెక్టు కోసం రూ.5,069 కోట్లకు వేలం జరిగింది. ఈ ప్రాజెక్టు వల్ల ఈ ప్రాంతంలోని మురికివాడల ప్రజలు లబ్ధి పొందనున్నారు. ఈ ప్రాజెక్టు కింద ధారవిలోని మురికివాడల్లో నివసిస్తున్న అర్హులైన ప్రజలు ఉచితంగా ఇళ్లను పొందనున్నారు. మహారాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న విషయం విదితమే. ప్రాజెక్టు రద్దును సవాలుచేస్తే దుబాయ్‌కి చెందిన సెక్లింక్ గ్రూప్ దాఖలు చేసిన కేసు బాంబే హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నప్పటికీ, గత డిసెంబరులో అదానీ గ్రూప్‌కు ఈ ప్రాజెక్టును అప్పగించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. దీనికి అవసరమైన 47 ఎకరాల రైల్వే భూమిని జాయింట్ మేనేజ్‌మెంట్ చివరి దశలో ఉంది.

**ముంబై, ఫిబ్రవరి 8:** అదానీ గ్రూప్, హిండెన్‌బెర్గ్ వివాదం నేపథ్యంలో రేటింగ్ దిగ్గజాలు కీలక వ్యాఖ్యలు చేశాయి. అదానీ గ్రూపునకు బ్యాంకుల రుణాలు వాటి 'రుణ నాణ్యతపై' ప్రభావితం చూపే భారీ స్థాయిలో లేవని గ్లోబల్ రేటింగ్ దిగ్గజాలు ఫిచ్, మూడీస్ పేర్కొన్నాయి. అవసరమైతే వాటికి ఆ స్థాయిలో ప్రభుత్వం నుంచి మూలధన మద్దతు అందే అవకాశం ఉందని కూడా విశ్లేషించాయి. ప్రైవేట్ రంగ బ్యాంకుల కంటే ప్రభుత్వ రంగ బ్యాంకులు అదానీ గ్రూప్‌కు


## బ్యాంకు రుణాలపై అదానీ ఎఫెక్ట్ ఉండదు: ఫిచ్, మూడీస్




ఎక్కువ రుణాలు ఇచ్చినప్పటికీ, అవి ఆయా బ్యాంకుల మొత్తం రుణాలలో ఒక శాతం కంటే తక్కువగా ఉన్నాయని మూడీస్ పేర్కొంది. 'భారతీయ బ్యాంకుల కార్పొరేట్ రుణాల మొత్తం నాణ్యత స్థిరంగా ఉంది. అయితే గత కొన్ని సంవత్సరాలలో చిన్న స్థాయి కార్పొరేట్‌లు నష్టపోయాయి. ఇది కొన్ని బ్యాంకుల కార్పొరేట్ రుణ పుస్తకాలలో భారీ వృద్ధిని నిలువరించింది అని మూడీస్ విశ్లేషించింది. ఏదైనా అవసరమైతే అసాధారణ రీతిలో బ్యాంకింగ్‌కు ప్రభుత్వ మూలధన మద్దతు నడంలో సందేహం లేదని ఫిచ్ తన నివేదికలో పేర్కొంది. అదానీ గ్రూప్‌కు దేశ దిగ్గజ బ్యాంకు రుణాలు రూ.27వేల కోట్లు. పంజాబ్ నేషనల్ బ్యాంకు వాటా రూ.7 వేల కోట్లు. ప్రైవేట్ రంగ యాక్సిస్ బ్యాంకు మొత్తం రుణాల్లో అదానీ గ్రూప్ రుణ వాటా 0.94 శాతం. దేశ మౌలిక రంగం పురోగతిలో కీలక పాత్ర పోషిస్తున్న అదానీ గ్రూప్‌కు కష్టాలు కొనసాగితే, మధ్యకాలికంగా అది దేశ ఆర్థిక వృద్ధిపై నామమాత్రపు ప్రభావమే చూపుతుందని ఫిచ్ అంచనా వేస్తోంది.

## ఫైనాన్స్, ఐటి రంగాల మద్దతు

**ముంబై, ఫిబ్రవరి 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. దీంతో రెండు రోజుల వరుస నష్టాలకు బ్రేక్ పడింది. ఊహించినట్లుగానే ఆర్‌బిఐ రెపోరేటును 25 బేసిస్ పాయింట్ల మేర పెంచడం సూచీలపై పెద్దగా ప్రభావం చూపలేదు. దీంతో సెన్సెక్స్ 377 పాయింట్లు పుంజుకొని 60,663.79 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 150 పాయింట్ల లాభంతో 17,871.70 పాయింట్ల వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్, రిలయన్స్, విప్రో, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టిసిఎస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎల్‌అండ్‌టి, భారతీఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.50గా ఉంది. అదానీ విల్మర్ మూడవ త్రైమాసిక ఫలితాల్లో 15శాతం లాభాన్ని నమోదు చేసింది. దీంతో అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో ఏకీకృత నికర లాభం రూ.246.11 కోట్లకు చేరింది. గతేడాది ఇదే త్రైమాసికంలో లాభం రూ.211.41 కోట్లుగా నమోదైంది. మొత్తం ఆదాయం కూడా 14,398.08 కోట్ల రూపాయల నుంచి 15,515.55 కోట్ల రూపాయలకు పెరిగింది.




## 'జూమ్'లో 1300 మంది ఔట్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 8:** ఇప్పుడు అమెరికన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ కంపెనీ జూమ్ వంతు వచ్చింది. తమ మొత్తం వర్క్‌ఫోర్స్‌లో 15శాతం అంటే దాదాపు 1,300 మంది ఉద్యోగులను ఇంటికి పంపేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు తమ బ్లాగ్ ద్వారా ఉద్యోగులకు తెలియచేసింది. సంస్థలోని ప్రతి విభాగంలోనూ ఉద్యోగుల కోత ఉంటుందని జూమ్ సిఇఒ ఎరిక్ యాన్ తెలిపారు. నిర్ణయం కఠినమైనదే అయినా తప్పనిసరి పరిస్థితుల్లో తీసుకోవాల్సి వచ్చిందని, కష్టపడి పనిచేసే, నైపుణ్యం ఉన్న తమ సహచరులను తొలగించక తప్పడం లేదని చెప్పారు. తన వేతనంతో పాటు, ఇతర ఎగ్జిక్యూటివ్‌ల వేతనంలోనూ కోత ఉంటుందని ఈ సందర్భంగా ఎరిక్ పేర్కొన్నారు. కంపెనీ వ్యవస్థాపకుడిగా, సిఇఒగా ఉద్యోగుల తొలగింపునకు పూర్తి బాధ్యత తనదేనని అన్నారు. మాటల్లోనే కాకుండా తనపై సొంతంగా




చర్యలు తీసుకోవడం ద్వారా దానికి బాధ్యత వహిస్తానని పేర్కొన్నారు. అందులో భాగంగా వచ్చే ఆర్థిక సంవత్సరంలో తన వేతనాన్ని 98 శాతం తగ్గించుకుంటున్నట్లు చెప్పారు. అలాగే ఎగ్జిక్యూటివ్ లీడర్‌షిప్ బృందం సభ్యులు కూడా తమ మూల వేతనాలను 20శాతం తగ్గించుకుంటారని వివరించారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో కార్పొరేట్ బోనస్‌ను కూడా వారు కోల్పోతారని తెలిపారు.

## క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే నాణేలు!

**ముంబై, ఫిబ్రవరి 8:** చిల్లర సమస్యకు చెక్‌పెడుతూ ముఖ్యంగా నాణేల చలామణిని ప్రోత్సహిస్తూ భారతీయ రిజర్వ్ బ్యాంకు సరికొత్త పరిష్కారాన్ని తీసుకొస్తోంది. కొన్ని ముఖ్యమైన బ్యాంకులతో కలిసి క్యూఆర్ కోడ్ బేస్డ్ కాయిన్ వెండింగ్ మిషన్లను ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ ద్రవ్య విధాన ప్రకటన సందర్భంగా తెలియచేశారు. ఎంపిక చేసిన 12 నగరాల్లోని 19 ప్రాంతాల్లో ఈ మిషన్లను పైలట్ ప్రాజెక్ట్ కింద ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. సాధారణంగా కాయిన్ వెండింగ్‌మిషన్లలో మనం నోట్లు పెడితే అందుకు తగినంత నగదు నాణేల రూపంలో వస్తుంది. కానీ నోట్లు



లేకుండా నగదు నాణేల రూపంలో కావాల్సిన వారు ఈ మిషన్ల ద్వారా పొందవచ్చు. ఇతర కాయిన్ వెండింగ్ మిషన్‌ల మాదిరిగా కాకుండా ఇది యుపిఐ వ్యవస్థ అనుసంధానంతో పనిచేస్తుంది. కాయిన్స్ కోసం నోట్లు ఇవ్వాల్సిన పనిలేదు. వినియోగదారులు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమకు కావాల్సిన నాణేలు, అవసరమైన డినామినేషన్‌లో పొందవచ్చు. పైలట్ ప్రాజెక్ట్ కింద మొదట ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఈ మిషన్ల పనితీరు, ఉపయోగాన్ని పరిశీలించిన తర్వాత ఇతర ప్రాంతాలకు విస్తరించి నాణేల విస్తృత చలామణికి సంబంధించి బ్యాంకులకు గైడ్‌లైన్స్ ఇవ్వనున్నట్లు ఆర్‌బిఐ గవర్నర్ పేర్కొన్నారు.

## మైక్రోసాఫ్ట్ 'బింగ్' సెర్చ్ ఇంజిన్ లాంచ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** సెర్చ్ ఇంజిన్ మార్కెట్‌లో గూగుల్ ఆధిపత్యానికి చెక్‌పెట్టేలా మైక్రోసాఫ్ట్ సంస్థ తాజాగా కొత్త బింగ్ సెర్చ్ ఇంజిన్‌ను ప్రారంభించింది. మైక్రోసాఫ్ట్ సారథ్యంలోని చాట్‌బాట్ 'చాట్‌జిపిటి'కి పోటీగా గూగుల్ బార్డ్ పేరిట తన చాట్‌బాట్‌ను పరిచయం చేసిన మరుసటి రోజు మైక్రోసాఫ్ట్ కొత్త 'బింగ్'ను వినియోగదారుల ముందుంచింది. చాట్‌జిపిటి కంటే అధిక సామర్థ్యం కలిగిన లాంగ్వేజ్ మోడల్‌తో ఈ సెర్చ్ ఇంజిన్‌ను తీర్చిదిద్దింది. కొత్త బింగ్‌తో పాటూ ఎడ్జ్ బ్రౌసర్ కూడా మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. కృత్రిమ మేథ (ఏఐ) ఆధారిత లార్జ్ లాంగ్వేజ్ మోడల్‌తో సిద్ధం చేసిన బింగ్ కొత్త వర్షన్, ఆన్‌లైన్‌లో సమాచార అన్వేషణకు మరింత అనుకూలమని మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదేళ్ల తెలిపారు.




సమాచార సేకరణ కోసమే దీన్ని ప్రత్యేకంగా రూపొందించామని చెప్పారు. చాట్‌జిపిటి కంటే ఇది శక్తిమంతమైనదని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం బింగ్ సెర్చ్ ఇంజిన్, బ్రౌజర్ సేవలు కొద్ది మంది వినియోగదారులకు మాత్రమే పరిమితమయ్యాయి. భవిష్యత్తులో దీన్ని అందరికీ అందుబాటులోకి తెస్తామని మైక్రోసాఫ్ట్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్, కన్స్యూమర్ మార్కెటింగ్ ఆఫీసర్ యూసుఫ్ మెహదీ పేర్కొన్నారు. బింగ్‌డాట్‌కామ్‌లో కొత్త సెర్చ్ ఇంజిన్ సేవలను ట్రై చేయవచ్చు. పూర్తిస్థాయి సేవల కోసం వినియోగదార్లు తమ పేర్లు నమోదు చేసుకోవచ్చన్నారు. ఏఐ ఆధారిత బింగ్ సెర్చ్ ఇంజిన్, ఎడ్జ్ బ్రౌజర్లు వినియోగదారులకు సాయంగా ఉండే కో-పైలట్‌లు అని మైక్రోసాఫ్ట్ సంస్థ అభివర్ణించింది. అవి యూజర్లు కోరిన సమాచారాన్ని మరింత కచ్చితంగా, పూర్తి వివరాలతో అందిస్తాయని పేర్కొంది. 'సాఫ్ట్‌వేర్ రంగంలోని అన్ని విభాగాల ముఖచిత్రాల్నీ ఏఐ మార్చివేస్తుంది. ముఖ్యంగా ఆన్‌లైన్‌లో సమాచార అన్వేషన తీరుతెన్నులు సమూలంగా మారిపోతాయి' అని మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల తెలిపారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14